సంపుటము - IV
నెం. 1

16 ఏప్రిల్, 1998,
గురువారము,
(శక సం. 1920,
చైత్రం - 26).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి. .. | 1 |
| 2. | ప్రభుత్వ తీర్మానము : కొంతమంది శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి. (ఆమోదించబడినది). .. | 18 |
| 3. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. | 23 |
| 4. | ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు. .. | 33 |
| 5. | జీరో అవర్. .. | 48 |
| 6. | అర్జీల సమర్పన. .. | 58 |
| 7. | సభాసమక్షములో ఉంచిన పత్రములు. .. | 59 |
| 8. | హైదరాబాద్, బాలానగర్, హెచ్.ఎ.ఎల్. ఉద్యోగుల సహకార పరపతి సంఘంపై సభాసంఘం నివేదిక సమర్పణ. .. | 59 |
| 9. | ప్రభుత్వ ప్రతిపాదనలు : ప్రభుత్వ లెక్కల, అంచనాల మరియు ప్రభుత్వరంగ సంస్థల కమిటీల ఏర్పాటు గురించి. .. | 59 |

(తరువాయి 3వ కవరులో)

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనిబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డెవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ ల్కైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : పంతొమ్మిదవ రోజు)

---

గురువారము, 16 ఏప్రిల్, 1998

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

(సభ ప్రారంభంకాగానే ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యులందరు వారి, వారి సీట్లలో నిల్చొని అంతరాయం కలిగించసాగారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- నిమ్స్ హాస్పటల్ ఫండ్స్ విషయం మీద మేము వాయిదా తీర్మానం ఇచ్చాము.

Sri Asaduddin Owaisi:- The minority woman have been raped.

Mr. Speaker:- Yes, I have received two notices for adjournment motions. The first notice has been given by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri V. Satyanarayana, Sri Ch. Vittal Reddy, Sri D. China Mallaiah, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri M. Anjaneyulu, Sri V. Abbaiah, Sri C. Demudu, Sri U. Narayana Rao, Sri G.M.N.V. Prasad and Sri M.B. Chowhan with regard to deterioration of medical standards in N.I.M.S. Hospital, Hyderabad due to lack of sufficient funds. It has been disallowed. You may come in another form.

Sri P. Nageswara Rao:- We have given notice under Rule 304 also.

Mr. Speaker:- That will be admitted. The second notice for adjournment motion has been given by Sri Asaduddin Owaisi, Sri Mumtaz Ahmed Khan with regard to the attrocities committed on Muslim women throughout the State by the police force. Since it has already been discussed yesterday it is disallowed. Now, I will take up Questions.

Sri Asaduddin Owaisi (Charminar):- The Government cannot face the facts. They ran away yesterday. This has to be discussed now itself.

Mr. Speaker:- Yesterday, it was discussed. You cannot repeat the same subject. It is not correct, It is not the subject for the entire session. If you are so particular about it, then you can raise it during the debates on Home Demands.

Sri Asaduddin Owaisi:- The discussion has been inconclusive. The Home Minister ran away. The Chief Minister should resign. This Government should resign immediately. They have no moral right to continue. Their hands are with full of blood of Muslims. They have butchered Muslim women. How can it happen?

Mr. Speaker:- We have been postponing the agenda from time to time. Every day we cannot repeat the same issue. Yesterday, that issue was over and I cannot reopen it.

Sri Asaduddin Owaisi:- That was inconclusive. The Government ran way yesterday. The Chief Minister should resign immediately. Is this Government afraid of B.J.P.? They want to make them happy that is why....

Mr. Speaker:- Go out and shout but not here. The Government has sufficiently replied it yesterday. That was over and we cannot repeat it today. You go through the rules. If you

are so particular about it, then you can discuss it during the Home Demands.

Sri Asaduddin Owaisi:- It is a matter of public importance. It should be discussed now itself.

Mr. Speaker:- I am sorry! I cannot reopen it again. Every day we cannot discuss the same issue. As per the rules, repetition cannot be allowed.

Sri Asaduddin Owaisi:- They are running away from the minorities. Yesterday, the discussion was inconclusive and the Government ran away.

Mr. Speaker:- The Members are entitled to raise an issue only one time in the session. The matter has been discussed on the Floor of the House and it was replied by the Government. I cannot reopen the issue. You are losing Question Hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- నిన్న చర్చ పూర్తిగాక ముందే సభను వాయిదా వేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించండి.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- నిన్న చర్చ పూర్తికాలేదు కాబట్టి ఇప్పుడు కంటిన్యూ చేయండి. నిన్న సభను అర్ధాంతరంగా వాయిదా వేసిన తరువాత కూడా రెండు గంటలు కూర్చున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిన్న తమరు సభలో లేరు. ఇది ముఖ్యమైన ఇష్యూ. ఆరు మంది ముస్లిం స్త్రీలను రేప్ చేయడం జరిగింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు ఈ విధంగా జరుగుతూ వుంటే ప్రజలకు రక్షణ ఎక్కడ వున్నది? నిన్నచర్చ అసంపూర్తిగా ముగిసింది.

(Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmed Khan entered the well of the House)

Sri Asaduddin Owaisi:- The Chief Minister should resign.

Mr. Speaker:- Your colleagues have already discussed yesterday. You have to cooperate with the Chair, otherwise, we cannot run the business.

(At this stage the Members belonging to Congress Party also entered the well of the House)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మైనారిటీలు, గిరిజనులు, హరిజనులు వీళ్ళ మీద హత్యలు, స్త్రీల మీద మానభంగాలు జరుగుతూ ఉంటే ఇంత ముఖ్యమైన ఇష్యూ మీద చర్చ అర్థాంతరంగా ముగించడం ఎంతవరకు సబబు?

(అంతరాయం)

Sri Asaduddin Owaisi:- The Chief Minister has ran away from the House. He cannot face us. Let him come and answer.

Mr. Speaker:- I have gone through the proceedings and have seen today's news papers also. It has been categorically replied by the Government. Please take your seats.

(At this stage Sri T. Jeevan Reddy, Sri D.S. Redyanaik, Sri D. Nagender went to the podium and argued with the Hon'ble Speaker)

I don't reopen the issue. I am very clear. Even though, it is assured by the panel Speaker, I can override it. Go back to your seats. Don't waste the time of the House.

(ఆ దశలో గౌరవ సభ్యులు శ్రీ ఎం. కోదండరెడ్డి, పోడియం దగ్గరకు వచ్చి గౌరవ సభ్యులను వారి, వారి స్థానాలకు వెళ్ళమని కోరగా, పోడియం వద్దనున్న కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలకు వెళ్ళడం జరిగింది).

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అనేది వున్నదా, లేదా అనే అనుమానం కలుగుతున్నది.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- పూర్తి వివరాలు రాకముందే సభను వాయిదా వేశారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించండి· నిన్న చర్చ పూర్తి కాలేదు· ముఖ్యమైన ఇష్యూ సర్·

మిస్టర్ స్పీకర్:- నిన్న చర్చ జరిగింది· మరల ఈ రోజు రీ ఓపన్ చేయడం జరగదు· నిన్న క్వశ్చన్ అవర్ జరగలేదు· ప్రతి రోజు ఇలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు·

(ఆ దశలో 'వెల్'లో వున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు చేత కాని ప్రభుత్వం రాజీనామా చేయాలనే నినాదాలు ఇవ్వసాగారు)

9·10 ఉ· After adjournment you have also left the House after sometime. I cannot prolong the issue since it was already replied by the Government.

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):- రాష్ట్రంలో ఈ విధంగా అమానుష చర్యలు చోటు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, జరిగిన సంఘటనలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- ఈ విధంగా పోలీసులు దుష్కార్యాలకు పూనుకుంటుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది? ఒక గిరిజన మహిళను అందరిముందు ఎత్తుకొనిపోయి, పోలీసులు మానభంగం చేస్తే, వారిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? అసలు ప్రభుత్వం ఉన్నదా?

Mr. Speaker:- I am very clear, I cannot reopen it.

Sri Asaduddin Owaisi:- This Government has failed in safeguarding the minorities. They have no moral right to continue. The Chief Minister should resign immediately.

Mr. Speaker:- Yesterday, you may not be there. Others have discussed it and that was replied. For your sake, I cannot reopen it.

Sri Asaduddin Owaisi:- It is a matter of public importance. The discussion was inconclusive. The Chief Minister is responsible for it.

Mr. Speaker:- Since it is an important subject the Chair has allowed for discussion. They have taken 3-4 hours for discussion. What else you require?

(At this stage Sri T. Jeevan Reddy rushed to the podium)

Why do you come to the podium? You can argue from your seat. I don't give mike.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- పోలీసులు దురాగతాలు చేస్తుంటే, ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తోంది· అసలు ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నట్లా, లేనట్లా? ఒక గిరిజన మహిళను పోలీసులు మోటారు సైకిల్‌పై తీసుకెళ్ళి, అత్యాచారం చేశారు· ఇటువంటి అనాగరిక చర్యలపై ప్రభుత్వం స్పందిస్తుందా? లేదా?

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):- స్పీకర్ సార్, నిన్న హోం మినిస్టర్‌గారు ఇన్‌కన్‌క్లూసివ్‌గా సమాధానం ఇచ్చారు· పూర్తి సమాచారం మాకు ఇవ్వలేదు· అసలు క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇవ్వలేదు·

Mr. Speaker:- Don't obstruct the proceedings of the House. Yesterday, after adjournment he left the House. I have seen the news papers.

(Interruptions)

The panel Speaker adjourned the House and all the Members left the House excepting you. If you are so particular you can raise it during Zero Hour. Already we have lost question hour thrice.

(Interruptions)

You are not getting Call Attention, you are not getting discussion on demands. You have to cooperate with the Chair. We are hardly left with 7-8 days time. I don't permit.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులు నలుగురు కలిసి ఒక గిరిజన మహిళను ఎత్తుకొనిపోయి మానభంగం చేస్తే, ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై స్పందించి మాకు సమాధానం యివ్వలేదు. ఎక్స్‌గ్రేషియా యిస్తామని కూడా చెప్పలేదు.

Mr. Speaker:- If you want to say anything you can say during Zero Hour. I don't permit any one during question hour. I cannot reopen the issue at this juncture. It is not a correct method.

(At this stage Sri Md. Amanulla Khan went to the podium)

The Chair is entitled to adjourn the House. I am sorry! Don't waste the Question Hour.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- రక్షక భటులే భక్షక భటులుగా మారుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది? ప్రజలు ఏ విధంగా ప్రభుత్వాన్ని విశ్వసిస్తారు? ప్రజలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఉండి ఏమి లాభం?

Mr. Speaker:- Had I been in the Chair yesterday I would have adjourned the House sharply at 2'0 clock. I will go according to the time. Amanullah Khan garu! you are a senior Member. We cannot repeat the same issue. That was over yesterday. Home demands are there wherein you can discuss it.

(Interruptions)

I don't even permit the Home Minister to reply it now. As a principle I don't give mike to anybody.

Sri Asaduddin Owaisi:- The Chief Minister has ran away from the House. Is he afraids of police?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- పోలీసులు మానభంగాలు, హత్యలు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది? ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. ప్రభుత్వం తన పారదర్శకతను ఈ విషయంలో చూపించడం లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- గిరిజనులపై పోలీసులు అత్యాచారాలు చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది?

Mr. Speaker:- If the entire House agrees then I can postpone the Question Hour. You are entitled to ask it during Zero Hour but not during Question Hour. I am very firm in following the procedure. Please take your seats. Please resume your seats.

(Members persisted to disturb the proceedings by staying in the well of the House)

Then I have to take action. Minister for Legislative Affairs you move the motion.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That under Rule 300 (2) of the Rules of Procedure the following may be suspended from the service of this House for the day."

1. Sri J.C. Diwakar Reddy
2. Sri P. Janardhan Reddy....

(Interruptions)

Mr. Speaker:- You cannot compel the Chiar. I had observed the proceedings. It was conducted well. He is entitled to adjourn the House.

శ్రీ డి. నాగేందర్:- దీంట్లో సెక్షన్ 376 ఆఫ్ ఐ.డి.సి. క్రింద ఎందుకు కేసును బుక్ చేయలేదు? దాన్ని స్టేట్‌మెంట్‌లో ఎందుకు మెన్షన్ చేయలేదు?

9.20 ఉ. Sri Asaduddin Owaisi:- This is an important public issue. It has to be discussed. You call the C.M.

Mr. Speaker:- You can't kill the time. Whatever reply they wanted they gave. హోమ్ డిమాండ్స్ వస్తాయి. మీరు అప్పుడు డిస్కస్

చేయండి. As per the system, I don't permit anyone. Today, in Zero Hour you can raise.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక అమ్మాయిని మానభంగం చేశారు.....

Mr. Speaker:- Yesterday, you have discussed. You have got other forms to raise. You can't waste the time of the House.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ డి. నాగేందర్, శ్రీ టి. జీవన్‌రెడ్డి తదితరులు పోడియం దగ్గర కూర్చున్నారు)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move under rule 300 of the Assembly Rules the following Members.....

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మీ స్టేట్‌మెంట్‌లోనే తప్పు ఉంది. సెక్షన్ కూడ తెలియదు....

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వన్ సబ్మిషన్....

Mr. Speaker:- Nageswara Rao garu, no submission. If you want to appeal to the Members, I will permit you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా ఒపీనియన్ కూడ వినండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా,.... ఈ రాష్ట్రంలో...

Mr. Speaker:- You only appeal to the Members. I don't allow any other issue.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగిన సందర్భంగా అసాధారణ రీతిలో 5 గంటలపాటు చర్చ చేశారు. కానీ, కొన్ని వివరణలు కావాలనే అభిప్రాయంతో సభ్యులు ఆందోళన చెందుతున్నారు.....

Mr. Speaker:- That topic is over.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమస్థానాలకు వెళ్ళారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను సజెస్టు చేస్తున్నాను అంతే. సి.ఎం.గారు వచ్చిన తరువాత....

Mr. Speaker:- If you want to appeal, you appeal. I don't permit any other issue.

Sri Asaduddin Owaisi:- You kindly permit all of us.

(Interruptions)

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- ముఖ్యమంత్రి సమాధానం చెప్పగానే అడ్జర్న్ చేసుకొని వెళ్ళిపోతే ఇంక అసెంబ్లీ ఎందుకు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఎవరికి మైక్ ఇచ్చారో చెప్పండి. మాకు ఇస్తారా? వారికి ఇస్తారా? సార్, అందరి గొంతుకలు నొక్కేస్తే ఎట్లా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక సజెషన్ సార్. మీకు ఉపయోగపడుతుందేమోనని చెపుతున్నాను....

Mr. Speaker:- What is your submission? How to continue the proceedings? You tell me. You are all Floor Leaders. You must understand the situation.

Sri Asaduddin Owaisi:- Fareed Khan's brother.

(Interruptions)

His name is there in the F.I.R.

Mr. Speaker:- I will call B.A.C. you discuss.

Sri Asaduddin Owaisi:- You call C.M. They are all murders of Muslims.

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దీనిమీద చర్చ జరగాలని మేము కోరడం లేదు. నిన్న జరిగిన దాంట్లో వివరాలు అడగడానికి అవకాశం ఇవ్వకుండా ఛెయిర్ అడ్జర్న్ చేసి వెళ్ళిపోయారు....

Mr. Speaker:- You can't question it. Even now, I am entitled to adjourn the House. How can you question me? Had I been there yesterday in the House, I would have adjourned the House at 2'0 clock.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నా రిక్వెస్ట్ వినండి సార్....

Sri E. Pratap Reddy (Atmakur):- Then, that is the fun of....

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్వశ్చన్ అవర్ తరువాత సి.ఎం.గారు వచ్చిన తరువాత వివరణలు అడగడానికి అవకాశం ఇస్తే, చర్చ కంప్లీట్ అవుతుందని నా కోరిక. మీరు దయచేసి....

Mr. Speaker:- I don't reopen the issue. That amounts to reopening. I have asked you to suggest how to run the business.

Sri P. Nageswar Rao:- Mr. Speaker, Sir, if Members are allowed to seek clarifications, there ends the matter.

9.30 ఉ. Mr. Speaker:- I am categorically saying that I am not going to reopen the issue. We have so many items on Agenda to be transacted. I have asked you how to run the business.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- సార్, నిన్న చాల తీవ్రమైన సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. 5 గంటలసేపు చర్చ జరిగింది. దానిని మళ్ళీ కొనసాగించాలని మేము ఇప్పుడు కోరడం లేదు. అయితే నిన్నటి చర్చ ఇన్‌కంప్లీట్ అయింది. చాల ముఖ్యమైన విషయాలకు వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ వివరణలు లేకపోయి నట్లయితే ప్రజల్లో చాల గందరగోళం ఏర్పడుతుంది. ప్రజల్లో ఆవేశం వచ్చే దానికి అవకాశం ఉంది. కాబట్టి మేము కోరేదేమిటంటే ఈ జీరో అవర్ అయిన తరువాత, రెండు, మూడు విషయాలకు వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. The Government is liable to answer. ప్రభుత్వం తప్పించుకొని పోతే ఎట్లా? గవర్నమెంట్‌కు చాల

బాధ్యత ఉంది. అటువంటిది ఏమి లేకుండా ఉద్దేశ్యపూర్వకంగా పోతే ఎట్లా? సమాధానం ఇప్పించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఇప్పుడు రామయ్యగారు చెప్పారు....

Mr. Speaker:- Yes. I have heard the gist of his point.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- సార్, ముస్లిం మహిళలపై అత్యాచారం జరిగిన దానిపైన 5 గంటలపాటు డిస్కషన్ జరిగింది. అదే విధంగా పెదకూరపాడులో జరిగిన సంఘటన విషయమై కోడెల శివప్రసాదరావుగారు మాట్లాడుతూ....

Mr. Speaker:- What is your point? That is a different issue. Why do you go to some other issue?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వినండి సార్....

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

నిన్న ముఖ్యమంత్రిగారు ఏదయితే వివరణ ఇచ్చారో, దాని గురించే అడుగుతున్నాను. సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు. ఎందుకు సార్ నన్ను ఆ విధంగా చేస్తున్నారు? నాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన స్టేట్‌మెంట్ మీదే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అవసరం లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మేము వివరణ అడగవలసి ఉంది. ముఖ్యమంత్రి మాట్లాడిన తరువాత మేము క్లారిఫికేషన్స్ అడుగుతామని ముందుగానే చెప్పినా ప్యానల్ స్పీకర్ అడ్జర్న్ చేసి వెళ్ళిపోయారు.

Mr. Speaker:- What is your point? After your discussion, he replied.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వినండి సార్. మేము క్లారిఫికేషన్ అడుగుతాం.

మిస్టర్ స్పీకర్:- బద్దం బాల్‌రెడ్డిగారూ....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- సార్, నిన్న ఫ్లోర్‌లో ఉన్న ప్యానల్ స్పీకర్ 5 గంటల సేపు చర్చించడానికి అవకాశం కల్పించారు. అందుకు ధన్యవాదాలు. గౌరవ ముఖ్య మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత ప్రతిపక్షనాయకులు క్లారిఫికేషన్స్ అడుగుతా మన్నారు. అయితే వెంటనే అడ్జర్న్ చేయడం జరిగింది. ప్రతిపక్షనాయకులు ముఖ్యంగా, కాంగ్రెస్, మజ్లిస్, ఎం.బి.టి. వాళ్ళు ఇక్కడ ధర్నాచేశారు. వారిని పరామర్శించడానికి వచ్చిన ఛీఫ్ విప్, విప్, అశోకగజపతిరాజుగారు వారికి ఏమి హామీ ఇచ్చారో నాకు తెలియదు. నేను మీ ద్వారా కోరేది ఏమిటంటే అడ్జర్న్ చేశారు కాబట్టి క్లారిఫికేషన్స్ రాలేదు. ముఖ్యమంత్రిగారు లేకపోయినా, ఇక్కడ హోంమినిస్టర్‌గారు ఉన్నారు కాబట్టి ఆయన క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్స్ ఏమీ లేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సార్, మీరు మా రెస్క్యూకి రావాలండి. నేను 1978 నుండి ఈ అగస్టు హౌజ్‌లో మెంబర్ని. ఎప్పుడూ చూడలేదు సార్.... హోమ్ మినిస్టర్‌గారు మైనార్టీల మానభంగాల గురించి, మర్డర్స్ గురించి ఒక్క దినంలోనే నాలుగు స్టేట్‌మెంట్స్ చదివారు సార్. సిగ్గు పడాలి ఈ హోమ్ మినిస్టర్....

Mr. Speaker:- What is your submission? Tell me. You are discussing a lengthy issue.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- వినండి సార్. మేము రిక్వెస్టు చేస్తే నిన్న చాల లీనియంట్‌గా అందరికి ఇస్తామన్నారు. జవాబు ఇచ్చిన తరువాత మాకు సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వకపోతే ఇక్కడే పడుకొంటామని కూడా నేను నిన్న చెప్పాను. జవాబు ఇవ్వగానే అడ్జర్న్ చేసి వెళ్ళిపోయారు. దానికి ఇప్పుడు నాగేశ్వరరావుగారు ఏమి చెప్పారండి? ఆయన అన్నట్లుగా కనీసం ఈ క్వశ్చన్ అవర్ అయిన తరువాత.....

Mr. Speaker:- Let the Question Hour be over.

Sri Asaduddin Owaisi:- Sir, I have given notice of adjournment motion. You have given your opinion. My submission to you is, I am not worried about the case being booked against me. It is a shameful thing that an elected representative is arrested. My only humble submission is, let the Government order enquiry. Let a Special Court be constituted.

Mr. Speaker:- Why do you say all these things. I have not permitted you.

Sri Asaduddin Owaisi:- Sir, Fareed Khan, the accused....

Mr. Speaker:- I have not permitted you.

Sri Asaduddin Owaisi:- Then, why do you call the Assembly? Sir, he is the only person who is the earning member in the family. Kindly.....

Mr. Speaker:- You can't re-open it.

Sri Asaduddin Owaisi:- Let the C.M. come to the House. Let him give reply. He has to resign.

(Interruptions)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- మీరు ఆలోచించండి. సార్, రాష్ట్రంలో ప్రతి రోజు ఈ విధంగా మహిళల మీద దారుణంగా అత్యాచారాలు, హత్యలు జరుగుతూ ఉంటే, దాని గురించి ప్రతిపక్షాలు ప్రభుత్వం నుండి సమాధానం అడిగారు నిన్న 5 గంటలపాటు చర్చ జరిగినా ప్రభుత్వంనుండి స్పష్టమైన సమాధానం రాలేదు అతి దారుణంగా రక్షక భటులే భక్షక భటులుగా పోలీసులు వ్యవహరించి మైనారటీల ప్రాణాలను, మానాల్ని దోచుకుంటూ ఉంటే దాని మీద ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఉంది. ఎన్.టి.ఆర్. గవర్నమెంట్లో రంగా హత్య జరిగినపుడు అప్పటి హోమ్ మినిస్టర్ కోడెల శివప్రసాదరావు బాధ్యతవహించి రాజీనామా చేశారు. కాని ఈ హోమ్ మినిస్టర్ నవ్వుతూ సమాధానం చెపుతున్నారు....

మిస్టర్ స్పీకర్:- మీ సబ్మిషన్ ఏమిటో చెప్పండి....

(Interruption by Sri G. Yerru Naidu and counter interruption by the Congress Members)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- (శ్రీ జి. ఎర్రన్నాయుడిని ఉద్దేశించి) నీకు సిగ్గు లేదు. ఎన్.టి.ఆర్. కాళ్ళ పట్టుకొని వచ్చావు.... ఈ విధంగా మాట్లాడటం మీ పార్టీకి గౌరవం అనుకొంటున్నారా? ఎవరు సార్ వీళ్ళ మాట్లాడటానికి? ....

(ఇంకా శ్రీ జి. ఎర్రన్నాయుడు అంతరాయం కలిగిస్తూ ఉండగా....)

వీళ్ళు ఎందుకు మాట్లాడుతున్నారు సార్. రోజూ మా కాళ్ళు పట్టుకొని, నీళ్లతో కూడ కడిగి వచ్చిన వాళ్ళు....

(శ్రీ అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ పార్టీ సభ్యులు "షేమ్" "షేమ్" అనసాగారు)

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టులోకి రండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఇప్పుడు హోమ్ మినిస్టర్‌గారి స్టేజ్ కూడా దాటి పోయింది. ముఖ్యమంత్రిగారే సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది దానిమీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది....

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి ..

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నన్ను కంప్లీట్ చేయనీయండి సార్. ఈ క్వశ్చన్ అవర్ తరువాత ముఖ్యమంత్రిగారిని పిలిపించి సభకు, ప్రతిపక్షనాయకులందరికీ కూడ సంతృప్తికరంగా సమాధానం ఇవ్వాలని నేను అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):- సార్, నిన్న 17 మంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారి రిప్లయ్ అయిన తరువాత స్పీకర్‌గారు అడ్జర్న్ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతుంటె సి.ఎం. యాక్ రన్నింగ్ అవే లనే పదం వాడారు. This is an absurd statement Sir. అసలు నిన్న సభకు రానివారు, సమస్యల మీద ఇంటరెస్టు లేని వారు ఈ రోజు వచ్చి మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడటం భావ్యం కాదు.

Sri Asaduddin Owaisi:- In your Mahabubnagar....

(Interruptions)

9.40 ఉ. శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్లో మాట్లాడటానికి అవకాశం యిస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా చాలా డీటెయిల్డుగా చెప్పారు.

(శ్రీ అసదుద్దీన్ ఓవైసీ, శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతిగార్లనుంచి అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- సభను మీరు నడిపించాలి సార్.

Mr. Speaker:- Please take your seats.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- దురదృష్టవశాత్తు ఈ సంఘటనలు జరిగేయి. మేము బాధ పడటమే కాకుండా వెంటనే స్పీకరుగారిని రిక్వెస్టు చేసి అత్యవసరంగా ఈ అంశాన్ని తీసుకోవాలని చెప్పి, ప్రభుత్వం స్టేట్‌మెంట్ యివ్వడానికి సిద్ధం అయ్యింది. స్టేట్‌మెంట్ చేయడమే కాకుండా సంబంధిత వ్యక్తుల మీద తగు చర్య వెంటనే తీసుకున్నాము. జరిగిన దానికి మేము కూడా ఎంతో బాధపడుతున్నాము. డిపార్టుమెంటులో వుండే 5 లేక 10 మంది వ్యక్తులు యిటువంటివి చేయడంవల్ల ప్రభుత్వానికి మచ్చ వచ్చిందని బాధపడుతూ తగు చర్యలు కూడా తీసుకున్నాం. ఆర్టికల్ 311 క్రింద చర్యతీసుకున్నాం.

Mr. Speaker:- I don't allow any reply. What is your point to their submissions?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 5 గంటల పైగా చర్చించాము. వివరంగా సభ్యులు చెప్పారు. నేను స్టేట్‌మెంట్ యిచ్చాను. ముఖ్యమంత్రిగారు కూడా రిప్లయి ఇచ్చారు. స్పీకరుగారు విన్నాక హౌసు అడ్జర్న్ చేయడం జరిగింది. వెంటనే తగు చర్య తీసుకున్నామని కూడా మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, is this the way to behave?

Sri Asaduddin Owaisi:- Let the Kaul and Shekdar rules be quoted. What morals this Government has got? Where are the ethics. Is he making a submission?

Mr. Speaker:- Yes, he is making his submission.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నిన్న గౌరవ సభలో సుదీర్ఘంగా చర్చ చేశాము. తమకు తెలియని విషయం కాదు - 9 గంటలకు రోజూ హౌస్‌ను ప్రారంభిస్తాము. రెండు గంటలకు అడ్జర్న్ చేస్తాము. నిన్న 3 గంటలకు అడ్జర్న్ అయిన విషయం తమకు మనవిచేస్తున్నాను. అన్ని విషయాలూ సుదీర్ఘంగా చర్చ అయినాక పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారం జనరల్‌గా మనకు ప్రభుత్వ టైము కూడా, equivalent to the strength of the Member including the Ministers. ఆ ప్రాక్టీసును కూడా అధిగమించి దయతో అందరికీ టైము యిచ్చారు. ఒక్కపాయింటు కూడా మిగలకుండా ప్రతి పాయింటు పైన ముఖ్యమంత్రిగారు సమాధానం యిచ్చేక, యిలాగ రావడం అధర్మమని తమకు మనవి చేస్తున్నాను. We have other important public issues to be discussed.

Let us transact the business of this august House. Even the Members who did not have the courtesy to come to the House are talking something. ఇక దీనికంటే అధ్వాన్నమైన విషయం వుంటుందా? దయ చేసి, let us complete the agenda.

(Interruptions)

Mr. Speaker:- I cannot reopen the issue. If you want to discuss, you discuss it, during Zero Hour, I will allow you.

Sri Asaduddin Owaisi:- F.R.I. copy is here. The Home Minister can see it. How can you book the cases against his family? Is it justice?

Mr. Speaker:- You have discussed it yesterday, why do you repeat the same?

Sri Asaduddin Owaisi:- Faridkhan's brother has been arrested. The Police is presurising his family. You are protecting the police.

(Interruptions)

Mr. Speaker:- Even after Question Hour, I cannot reopen the issue. I am very clear.

(At this juncture, Sri D. Nagender went to the podium and tried to argue with the Chair)

You have got other forms to discuss the issue. I don't reopen the issue. I have already told you in the beginning. Repetition is not the business of the House. I follow the rules.

(Interruptions)

This is not correct. I have seen proceedings. Only when the House was adjourned by the Chairman, the Members have left except you.

ప్రభుత్వ తీర్మానము

కొంతమంది శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి (ఆమోదించబడినది)

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I beg to move:

"That under Rule 300 (2) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day i.e., 16th April, 1998:

Sarvasri

1. J.C. Diwakar Reddy
2. P. Janardhan Reddy
3. C.K. Jayachandra Reddy
4. T. Jeevan Reddy
5. M. Kodanda Reddy
6. Kanna Lakshminarayana
7. D. Nagender
8. M. Narayana Reddy
9. E. Pratap Reddy
10. K. Rama Bhupal Reddy
11. Dr. D.L. Ravindra Reddy
12. D.S. Redya Naik
13. S. Sambaiah
14. M. Sikhamani
15. N. Varadarajulu Reddy
16. N. Venkata Rama Raju
17. Gade Venkat Reddy
18. R. Venkata Reddy
19. Y.S. Vivekananda Reddy
20. K. Yanadi Reddy
21. M. Narsimhulu
22. G. Muddukrishnam Naidu
23. N. Gadelingappa
24. D. Rajasekhar
25. Asaduddin Owaisi
26. Mumtaz Ahmed Khan
27. Mohd. Amanullah Khan"

Mr. Speaker:- Motion moved. The question is:

"That under Rule 300 (2) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day i.e., 16th April, 1998:

Sarvasri

1. J.C. Diwakar Reddy
2. P. Janardhan Reddy
3. C.K. Jayachandra Reddy
4. T. Jeevan Reddy
5. M. Kodanda Reddy
6. Kanna Lakshminarayana
7. D. Nagender
8. M. Narayana Reddy
9. E. Pratap Reddy
10. K. Rama Bhupal Reddy
11. Dr. D.L. Ravindra Reddy
12. D.S. Redya Naik
13. S. Sambaiah
14. M. Sikhamani
15. N. Varadarajulu Reddy
16. N. Venkata Rama Raju
17. Gade Venkata Reddy
18. R. Venkata Reddy
19. Y.S. Vivekananda Reddy
20. K. Yanadi Reddy
21 M. Narsimhulu
22. G. Muddukrishnam Naidu
23. N. Gadelingappa
24. D. Rajasekhar
25. Asaduddin Owaisi
26. Mumtaz Ahmed Khan
27. Mohd. Amanullah Khan"

Motion was adopted and the Members were suspended from the service of the Hosue for the day.

(Interruptions)

Mr. Speaker:- I request the suspended Members to leave the House.

Sri Asaduddin Owaisi:- You send me to the Central Jail.

Mr. Speaker:- Please don't delay the proceedings of the House. Please leave the House.

Sri Asaduddin Owaisi:- The Chief Minister must resign.

Mr. Speaker:- I cannot reopen the issue. I request the suspended Members to leave the House.

**Sri T. Jeevan Reddy:-** Dissolve Assembly and conduct elections.

**Mr. Speaker:-** Please leave the House.

(Interruptions)

The Motion is like that.

(As the suspended Members continued to stay in the House, the Marshals entered the House and cleared the suspended Members).

9.50 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ప్రతిపక్షాలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి. ప్రతిరోజూ ఇదే గొడవ సార్, దీనికి ఇంతవరకు హోంమంత్రి నైతికబాధ్యత వహించలేదు. ముఖ్యమంత్రిగారే దానిని కాపాడుకొంటూ వస్తున్నారు. జరుగుతున్న దారుణాలపై వివరణ కావాలని ప్రతిపక్షం అడుగుతున్నారు. ముఖ్యంగా మైనారిటీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే దీనిపై ప్రభుత్వం స్పందించకుండా ఉంది. కనీసం హోంమంత్రిగారు రిజైన్ చేయవలసి ఉంది. ఇది కూడా జరగలేదు. ఇటువంటి అన్యాయాలను ఎంతకాలం కాపాడుతారు? దీనికి నిరసన తెలియచేస్తూ మా పార్టీ తరఫునుండి మేము ప్రొటెస్టు తెలియచేస్తూ వాకౌటు చేస్తున్నాము.

(ఎన్.టి.ఆర్. టి.డి.పి. (ఎల్.పి.) గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి వాకౌట్ చేశారు)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, నిన్న తమరు లేరుగానీ 5 గంటల పాటు సుదీర్ఘమయిన చర్చ జరిగింది. చాలా ఘోరమయిన సంఘటనలు జరిగాయని ప్రతిపక్షాలు చెప్పిన తరువాత ప్రభుత్వం తరఫునుండి హోంమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని సవివరమయిన సమాధానం ఇచ్చారు. ఇది తలవంచుకొనే సంఘటన అనీ జరగకుండా కఠినంగా ఎడ్మినిస్ట్రేషన్‌నుండి లీగల్ చర్యలు తీసుకొంటామని వాగ్దానం చేసిన మేరకు మాకు సంతృప్తి కలగలేదు. కొన్ని కేసులపైన కొంతమంది పైన కఠినమయిన శిక్షలు విధించాలనీ, కొన్ని క్లారిఫికేషన్సు వివరణలు తమరు, ముఖ్యమంత్రిగారు అవకాశం ఇస్తే అడగాలని ఉన్నాము. రాష్ట్రవ్యాప్తంగా అట్టుడికినట్లు ఉడుకుతున్న ఈ సమస్యపైన, ముఖ్యంగా మైనారిటీ మహిళలపై ఈ ఘోరకృత్యం జరిగిందని ఖండించే సమయంలో ప్యానల్ స్పీకర్‌గారు ఇంకా అవకాశం ఇచ్చివుంటే, ఆ వివరణ వచ్చి వుంటే బాగుండేది. ఆ విధంగా చేయకపోవడం వలన మన రాష్ట్రంలో మంచి వాతావరణం రాదు.

అధ్యక్ష స్థానానికి అంత గౌరవం ఉండదు. అధ్యక్ష స్థానం ఈ చర్చలో సరిగా న్యాయం చేయ నందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె. రామయ్య:- అధ్యక్షా, నిన్నటినుండి జరుగుతున్న ఈ ఇష్యూలో మైనారిటీ మహిళలపై పోలీసులు అత్యాచారం చేయడం చాలా తీవ్రమయిన విషయంగా ప్రజలలో ఆగ్రహావేశాలు వున్నాయి. వాటిని గురించి చర్చించాము. దీనిపై మరికొన్ని వివరాలు అడిగాము. కల్ప్రిట్స్ మీద తీవ్రమయిన చర్యలు తీసుకొంటామనీ కేసులు పెడతామనీ చెబుతున్నారు. కేసులు నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ప్రజలమీద కేసులు పెట్టి, ఫరీద్ ఖాన్ తమ్ముడు హమీద్ఖాన్పై సెక్షను 307 క్రింద కేసుపెట్టి, అతను సాక్ష్యం చెప్పకుండా చేసి, ఒత్తిడితెచ్చే విధంగా పోలీసులు ప్రభుత్వంవైపునుండి కృషిచేస్తున్నారు. వివరాలు అడుగుతూ, కేసు సక్రమంగా చేయడానికి చర్యలు తీసుకోవాలని అడుగుతుంటే దానికి కూడా అవకాశం లేకుండా చేశారు. క్వశ్చన్ అవర్ తరువాతయినా మేము ఆ వివరాలు అడగడానికి అవకాశం లేకుండా చేశారు. ఇటువంటి వాటికి ప్రభుత్వమే బాధ్యతవహించాలి. ప్రభుత్వం సక్రమంగా వివరాలు ఇస్తే ఇంత గందరగోళం రాదు. మైనారిటీ మహిళలకు ఇటువంటి అన్యాయం జరిగితే ఎట్లా సార్? అందువలన ఈ చర్యలను ఖండిస్తూ, ఇందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. (ఎం) పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

10.00 ఉ. శ్రీ బద్దం బాల్రెడ్డి:- అధ్యక్షా, నిన్న ప్యానల్ స్పీకర్ చెయిర్లో కూర్చున్నప్పుడు చెప్పడం జరిగింది. మనకు ఉన్న బిజినెస్ అంతా సస్పెండ్ చేసి అడ్జర్న్మెంట్ మోషన్ తీసుకొని దానిమీద చర్చకు స్పీకర్గారు అవకాశం ఇచ్చారు. 5 గంటలు సుదీర్ఘంగా మాట్లాడాము. అందుకుగాను మరొక్కసారి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. అందుకుగాను వెనుకంజ వేయవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

హోమ్ మినిస్టర్, ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్గాను స్పీకర్గారు అవకాశం ఇవ్వాలి, కాని స్పీకర్గారికి అధికారం ఉంది కాబట్టి హౌస్ని అడ్జర్న్ చేశారు. ఇంకముందు క్లారిఫికేషన్స్ అయ్యేవరకూ సభను కొనసాగించాలని తమద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడవలసిన పోలీసు వ్యవస్థలో స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా ఇప్పటికీ మార్పులు రాలేదు. ఈ సంఘటనలపట్ల ప్రజలు ఎంతో ఆందోళనతో ఉన్నారు. ఇది చాలా సున్నితమయిన విషయం. పాలకపక్షం వారు ప్రతిపక్షంవారని చూడకుండా, వారి సస్పెన్షన్ను తొలగించాలని తమద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిన్న ఉ. 9.00 గంటలనుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ, జరిగిన సంఘటనలను తీవ్రంగా తీసుకొని, ప్రభుత్వం స్టేట్‌మెంట్స్ చదివి వినిపించడం జరిగింది. సమగ్రంగా చర్చ జరిగింది. స్టేట్‌మెంట్‌లో వివరంగా చెప్పాము. నిందితులు ఎవరయితే ఉద్యోగంలో ఉన్నారో వారిని ఆర్టికల్ 311 క్రింద డిస్‌మిస్ చేస్తున్నామని అన్నాము. సి.బి.సి.ఐ.డి.కి కూడా సిఫారసు చేశాము. అందరి మీద కేసులు పెడతాము. ఎవరిని వదిలేది లేదు. ఫరీద్‌ఖాన్ భార్య విషయానికి వస్తే, వారికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. మిగతావారికి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ జరుగుతోంది. జరిగిన సంఘటలన్నీకూడా ఘోరమయిన సంఘటనలు. చాలా బాధాకరమయిన సంఘటనలు. ప్రభుత్వపరంగా అందరూ బాధపడుతున్నారు. ప్రభుత్వానికి ఇదొక మచ్చలా భావించాము. తీవ్రంగా భావించి వెంటనే స్పీకర్ చర్చకు అనుమతించారు. 6 గంటలు వివరంగా చర్చించాము. అసదుద్దీన్ ఒవైసీగారు అంతా చెప్పారు. ఫరీద్‌ఖాన్, హమీద్‌ఖాన్ అందరిని అరెస్టు చేశారని చెప్పారు. ఆనాడు అసదుద్దీన్ ఒవైసీ, సజ్జాద్ అందరూ కూడా పోలీస్ స్టేషన్ మీద ఎటాక్ చేశారు. కాన్స్టేబుల్స్‌కి గాయాలు అయ్యాయి. గొడవ చేశారు. లా అండ్ ఆర్డర్‌ని కంట్రోల్ చేయడానికి కొన్ని చర్యలు తీసుకొన్నాము. ఎవరిని వేధించాలని లేదు. రెండు సంవత్సరాలనుండి మైనారిటీల విషయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాము. మైనారిటీల రక్షణ కోసం, మత సామరస్యం కోసం ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తోంది. ఈ విషయంలో న్యాయం చేయాలనే ఆలోచనతో అన్ని చర్యలు తీసుకున్నాము. గౌరవ సభ్యులు ఇంకా చర్చకు అవకాశం ఇవ్వలేదని చెప్పడం ఈ సందర్భంగా సమంజసంకాదని తెలియచేస్తున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, మాకు బాధగా ఉంది. While the House is one in condemning all those attrocities ప్రొటెస్ట్ చేయడంలో కూడా ఛైర్‌ని నిందించి కొందరు బయటకు వెళ్ళడం నాకు చాలా బాధాకరంగా ఉంది. నిన్న 5 గంటల చర్చకు తమరు అనుమతించారు. హౌజ్‌లో చర్చ జరిగింది. అందరూ కూడా ఇన్సిడెంట్‌గాను ఏకాభిప్రాయంతో ఖండించారు. Nobody can support any type of attrocity. Attrocities should be stamped out. That is why, strict action has been taken. Every point has been answered. గతంలో ఆర్టికల్ 311 గురించి ఈ సభలో అనుకోలేదు. ఇంత చేసినా, ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలపై జవాబు చెప్పినా కూడా, ఈ విధంగా ప్రొటెస్ట్ చేస్తూ, సభా సమయాన్ని వృథా చేయడం న్యాయం కాదు. I appeal to all the Hon'ble Members to cooperate with the Chair. We have tremendous agenda to take up today. We have to save each minute of the House. Please cooperate and let us go ahead with the Proceedings of the House.

Mr. Speaker:- All questions postponed for Question-Hour are deemed to have been answered.

DOUBLE REGISTRATIONS IN SERILINGAMPALLY MANDAL,
RANGA REDDY DISRICT

171-

*7037- Sri D.L. Ravindra Reddy (Mydukur):- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that multiple or double registrations took place in Khanmet Village of Serlingampally Mandal, Ranga Reddy District;

(b) whether it is also a fact that lands belonging to Gurukul Trust were illegally sold; and

(c) if so, the action taken against the guilty?

Minister for Revenue (Sri T. Devender Goud):- (a) Gurukul Ghatakesar Trust sold an extent of Ac. 421.17 guntas in Khanmet Vilalge of Serilingampally Mandal of Ranga Reddy District in favour of Andhra Pradesh State Housing Corporation Limited and other Cooperative Housing Societies and individuals during 1982 and 1983 basing on certificate dated 20.4.1982 issued by Special Officer and Competent Authority, Urban Land Ceiling, Hyderabad in terms of Government Memo. No. 2784/UC/76-2, dated 1.9.1976. Subsequently some of these claimants have sold the property in smaller extents in favour of individual during 1994, 1995, 1996 and 1997.

(b) The lands belonging to Gurukul Ghatakesar Trust were sold on the strength of the certificate dated 20.4.1982 issued by Special Officer and Competent Authority, Urban Land Ceiling, Hyderabad in terms of Government Memo. No. 2784/UC/76-2, dated 1.9.1976. Subsequently Government Memo. dated 1.9.1976 was rescinded by G.O.Ms.No. 917 of Revenue (UCl) Department, dated 12.9.1989. These transactions took place when the Government instructions dated 1.9.1976 were in force.

(c) The Government Pleader for Revenue, High Court of Andhra Pradesh opined that the Trust has violated the proviso under clause (iv) of section 19(1) of the Urban Land Ceiling Act. Therefore, the Special Officer and Competent Authority has informed that Registration Authorities to make a note in the volume and indexes that the transactions are invalid. The Special Officer and Competent Authority is also taking action to prosecute the Trust under Section 38 of Urban Land Ceiling Act. Further disciplinary action against the Sub-Registrars concerned has been intiated.

## ACCOMMODATION AND STAFF TO THE DEPUTY EDUCATIONAL OFFICER (MINORITIES), HYDERABAD

172-

*4724-(C)-Q.- Sarvasri Mohd. Amanullah Khan (Chandrayanagutta) and Mumtaz Ahmed Khan (Yakutpura):- Will the Minister for School Education be pleased to state:

(a) whether it is a fact that the Commissioner and Director of School Education vide his letter No. 659/MC-1/96, dated 15.10.1996 had addressed the District Educational Officer, Hyderabad, to provide accommodation and staff to the Deputy District Educational Officer, Hyderabad in D.E.Os to look after the problems and difficulties of minority educational institutions of twin cities;

(b) whether it is also a fact that the said instructions were issued to the D.E.O., Hyderabad on the basis of letter dated 21.9.1996 by the then Hon'ble Minister for Higher Education;

(c) the action taken and proposed to be taken in the matter; and

(d) if not, the reasons therefor?

Minister for School Education (Sri K.E. Prabhakar):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Accommodation was provided to Deputy Educational Officer (Minority Educational Institutions) in the 1st Floor of Block M-4 of A.P. Housing Board Building, M.J. Road on 15.3.1997. He is utilising the services of the Staff of the Deputy Educational Officer Yakutpura Zone. The sanction of staff is under exmination.

(d) Does not arise.

AUDIT OF PUBLIC SECTOR UNITS

173-

*6070-Q.- Sri G.S.S. Sivaji (Sompet):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Audit of the Public Sector Units is not being conducted every year regularly; and

(b) if so, the steps being taken in the matter?

(Minister for Finance and Legislative Affairs (Sri P. Ashok Gajapathi Raju):- (a) No, Sir, out of 35 Corporations in State, 30 are conducting audit every year regularly.

In case of remaining five Corporations the Company Law Board has appointed Statutory Auditors to complete the Audit expeditiously.

(b) Special efforts are being made to complete the arrear accounts of audit. The Company Law Board has also appointed Statutory Auditors to complete the audit expeditiously.

General Administration (P.E.) Department is also monitoring the progress of Audit from time to time and pressing for the finalisation of arrear accounts expeditiously.

## DEVELOPMENT OF MYLAVARAM AS TOURIST CENTRE

174-

*4157-Q.- Sri G. Veera Siva Reddy (Kamalapuram):- Will the Minister for Information and Public Relations and Tourism be pleased to state:

(a) whether the Government have been considering to develop the Mylavaram Dam in Cuddapah District into a tourist centre;

(b) the places in Cuddapah District that are going to be developed into tourist centres; and

(c) the facilities/specialities that are to be provided in the tourist centres by the Government?

Minister for Information and Public Relations and Tourism (Sri T. Seetaram):- (a) Yes, Sir.

(b) The Department of Tourism is contemplating to develop Kandimallayapalli and Gandikota in Cuddapah District as a Tourist Centres.

(c) Kandimallayapalli in Cuddpah District which is a Notified pilgrim Tourism Area, has been provided with a Tourist Rest House. It is proposed to develop Gandikota (Village) Jammalamadugu Mandal, Cuddapah District, as Tourist Centre with Children Park, Boat Station, Bird Sanctuary, Deer Park and Culture Centre etc. with Private Investment.

## SALE OF RASI CEMENT SHARES

175-

*7262-Q.- Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, D.L. Ravindra Reddy, Gade Venkata Reddy (Parchur) and J.C. Diwakar Reddy (Tadipatri):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the A.P.I.D.C. have sold the Rasi Cement Shares to India Cements Limited in February-March, 1998;

(b) if so, the reasons therefor;

(c) whether there are any directions from the High Court regarding the sale of Rasi Cements; and

(d) if so, what are the directions?

Deputising the Chief Minister, Minister for Agriculture (Sri K. Vidyadhar Rao):- (a) Yes, Sir.

(b) The shares are sold in pursuance of the Corporation's policy of disinvestment for optimising returns on investment for raising resources for the Industrial Development of the State.

(c) Yes, Sir.

(d) The High Court of Andhra Pradesh in W.P.No. 5475/98 filed by M/s. Raasi Cements LImited passed interim orders directing that status-quo as on 2.3.1998 shall continue pending final orders on the W.P. But by that time the sale transaction of the Shares to M/s. India Cements Limits was already completed.

COMMUNICATION SYSTEM ALONG THE COASTAL AREA

176-

*4373-Q.- Sri Chikkala Ramachandra Rao (Tallarevu):- Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to set up new communication system along the Coastal Area to forecast the cyclones; and

(b) if so, the details thereof?

Minister for Revenue (Sri T. Devender Goud):- (a) Yes, Sir.

(b) The Covernment of A.P. has sought assistance of world Bank to Fiannce multi-Sectoral restorartion project of Rs. 800.80 crores of which Rs. 57.00 crores is towards the ehnahcement of early warning system, G.I.M.D. This component comprised of replacement of conventional type radars at Visakhapatnam and Machilipatnam by Doppler radars and installation of one more doppler radar at a location to be fixed in addition to installation of 10 High Wind Speed recorders and 100 Cyclone warnig Dessimination system receivers along the coast to augment the existing satellite based communication system.

**WEAKENING OF BANKS OF VASISTA GODAVARI**

177-

*6642-Q.- Sarvasri Vanka Satyanarayana (Penugonda), Ch. Vittal Reddy (Narsapur) and Ch. Rajeshwara Rao(Sirisilla):- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that there is an impending danger of floods due to weakening of banks on both sides of Vasista Godavari in West Godavari, particularly to the banks at Dongaravipalem; and

(b) if so, the immediate remedial measures undertaken by the Government?

Minister for Major and Medium Irrigation (Sri T. Nageshwara Rao):- (a) Yes, Sir. The banks weakened due to occurance of some slips and erosion, since the floods of 1994, but there is no impending danger to the high floods at present.

(b) 14 number of works were taken up at a cost of Rs. 275.59 lakhs, since the high floods of 1994 and most of the works taken up for strengthening of flood banks, including the work at Dongaravipalem (V) have since been completed.

CHEATING OF DEPOSITERS BY M/s G.N.S. NIDHI

178-

*4720-(I)-Q.- Sarvasri Paturu Ramaiah, N. Narsimha Reddy (Nalgonda), M.A. Gafoor, J. Ranga Reddy, Smt. P. Bharathi (Sathenapalli), Sarvasri D. Rajagopal (Achanta), S. Venkata Veeraiah (Palair), K. Ramulu (Ibrahimpatnam) and Ch. Raji Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether the Government is aware of cheating of thousands of depositors by M/s. G.N.S. Nidhi, Akshya Finance and Devi Gold House (Regd. No. 5171/96) at Hyderabad recently and in several other towns in the State with about 140 branches in India; and

(b) if so, the action already taken and proposed to be taken to protect the interests of the depositors and to punish the guilty?

Minister for Home (Sri A. Madhava Reddy):- (a) Yes, Sir. M/s. G.N.S. Nidhi and its sister-concerns viz., Akshya Finance and Devi Jewellery cheated 5,645 depositors in A.P. to the tune of Rs. 8.43 crores upto September, 1996.

(b) The depositors and the Management of Devi Jewellery came to an agreement to settle the claims amicably. In pursuance of this agreement, Devi Jewellery paid Rs. 60.00 lakhs to its depositors and creditors. M/s. G.N.S. Nidhi paid Rs. 20.00 lakhs to its depositors in Hyderabad. All cases were booked against the above managements in Hyderabad, Visakhapatnam and Guntur. These cases were entrusted to the C.B.C.I.D., for investigation.

GRANITE BASED INDUSTRIES IN VAYALPADU CONSTITUENCY

179-

*6382-Q.- Sarvasri Chintala Ramachandra Reddy (Vayalpadu) and Seethamsetti Venkateswara Rao (Yellavaram):- Will the Minister for Mines and Geology be pleased to state:

(a) whether it is a fact that granite is available in the large quantities in Vayalpadu Constituency of Chittoor District.

(b) whether the same has been brought to the notice of the Government; and

(c) if so, whether the Government propose to establish granite based industries in the said area?

Minister for Mines and Geology (Sri A. Chandrasekhar Rao):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) No, Sir. Quality of Granite is not good enough for value addition.

UTILISATION OF J.R.Y., E.A.S. AND M.W.S. FUNDS

180-

*6929-Q.- Sri G. Vijaya Rama Rao (Gajwel), Smt. K. Prathibha Bharathi (Etcherla), Sarvasri S.V.Ch. Appala Naidu (Bobbili), N. Jayaraju (Nagur) and B. Laxmana Rao (Narasannapet):- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Central Rural Development Wing broughtforth a confidential report alleging that the Andhra Pradesh Government failed to utilise the funds provided under J.R.Y., E.A.S. and M.W.S. in 1997-98 upto June, 1997;

(b) whether it is also a fact that the State Government has failed to utilise the funds meant for uplifting the people below the poverty line; and

(c) if so, the reasons therefor?

Minister for Panchayat Raj and Rural Development (Sri K. Vidyadhar Rao):- (a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

## జిల్లా కలెక్టర్లకు భూమి వినియోగ అధికారం

37–

*4430– శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లా కలెక్టర్లకు 'భూమి వినియోగ అధికారం' యిచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):– (అ) 1975, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టం, 1920, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టం క్రింద ప్రకటించిన బృహత్ ప్రణాళికలు వర్తించే ప్రాంతాలలో మినహా, ఇతర ప్రాంతాలలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలనిమిత్తమైన భూమిగా మార్పుచేయడానికి 1317 ఫసలీ, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) భూమి శిస్తు చట్టం క్రింద, తెలంగాణా ప్రాంతంలోని కలెక్టర్లు ఇప్పటికే ఈ అధికారాన్ని వినియోగిస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని కలెక్టర్లకు అట్టి నిబంధన ఏదీ లేదు. అయినప్పటికీ, ఆంధ్ర ప్రాంతంలో, 1975, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టం, 1920, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక చట్టం క్రింద ప్రకటించిన బృహత్ ప్రణాళికలు వర్తించే ప్రాంతాలలో, భూమి వినియోగాన్ని మార్చుకోవడానికి ప్రభుత్వ అనుమతి కావలసి వున్నది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, వ్యవసాయ భూమికాని, వ్యవసాయేతర భూమి కాని ఉచితంగా పట్టాలు ఇవ్వడానికి లేదా ఇళ్ళ స్థలాలుగా ఇవ్వడానికిగాను జిల్లా కలెక్టర్‌కి ప్రభుత్వంనుండి ఏదయినా ఆదేశాలు జారీచేయడం జరిగిందా?

10.10 ఉ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, పేద ప్రజానీకానికి పట్టాలు ఇవ్వడంలో ఎటువంటి అభ్యంతరము లేదు. ఆ విధంగానే ఇస్తున్నాము.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ):– అధ్యక్షా, ఈ భూములకు సంబంధించినంత వరకు తెలంగాణా ప్రాంతములో కలెక్టర్లకు అధికారాలు ఇవ్వబడినవని చెప్పారు. ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కి సంబంధించి ఇతర జిల్లాలలో ఉన్నటువంటివి, హైదరాబాద్‌లోని వివిధ శాఖలకు వచ్చి సంవత్సరాలనుండి పెండింగ్‌లో ఉన్నాయి. మిగిలిన ప్రాంతాలకు కూడా ఛేంజ్ ఆఫ్ యూజ్ ఆఫ్ ల్యాండ్ అధికారం కలెక్టర్స్‌కి ఇచ్చే అవకాశం ఉందా? తెలియజేయాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, సుబ్బరాజుగారు చెప్పినట్లు అర్బన్ ఏరియాలలో అయితే తప్పకుండా ప్రభుత్వానికి రావాల్సినదే. అర్బన్ ఏరియాలలో ఛేంజ్ ఆఫ్ యూజ్ ఆఫ్ ల్యాండ్ విషయం ప్రభుత్వానికి వస్తుంది. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారు జారీ చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతాలలోని కలెక్టర్లకి మిగతా ల్యాండ్‌కి సంబంధించిన పవర్స్ వున్నాయి. ఆ విధంగానే ఆంధ్రా ప్రాంతంలో కూడా ఇస్తే బాగుంటుందని సభ్యులు అన్నారు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలించి చర్యలు గైకొంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కి సంబంధించిన ఫైల్స్ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో వున్నాయి. పేద రైతులకు అన్యాయం జరుగుతోంది. సిటీ చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న వారు అమ్ముకోడానికి వీలు లేకుండా ఉంది. దీనివల్ల వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ని ఎప్పటిలోపు క్లియర్ చేస్తారు? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనుండి ఇటువంటి ఫైల్స్ ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో దయచేసి చెప్పండి.

శ్రీ జి. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఎం.ఎల్.ఏ. లను ల్యాండ్ అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్స్‌గా నియమించారు. అర్బన్ ఏరియాలల్లో చదరపు గజం చాలా ఖరీదు ఉంటుంది. రూరల్ ఏరియాలలో ఏదో పేరుకు మాత్రమే ల్యాండ్ అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్లు ఉంటున్నారు. ఇళ్లను ఇచ్చే అధికారం కమిటీకి ఇస్తారా? కన్వర్షన్ పేరుతో ఆర్.డి.ఓ. మరియు జాయింట్ కలెక్టర్ లెవల్లో అధికారాలు పెట్టారు. ఒక సర్వే నెంబరులో కన్వర్షన్ పేరుతో వచ్చిన తరువాత మళ్లీ వెంటనే ఎం.ఆర్.ఓ.లు జారీచేస్తే జాప్యం జరుగకుండా ఉంటుంది. ఆర్.డి.ఓ.లు కానీ, జాయింట్ కలెక్టర్స్ కానీ....

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న వేయండి.

శ్రీ జి. ఎర్రన్నాయుడు:– ఏదైనా మనం ఫ్యాన్స్ క్రింద కూర్చొని పట్టాలు ఇస్తుంటే అక్కడ తగాదాలు వస్తున్నాయి. ల్యాండ్ ఏదైతే అప్పగిస్తున్నామో ఏ స్పాట్‌లో అయితే కేటాయించామో ఏ సర్వే నెంబరుల్లో అయితే కేటాయించామో వాటిని స్పష్టముగా రెవిన్యూ సిబ్బందిని పంపించి పేదవారికి చూపించి అందేట్లు చేస్తారా? మంత్రిగారు తెలియ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి (మలక్‌పేట్):– అధ్యక్షా, నా నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రైతులు భూమిని దున్నుకొని జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికీ భూమి వారి పొసెషన్‌లోనే ఉంది. వారికి ఈ పట్టణ ప్రాంతం పేరుతో పట్టాలు ఇవ్వడం లేదు. ఎన్నో సంవత్సరాలనుండి ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ అధికారులకు ఎన్నో అధికారాలు ఉన్నా ఇప్పటివరకు ఇవ్వలేని పరిస్థితి ఉంది. పట్టణ ప్రాంతానికి అనుకొని ఉన్న ఈ భూములను రైతులు సేద్యం చేసుకొంటున్న దృష్ట్యా ఎప్పటిలోపు వారికి పట్టాలు ఇవ్వగలుగుతారో దయచేసి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రెండు విషయాలు అడిగారు. అర్బన్ ఏరియాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారు. అర్బన్ ఏరియాలలో ల్యాండ్ యూజ్ ఛేంజ్ చేసే అంశం ఏదైతే ఉందో అర్బన్ అగ్లోమరేషన్ ఏరియా లోపల అగ్రికల్చరల్‌ని, నాన్ అగ్రికల్చరల్‌గా, రెసిడెన్షియల్‌గా మార్చాలంటే వారు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఫైల్స్ చాలా పెండింగ్ ఉన్నాయని సభ్యులు శ్రీ బాల్‌రెడ్డి చెప్పారు. చాలావరకు క్లియర్ చేశాము. ఎంపెల్ దానికి ఒక పర్యాయం టోటల్ ఏరియాలో ఏది అర్బన్ అగ్లోమరేషన్ క్రింద వస్తుంది దానికి కన్వర్షన్ చేయవచ్చా? లేదా? అన్న అంశాన్ని నవంబర్ ఆఫ్ సంవత్సరంలో ప్రకటన చేసి, ఆ విధంగా జనరలైజ్ చేయాలన్న సంకల్పముతో గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు ఆ విధంగా చేస్తే మీరు అన్న సమస్యలు రాకుండా ఒకసారి ఇఫ్ కేసే వారీగా కాకుండా ఇయర్‌లో నిర్ణయం చేయడానికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అవకాశం ఉంటుంది. ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అదర్‌దాన్ అగ్లోమరేషన్ ఏరియాల్లో సర్కేషన్ విషయం కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Mr. Speaker:- Postponed Q.No. 4181 is postponed since Members are not in the House.

## ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### STANDING OF RURAL AND URBAN M.R.O. OFFICES AT CHITTOOR

81-

3769-Q- Sri R. Gandhi:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal for starting Rural and Urban Mandal Revenue Officer Offices at Chittoor for the convenience of the public; and

(b) if so, the details?

A-(a) No, Sir.

(b) Does not arise.

### THEFT CASES IN SINGARENI COLLIERIES, MANUGURU, KHAMMAM DISTRICT

82-

6047-Q- Sri Koneru Nageswara Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that 127 injectors and 10 gouru pumps were stolen in August, 1995 from the O.C. Stores Shed No. 1 of Singareni Collieries in Khammam District;

(b) the numbner of persons responsible for the theft and the details thereof; and

(c) the stage of the matter?

A-(a) Yes, Sir. The theft was noticed on 29.8.1995.

(b) On preliminary enquiry it came to light that Sri K.N. Ramulu, Executive Engineer, Open Cast Stores, Manuguru, was identified as prime accused He was transferred to the General Manager's Office, Manuguru. Later he was kept under suspension and issued charge sheet by Chairman and Managing Director and he died subsequently and hence departmental enquiry could not be proceeded against him.

The following Non-Executing employees suspected to be involved in the theft case were also issued with Charge Sheets:

1. Sri P. Seetha Ramulu, General Manager, Open Cast Stores.

2. Sri S.K. Masthanvali, Security Guard, S. & P.C.

3. Sri G. Rathaiah, Clerk Open Cast Stores.

4. Sri R.C.S. Reddy, Clerk, Open Cast Stores.

(c) Sri K.N. Ramulu, the Executive Engineer, prime accused has passed away during the pendency of the disciplinary proceedings. A domestic enquiry was conducted and based on the findings of the domestic enquiry Sri P. Seetharamulu General Manager and Sri S.K. Masthanvali Security Guard were dismissed from services. Sri G. Rathaiah, Grade-I Clerk was reverted to lower grade namely Grade-II. Regarding Sri R. Chandrasekhar Reddy, Clerk charges were not established in the domestic enquiry and further action against him was dropped.

## COLLECTION OF TAX FROM CINEMA THEATRE

83-

6553-Q-Sarvasri Jakka Venkaiah and Paturu Ramaiah:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Entertainment Tax Officer of Charminar Circle of Hyderabad, has reduced Rs. 93,324/- in collecting tax from a Cinema Theatre; and

(b) if so, the circumstances that lead to reduction of the amount together with the steps taken to recover the same?

A-(a) No, Sir.

(b) Does not arise.

EX-SERVICEMEN COLONY AT MASAB LANE, HYDERABAD

84-

4191-Q- Sarvasri P. Janardhan Reddy, D. Nagender, M. Kodanda Reddy, Gade Venkata Reddy, J.C. Diwakar Reddy and D.L. Ravindra Reddy:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to handover the prime land in the General A.S. Vaidya, Ex. Servicemen Colony at the Masab lane, Hyderabad to a Mumbai based Company for the construction of a Complex;

(b) if so, whether thee is any possibility of vacating the residents from the colony; and

(c) if so, the action proposed to be taken to allay the fears of the residents, who have been staying there for the last five decades?

A-(a) No, Sir.

(b) Authorised occupants will not be evicted unless a scheme for their permanent settlement is finalised.

(c) The Ex-Servicemen Association has come forward with a rehabilitation plan which is under process.

CHARITY ROCK SHOW AT GURAJADA KALA KSHETRAM, VISAKHAPATNAM

85-

6319-Q-Smt. K. Prathibha Bharathi, Smt. Y. Sita Devi, Sarvasri P. Chandra Sekhar, Y. Srinivasulu Reddy,

P. Chalapathi Rao, A. Sudershan, G. Vijaya Rama Rao and A. Brahmanaiah:- Will the Minister for Home be pleased to state:

(a) whether four students of Andhra University sponsored by I.M.M. Computers, St. Lukes recording Studios, Laxmi Bharathi Stationery and Coca Cola, staged a charity show at Gurujada Kala Kshetram, Visakhapatnam in October 1996 to help an advocate to undergo heart valve replacement in NIMS., Hyderabad.

(b) whether it is also a fact that the above Charity Organisers have cheated the said patient; and

(c) if so, the action taken by the Government to punish the guilty and to render financial assistance to the said heart patient for undergoing operation?

A-(a) Yes, Sir. A Rock show was conducted at Gurajada Kala Kshetram to help Sri Durvari Tirupathi Rao, who had heart valve problem and went to NIMS., Hyderabad

(b & c) No, Sir. No complaint was received by the police about the cheating by the Charity Organisers. The patient was operated for valve replacement on 20.6.97 and expired in NIMS., Hyderabad on 4.7.1997.

IMPOSITION OF LIFE TAX ON AGRICULTURE TRACTORS

86-

3011(P)-Q- Sri R. Gandhi:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to impose Life Tax on Agriculture Tractors as was done in Tamil Nadu; and

(b) if so, the details thereof and the date from which the proposal will come into force?

A-(a) No, Sir.

(b) Does not arise.

ESTABLISHMENT OF MESTA BOARD AND RESEARCH CENTRE IN ACHARYA N.G. RANGA AGRICULTURAL UNIVERSITY, VIZIANAGARAM

87-

6757-Q- Sri Gadde Babu Rao:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to establish a Mesta Board and Mesta Research Centre in 350 Acres of land belonging to Acharya N.G. Ranga Agricultural University at Garividi in Vizianagaram District; and

(b) if so, whether the funds received by the University from the World Bank will be utilised for the same?

A-(a) No, Sir.

(b) Does not arise.

MAINTENANCE OF CHANDRA MOULISWARA TEMPLE IN PARVATHIPURAM, VIZIANAGARAM DISTRICT

88-

6666-Q- Sri S.V. China Appala Naidu:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that Chandra Mouliswara Temple in Parvathipuram is not maintained properly inspite of earning good revenue;

(b) whether it is also a fact that no attempt is made by the officials of Devasthanam to develop the conditions of the temple; and

(c) if so, the reasons therefor and the steps proposed to be taken by the Government to improve the conditions of the Temple?

A-(a) No, Sir.

(b) No, sir.

(c) The temple has neither landed property nor installed hundies, the earnings are very meagre. There is no possibility

for grant-in-aid from the Government for the maintenance of the temple or for the improvement of the conditions of the temple. The temple is being maintained properly with its own income. However, action will be taken by the Government to improve the conditions of the temple.

### DILAPIDATED CONDITION OF SEETHA RAMA SWAMY TEMPLE IN PARVATHIPURAM

89-

6668-Q- Sri S.V. China Appala Naidu:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that Seetha Rama Swamy Temple in Parvathipuram Mandal is in a dilapidated condition;

(b) whether it is also a fact that properties of the above Devasthanam are not utilised to improve its revenue; and

(c) whether the Government issue instructions to evict the illegal occupants from the Devasthanam lands?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) No, Sir. The temple has no landed property and hence the question of eviction of the illegal occupants does not arise.

### MAINTENANCE OF LORD VENKATESWARA TEMPLE AT BELGAM IN PARVATHIPURAM

90-

6669-Q- Sri S.V. China Appala Naidu:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that Lord Venkateswara Temple at Belgam in Parvathipuram is not maintained properly inspite of good revenue;

(b) whether it is also a fact that no attempt is made by the Department to improve the revenue of the said Devasthanam; and

(c) if so, whether the Government issued instructions to improve the conditions of the temple?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) Yes, Sir. The income realised is not sufficient to improve the present condition of the temple. The Executive Officer of subject temple was instructed to improve the revenue of the temple and to take action to improve the present condition after pooling up of the funds. Action will be taken to improve the present condition after pooling up of the funds.

### WASTE LAND DEVELOPMENT PROJECT IN KOTHAVALASA, VIZIANAGARAM DISTRICT

91-

4413-Q- Sarvasri S.V. China Appala Naidu, C. Krishna Yadav, Smt. Y. Sita Devi and Sri R. Chandrasekhar Reddy:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that under Waste Land Development Project 19 villages in Kothavalasa Mandal, Vizianagaram District, funds for which released were misused;

(b) whether while afforestation and development of nurseries was takenup by the Forest Department, construction of Check Dams, digging of Irrigation wells, were taken by Irrigation Department;

(c) whether although there was some amount of misuse and abuse of money sanctioned, atleast 1000 hectares of waste-land was developed; and

(d) but, whether after transfer of the entire scheme to Forest Department this year, there was no development, worth the name?

A-(a) No, Sir. The Integrated Wasteland Development Project is being implemented as per the guidelines already communicated and approved under this programme. Various agencies and Departments i.e., Forest Department, Agriculture,

Irrigation, Panchayat Raj (Engineering) Department, Animal Husbandry and Horticulture have been involved in Government for successful implementation of the programme and private lands, under supervision of District Administration. Hence the funds released by the District Rural Development Agency is purely for the works carried out, but not misused in any manner.

(b) No, Sir. While afforestation and forest nurseries were taken up by Forest Department, construction of checkdams was takenup by Irrigation Department few ring wells by Agriculture Department and few bore wells by Ground Water Department were also executed to provide supplemental irrigation to the Horticulture plantations.

(c) No, Sir. The instances of misuse and abuse of money sanctioned, have not come to the notice of the District Rural Development Agency, either by way of individual representation or during the visits or/and inspections by the officers and District Collector. Hence the misuse and abuse of money sanctioned in this scheme does not arise.

(d) No, Sir. The Integrated Wasteland Development Project at Kothavalasa Mandal is a six years programme in which 5,100 Hectares have to be treated in both Government and Private lands. Different species of nurseries were raised for afforestation programme works and they have been carried out. During 1997-98 No. 6.00 lakhs bag nurseries were raised in Kothavalasa Mandal along with No. 2.00 lakhs Agava suckers and No. 1.00 lakh teak nurseries were raised for planting in 1996, 1997 and in leftover patches of 1995 area. Thus the planting is in progress and the nurseries are being regularly supervised by the Forest Range Officer, Integrated Wasteland Development Project. The No. of 9.00 lakhs nurseies i.e., 6.00 lakh bag plants. 2.00 lakh Agava suckers and also 1.00 lakh teak nursery have been raised under this programme, as such it is not true that the entire scheme was transferred to Forest Department.

ELECTIONS TO THE VILLAGE PANCHAYATS IN GIRIJAN AREAS

92-

6756(V)-Q- Sarvasri Seethamsetti Venkateswara Rao and K. Chitti Naidu - Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that Village Panchayat Election have not been held in the Girijan Areas of Andhra Pradesh;

(b) if so, the steps taken by the Government to hold election in the Girijan Area; and

(c) whether any rule of reservation is being observed by keeping in view of the population and castes in Girijan Area?

A-(a) Yes.

(b) It is submitted that in respect of conduct of election in Girijan Schedule Areas the Hon'ble High Court of Andhra Pradesh, Hyderabad in Writ Petition held that the provision of 73rd constitutional amendment would not apply to schedule areas unless the Parliament by Law extended the provision to Schedule areas. The Parliament has enacted a Legislation No. 40 of 96 in the month of December, 1996 making applicable the provision of the 73rd constitutional amendment to schedule areas. In consonence with the provision of Central Act 40 of 1996, the State Government have enacted an Act No. 7 of 1998 amending provision of APPR Act, 1994 (Act No. 13 of 1994) applying the provisions of the said act to the scheduled areas.

The State Government have very keen interest to conduct the Elections to the Panchayat Raj Bodies in the Schedule Areas soon after the permission is obtained from Supreme Court of India for which the State Government is filing a petition in the Hon'ble Supreme Court of India.

(c) Yes.

SUPPLY OF WATER TO NTPC FROM SRIRAMSAGAR PROJECT

93-

4026-Q- Sarvasri G. Vijaya Rama Rao and C. Krishna Yadav:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether the National Thermal Power Corporation (NTPC) is able to draw the 15 TMC of water from Sirramsagar Project and there is turn, there is a commitment from National Thermal Power Corporation to bear the cost for a lift irrigation project at Yellampalli;

(b) if so, the details; and

(c) whether the farmers in that area have lost the opportunity of using the 15 TMC water since the NTPC has not honoured its commitment. If so, the details?

A-(a) & (b) The requirement of water to National Thermal Power Corporation is of the order of 4.00 TMC in a year from Sriramsagar Project. The water required to NTPC is being supplied through L-12 of D/83 of Kakatiya Canal since 1982 till this year and the supply is ranging from 0.80 TMC to 4.07 TMC with maximum quantity of water drawn by NTPC being 4.617 TMC during the year 1992-93. It was suggested to supply water as a temporary measure from D/83 of Kakatiya Canal of Sriramsagar Project vide Government Lr. Dt. 4.4.1977. It was also mentioned there in that permanent arrangements will be thought of after 10-12 years, when the Pochampad Stage-II is fully executed and utilisation are actually achieved. In view of this, the temporary arrangement of supply of water from L-12 of D/83 of Kakatiya canal is being continued.

(c) Since the utilisation of water by National Thermal Power Corporation in only 4.617 TMC maximum per year, the question of loosing the opportunity by farmers to utilise 15 TMC does not arise at this stage.

## REPAIRS OF ALUR BRANCH CANAL

94-

6766-Q- Sri Masala Eranna:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) the amount allocated for the repairs of Alur Branch Canal of High Level Canal from D.P. 19 to D.P. 27; and

(b) the number of tenders invited and when the work has been started and the details of the repairs completed?

A-(a) Nil. The Alur Branch Canal of the Tungabhadra Projet High Level Canal is 39,680 KMs long and it has 19 distributories. There are no D.Ps beyond D.P. 19 under the Alur Branch Canal.

(b) Does not arise.

## PROGRAMMES ORGANISED DURING CYCLONE MOURNING

95-

4238-Q- Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkata Reddy, J.C. Diwakar Reddy, D.L. Ravindra Reddy, K.R. Suresh Reddy, D.S. Redya Naik and D. Nagender:- Will the Minister for Women, Child Welfare and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that high dignitories of State Ministers were being engaged in functions and programmes of festival and gay particularly when the coastal parts of State were battered with killer cyclone and when the State is seeking to declare it as a National Calamity;

(b) whether it is also a fact that almost all the State owned auditoria and other places like Ravindra Bharathi, Lalitha Kala Thoranam and Jubilee Hall were engaged in other functions when the State was in Cyclone mourning; and

(c) if so, the guidelines proposed to avoid such things in future including letting of State owned auditoria on such occasions?

A-(a) No, Sir.

(b) In Ravindra Bharathi, the Hon'ble President has felicitated Dr. Akkineni Nageswara Rao with the coveted N.T Rama Rao National Film Award on 1.11.1996 but no programmes were organised during the Cyclone mourning in the State owned auditoria.

(c) Does not arise.

LAND TRANSFER SETTLEMENT BETWEEN R.T.C. AND T.U.D.A. AT TIRUPATHI

96-

3154-Q- Smt. Y. Sita Devi, Sarvasri R. Chandra Sekhar Reddy and C. Krishna Yadav:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that in 1984 the A.P.S.R.T.C. surrendered 6 to 8 cents land at Tirupathi to Tirupathi Urban Development Authority for widening the fly-over road near Urvasi Hotel;

(b) whether its value was estimated at Rs. 26.40 lakhs;

(c) if so, whether the said amount has been paid by TUDA to RTC;

(d) whether RTC surrendered another 2 cents of land to TTD for laying drainage pipes recently; and

(e) if so, whether the compensation therefor paid to RTC by TUDA and TTD respectively; if not, the ways and means to realise the same?

A-(a) No, Sir. However, an extent of 49 cents land infront of shopping complex area before Regional Manager's Office was handedover to TUDA in the year 1983 and in exchange the Tirupathi Municipality had handedover 49 cents of their land at Sewerage Farm area on 19.2.1983 in accordance with the agreement. A part of this land was affected for formation of by-pass road, leaving an extent of 38 cents with APSRTC.

(b) The land value was not estimated since an equal extent of land in the same vicinity was takenover by APSRTC from the Municipality. Moreover the land was utilised by TUDA/Municipality for widening of roads which will also facilitate free movement of APSRTC Buses.

(c) Deos not arise.

(d) A very small extent of 105 Sq.Mts. of land (2.59 cents) was handedover to TTD on 12.3.1996 free of cost for public purpose i.e., for widening the roads in front of APSRTC Office premises to facilitate easy flow of buses and traffic.

(e) Does not arise.

ISSUE OF CHEQUES TO A DECEASED BY IRRIGATION DIVISION OFFICE, GUDUR

97-

1018-Q- Sarvasri Y. Srinivasulu Reddy and Baddam Bal Reddy:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether any cheques have been issued in the names of dead persons in the Irrigation Division Office at Gudur, during the previous year; and

(b) if so, the amount for which the cheques have been issued?

A-(a) The cheques was not issued to a dead person. The cheque written in favour of Sri E. Subba Raghava Reddy, Deceased Contractor was issued to the legal heirs.

(b) An amount of Rs. 12,850/- was issued through cheque bearing No. 171800 dated 31.5.1993.

REORGANISATION OF A.P. FORESTRY PROJECT

98-

6024-Q- Sarvasri Seethamsetti Venkateswara Rao, A.J.V.B. Maheswara Rao, Smt. Y. Sita Devi, Sarvasri J. Venkata Appa Rao, K. Chitti Naidu and P. Subba Rao:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) whether it is a fact that different sections namely Social Forestry, Wild Animal Protection, Logging and Regular Plantation are functioning in the Forest Department in the State;

(b) whether it is also a fact that officials in some sections are remained idle without any work;

(c) the number of sections functioning actually; and

(d) whether there is any proposal with the Government to merge some of these sections?

A-(a) Yes, Sir.

(b) No, Sir.

(c)

| Sl. No. | Name of Branch | No. of Circles | No. of Divns. | No. of Sub-Divns. | Working Plans | Other posts |
|---|---|---|---|---|---|---|
| 1. | Social Forestry | 04 | 21 | -- | -- | 02 |
| 2. | Wild Life | 03 | 15 | -- | -- | 03 |
| 3. | Logging | -- | 15 | -- | -- | 01 |
| 4. | Regular | 10 | 43 | 26 | 27 | 04 |
| 5. | Plantation | -- | 03 | -- | -- | -- |
| 6. | Protection (Vig.) | -- | 13 | -- | -- | 03 |
| 7. | Functional | 05 | 05 | -- | -- | 11 |
| 8. | TGP Scheme | -- | -- | -- | -- | 02 |
| 9. | Staff Officers | -- | -- | -- | -- | 13 |
| 10. | Mutta Regulation | -- | -- | -- | -- | 01 |
| 11. | Andhra Pradesh Forestry Project | -- | -- | -- | -- | 17 |
| | Total : | 22 | 115 | 26 | 07 | 57 |

(d) Yes. The structure of the Department is being re-organised, based on the recommendations of the Centre for Organisational Development, Hyderabad who were entrusted with the study under Andhra Pradesh Forestry Project proposals are under active consideration of Government.

## TEACHERS STRENGTH IN PRIMARY SCHOOLS

99-

4472-Q- Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for School Education be pleased to state:

(a) whether it is a fact that the Government proposes to rationalise the Primary Education in the State; and

(b) if so, the details thereof?

A-(a) Yes, Sir.

(b) One teacher for 40 students enrolled with a minimum of two teachers for each primary school. If fraction of the strength of the students in classes I to V over multiples of 40 i.e., 20 or more, one more teacher can be counted. If the fraction is less than 20, it shall be ignored.

## UNSOCIAL ACTIVITIES IN ANCIENT BUILDING, HASHMATPET

100-

6638-Q- Sri Reddi Satyanarayana, Smt. K. Prathibha Bharathi, Sri P. Chandrasekhar, Smt. Y. Sita Devi and Sri P. Keshav:- Will the Minister for School Education be pleased to state:

(a) whether it is a fact that an ancient building siuated in an·open area of one and half acres in Hashmatpet, historically said to have been occupied by Hashmat Begum Nizam consort is under the control of the State Archaeology Department;

(b) whether for want of proper care, miscreants have taken away the teak wood door and window frames and are using it for playing cards for other unsocial activities in the night; and

(c) if so, whether the Government has any plans to shift either the Boinapally or Alwal Police Station to that building?

A-(a) Yes, Sir.

(b) A part of the building collapsed more than 10 years ago. No Night Watchman was provided, Therefore, the unsocial elements are misusing it.

(c) The Director, Archaeology and Museums proposes to construct a new building and to set up Ranga Reddy District Museum in the site, after demolishing the old dilapidated building, which is beyond repairs. So it is not possible to accommodate any Police Station in the said land.

## జీరో అవర్

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, రాజధానిలో గ్రామ పరిపాలనాధికారులు తమ న్యాయమైన కోర్కెల సాధనకు 10, 12 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు సమస్యను పరిష్కరించలేదు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా ఎస్.ఎస్.సి. చదివిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలనీ, జీతం 1250 రూపాయలు మాత్రమే ఇస్తున్నారనీ అలా కాకుండా పూర్తికాలం పనిచేస్తున్న దృష్ట్యా స్కేలును పెంచమని వీరు డిమాండ్ చేస్తున్నారు. వీటిని ప్రభుత్వం గతంలో అంగీకరించినా ఇంతవరకు అమలుచేయడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి వీరినీ పరిగణించి బదిలీలు వేయమని కోరుతున్నారు. గతంలో వీటిని అంగీకరించినప్పటికీ మొండి వైఖరి అవలంభించి ప్రభుత్వం వీటిని పరిష్కరించడం లేదు. వీరి కోర్కెల పరిష్కారానికై ప్రభుత్వం వెంటనే పూనుకొని చర్యలు గైకొనాలని రెవిన్యూ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డిగారు గ్రామ పరిపాలనాధికారుల సంగతి సభ దృష్టికి తెచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో ఏ ప్రభుత్వం పెంచని విధంగా వీరికి రూ. 1250/- ల జీతం పెంచి ఇవ్వడం జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్స్ మాస్ ట్రాన్స్‌ఫర్స్ చేయాలని కోరలేదు. అలాగే మేమూ చేయదలుచుకోలేదు. వీరికి కూడా అవకాశం ఇద్దామన్న ఉద్దేశ్యంతో, ఒక ప్రాంతమునుండి మరో ప్రాంతములో వారు ఒకవేళ పనిచేయదలుచుకొంటే ట్రాన్స్‌ఫర్ పెట్టాము. దీని విషయమై వారు కోర్టుకి వెళ్ళారు. కోర్టుకి వెళితే మొదటగా ఆ ట్రాన్స్‌ఫర్స్ ఉంటేనే మేము 1250 రూపాయలు చేస్తామని చెప్పి వేము తగ్గించడానికి ప్రయత్నం చేశాము. కోర్టు వారు రూ. 1250/- లు ఇవ్వమంటే ఇస్తున్నాము. వీరికి జీతం పెంచి సంవత్సరం కూడా కాలేదు. ప్రభుత్వంపై 18 కోట్ల రూపాయల అదనపు భారం పడుతున్నప్పటికీ, జీతాలు తక్కువగా ఉన్నాయన్న ఉద్దేశ్యంతో రూ. 1250/- లు చేయడం జరిగింది. ఇప్పుడు వీరు పే స్కేల్స్ ఇవ్వమని అంటున్నారు. వీరిని రెగ్యులర్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ క్రింద ట్రీట్ చేయమని నిరాహారదీక్ష చేయడమన్నది మంచి పద్ధతికాదని మీ ద్వారా వారికి తెలియ చేస్తున్నాను. మిగతా కోర్కెలను పరిశీలిస్తాము. వారిని మంచిగా పని చేయమనండి. అప్పుడే మిగతా విషయాలు ఆలోచించమనండని తెలియచేస్తున్నాను. నిరాహారదీక్ష చేయడం

ఎంతవరకు సమంజసంగా ఉంది? ప్రభుత్వం ఒక్కసారిగా 600 రూపాయలు ఎన్నడూ పెంచలేదు. వారి క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 18 కోట్ల రూపాయల ఆర్థికభారం పడ్డా మేము జీతాలు పెంచాము. ఇప్పుడు వెంటనే రెగ్యులరైజ్ చేయమనడం న్యాయమైనది
10·20 ఉ. కాదు. మేము వారితో మాట్లాడతాము. మాకు ఎటువంటి పట్టింపులు లేవు. వారిని పిలిపించి తప్పకుండా మాట్లాడతాము. న్యాయమైన కోర్కెలను తీర్చ డానికి మేము ఎప్పుడూ సిద్ధంగానే వున్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):- అధ్యక్షా, నిన్నటి రోజున రాష్ట్రంలోని రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రాష్ట్ర రాజధానిలో జరిగిన ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొన్న వేలాదిమంది తరపున ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమర్పిస్తున్న మెమొరాండంను తమకు చదివి వినిపించి, అందచేస్తానని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోగత 5, 6 మాసాలుగా రైతుల ఆత్మహత్యలు ఆందోళన కలిగించే విధంగా జరుగుతున్నాయి. నేటికి దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారు. ఇంకనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. చనిపోయిన వారంతా పేద రైతులు, కౌలుదారులే. రైతుల ఆత్మహత్యలు పత్తిరైతులతో ప్రారంభమైంది. కంది, మినుము, మామిడి, వేరుశెనగ, మొక్కజొన్న రైతులకు విస్తరిస్తున్నాయి. రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభానికి ఈ ఆత్మహత్యలు అద్దం పడుతున్నాయి.

ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణం తీర్చలేని అప్పులు పెరగడమే. సంస్థాగతమైన అప్పులు తగ్గిపోవడం వలన 3 శాతం నుండి 10 శాతంవరకు అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారు.

రాష్ట్ర – కేంద్ర ప్రభుత్వాలు అమలుజరుపుతున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో పడింది. సబ్సిడీల కోత కారణంగా వ్యవసాయ పెట్టుబడులు పెరగడం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గడంవలననూ ప్రత్యేకించి 1994–95 నుండి పత్తి ధరలు పెట్టుబడులకు అనుకూలంగా పెరగక పోవడం వలన అప్పులు పేరుకుపోయాయి. ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలను నిర్ణయించి తమ సంస్థల ద్వారా కొనుగోలు చేయడంలో విఫలమవుతున్నాయి. కల్తీ-విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించిన వారిపై ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు చేపట్టడం లేదు.

వర్షాభావంవల్లనూ, అకాల వర్షాలవల్లనూ విపరీతమైన చీడపీడల తాకిడికి గురై పత్తి, జొన్న, కందులు, మినుము, పొద్దుతిరుగుడు, మిర్చి, పొగాకు, సజ్జ, ఆముదం పంటలు బాగా నష్టపోయాయి. ఈ ఖరీఫ్‌లో వర్షాలు పడనందున 1107 మండలాలకు 872 మండలాలు తీవ్ర కరువుకు గురైనాయి. సాగుచేసిన విస్తీర్ణం 40 శాతం తగ్గగా, వేసిన పంటలో 50 శాతం దిగుబడి తగ్గిపోయింది. మంచినీరు, పశుగ్రాసం కొరత తీవ్రంగా

ఉంది. ప్రభుత్వం ప్రకటించిన అప్పులు, బకాయిల రీషెడ్యూల్స్, శిస్తుల రద్దు అమలుకు నోచుకోవడంలేదు. వాటాపోట్ల నిర్బంధ వసూళ్లు, బ్యాంకులలో తాకట్టు పెట్టిన బంగారం వేలం వేస్తామని బెదిరిస్తున్నారు.

సాగునీరు కల్పించే ఇరిగేషన్ ప్రాజెక్టులు దశాబ్దాలు గడిచినా అనుమతికి నోచుకోవడంలేదు. అనుమతి పొందిన ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయడంలేదు. చివరకు దెబ్బతిన్న షీడిముం, మైనరు ఇరిగేషన్ జలాశయాలు కూడా రిపేర్లకు నోచుకోవడంలేదు. మెట్ట ప్రాంతాలలో బావుల క్రింద సేద్యానికి విద్యుచ్ఛక్తి సరఫరా లోపం తీవ్రంగా ఉంది. ప్రభుత్వం ప్రకటించిన 9 గంటల విద్యుత్ సరఫరా కూడా అమలు కావడంలేదు. ఇప్పటికే అదనపు భారం మోస్తున్న రైతాంగంపై విద్యుత్ సంస్కరణలద్వారా మరల భారాన్ని వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన సహాయం కూడా రైతాంగానికి ఉపశమనంగా లేదు. ఆత్మహత్యలకు మూలకారణమైన సమస్యలు పరిష్కారం కాకపోవడంవల్ల ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుంది. వారిలో ఆత్మస్థైర్యం కలిగించడానికి వారి డిమాండ్లను వాస్తవ దృక్పథంతో పరిశీలించి యుద్ధప్రాతిపదికన అమలుచేయడానికి మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

డిమాండ్స్ వున్నాయండి. అవి కూడా చదువుతాను.

1. సన్న చిన్నకారు పేద రైతుల ప్రభుత్వ, ప్రయివేటు అప్పులు రద్దుపరచాలి. ప్రయివేటు వడ్డీ వ్యాపారాన్ని నియంత్రిస్తూ శాసనసభలో చట్టంచేయాలి. అక్రమ వడ్డీ వ్యాపారులపై చర్య తీసుకోవాలి.

2. వచ్చే సంవత్సరం సంస్థాగత అప్పులు (సహకార అప్పులు) సన్న, చిన్నకారు రైతులందరికీ ఇవ్వాలి. మొత్తం అప్పులలో 75 శాతం ఋణాలు పేద రైతులకివ్వాలి. "క్రెడిట్ కార్డులు" ప్రవేశపెట్టాలి.

3. విత్తనాలు, క్రిమిసంహారక మందులు మార్కెట్ కమిటీలద్వారా మాత్రమే సబ్సిడీ ధరలకు అందించాలి. కల్తీ మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అందుకు చట్టం తీసుకురావాలి.

4. కౌలుదారులను రికార్డులలో నమోదు చేసి, వారికి ఋణ సౌకర్యం కల్పించాలి.

5. విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించాలి. వ్యవసాయానికి రోజుకు 13 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

6. సమగ్ర పంటల భీమా పథకాన్ని అన్ని జిల్లాలలో, అన్ని పంటలకు వర్తింపజేయాలి.

7. అన్ని పంటలకు ముందే గిట్టుబాటు ధరలు నిర్ణయించి, ప్రభుత్వ ఏజన్సీల ద్వారా కొనుగోలు చేయాలి.

8. ప్రభుత్వ సహకార రంగంలోని చక్కెర, నూలు, నూనె మిల్లుల ప్రయివేటీకరణ విరమించుకోవాలి. వాటిని లాభాలబాటలో నిర్వహించాలి.

9. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి ఇస్తూ, అవి నిర్దిష్ట కాలంలో పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలి. పెట్టుతిన్న మీడియం మైనర్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి.

10. కరువు ప్రాంతాలకు అదనపు నిధులు కేటాయించాలి. మంచినీరు, పశువుల మేత సరఫరా చేయాలి. నిర్బంధంగా శిస్తులు, బకాయిలు, విద్యుత్‌ఛార్జీల వసూళ్ళు ఆపు చేయాలి. నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి.

11. పట్టాదారు పాసుపుస్తకాలు రైతులందరికీ తక్షణం ఇవ్వాలి. పాసు పుస్తకాలు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలి.

12. దేవాలయ భూములు పేదలకు కౌలుకు ఇవ్వాలి. ఇప్పటికే స్వాధీనంలోనున్న వారిని తొలగించరాదు. ఈ భూములకు కౌలుదారీ చట్టం వర్తింపచేయాలి.

13. అన్ని స్థాయిలలో సహాయ కార్యక్రమాల పర్యవేక్షణకు అఖిలపక్ష కమిటీలు వేయాలి.

అధ్యక్షా, ఒక చిన్న విషయం. ప్రభుత్వం అనుమతి తీసుకుని మేము ఈ ప్రదర్శనను నిర్వహించాము. అయితే రాష్ట్రం నలుమూలలనుండి ఈ ప్రదర్శనకొరకు రైతులు వస్తూ ఉంటే రంగారెడ్డి జిల్లాలో ఎస్.పి.గారు వారిని అడ్డుకోవడమే కాకుండా, విపరీతంగా హింసలకు గురిచేశారు. నక్సలైట్స్ అన్న పేరిట దాదాపు 1000 మంది రైతులను తరిమి కొట్టడం, చిందరవందర చేయడం వంటివి చేశారు. అంతేగాకుండా అనుమతి తీసుకోలే దంటూ బండబూతులు తిట్టడం జరిగింది. అనుమతి తీసుకున్నామనీ, జి.ఓ. వుందని తెలిపినప్పటికీ, ఒక ఎం.ఎల్.ఏగా ఎస్.పి.గారికి తెలిపినప్పటికీ సమస్యే లేదంటూ, ఇబ్రహీంపట్టణం వద్ద రైతులను నిరోధించడం జరిగింది.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, అనుమతి తీసుకున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ఇలా చేయడం సమంజసం కాదు. వాహనాలు అన్నీ....

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:- లారీను వాటిని ఆపారు.

మిస్టర్ స్పీకర్:– మీరు అలా మాట్లాడటం సరికాదు. రామయ్యగారూ జీరో అవర్ అయినప్పటికీ మెమొరాండం చదవడానికి అవకాశం యిచ్చాను. వారు నాకు మెమొరాండం యిచ్చారు.

(అంతరాయం)

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:– నిన్న మేము పర్మిషన్ తీసుకున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– పర్మిషను తీసుకున్నామంటున్నారు. పర్మిషను వున్నప్పుడు అలా ఎవరినీ ఆపేందుకు వీలు లేదు. మీరు ఆపారంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎప్పుడైనా సరే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఇలా అనుమతి తీసుకుని ప్రదర్శనలకు వచ్చే లారీలను, అందులోని ప్రజలను ఆపడం జరగదు. నిన్న జరిగింది అని చెపుతున్న సంఘటనను గూర్చి మేము తప్పకుండా తెలుసుకుంటాము. పర్మిషను వున్నప్పుడు అలా అడ్డుకోవడం జరగదు. అలా ఎవరినీ ఆపకూడదు. ఈ విషయమై నేను తప్పకుండా తెలుసుకుంటాను. చర్యలు తీసుకుంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయం. కాకతీయ యూనివర్శిటీకి సంబంధించినది. అక్కడ ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. తదితర కోర్సులలో 1997–98 సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్స్‌లో అవకతవకలు జరిగాయి. మెరిట్ స్టూడెంట్స్‌కు సీట్స్ యివ్వకుండా, మెరిట్‌లో రానివారికి పెద్ద మొత్తాలలో డబ్బులు యిచ్చేవారికి అడ్మిషన్స్ యిచ్చారు. 50 వేల రూపాయల నుండి లక్ష రూపాయలవరకు చెల్లించిన వారికి ఈ కోర్సులలో ప్రవేశం లభించింది. ఈ విషయమై అఖిల భారత విద్యార్థి పరిషత్తు ఆందోళనచేస్తే, వారిపై కేసులు పెట్టి జైళ్ళకు పంపుతున్నారు. ఈ కోర్సులో కాకతీయ యూనివర్శిటీలోనూ, దాని పరిధిలోని 12 కాలేజీలలోను వున్నాయి. అయితే మెరిట్‌తో సంబంధం లేకుండా వారు డబ్బున్న వారికి అడ్మిషన్స్‌ను యిస్తున్నారు. అటువంటి అవకతవకలకు పాల్పడుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో అక్రమాలకు పాల్పడి మెరిట్ విద్యార్థులకు సీట్లు రాకుండా చేసిన వారిపై సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయాలి. ఇల్లీగల్‌గా అడ్మిషన్స్ నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి. మెరిట్ లేకుండా అడ్మిషన్స్ పొందిన వారి అడ్మిషన్లను క్యాన్సిల్ చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. అలా చేసినప్పుడే తిరిగి ఎవరూ యిలాంటి అక్రమాలకు పాల్పడకుండా వుంటారు. అలాగే ఇప్పుడు జరిగిన అక్రమాలపై తగు వివరణ యివ్వవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. అఖిల భారత విద్యార్థి పరిషత్తు నాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, ఈ విషయమై ఉన్నతాధికారులచేత విచారణ జరిపించి తగు చర్య తీసుకుంటామని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– అధ్యక్షా, ఇది విమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయం. దీనికి సంబంధించిన

అనేక నిధులు దుర్వినియోగం చేయబడినట్లుగా ఆరోపణలు వున్నాయి. 1996 లో ఇది విచారణకు కూడా వచ్చింది. అయినా ప్రభుత్వం కేవలం ఒక వ్యక్తిని మాత్రమే సస్పెండు చేసింది. 153 జి.ఓ. ప్రకారం ఈ ఫండ్స్‌ను కోఆపరేటివ్ బ్యాంక్స్, యూనియన్
10.30 ఉ. బ్యాంక్స్‌లో జమచేయవలసి ఉంది. ఈ రూలు ప్రకారం 18.12.75 నుంచి అన్ని కార్పొరేషన్స్ కూడా కోపరేటివ్ బ్యాంక్స్‌లోనే డబ్బు డిపాజిట్ చేయాలనేది ఆనవాయితీగా వస్తోంది. ఆ విధంగా జారీచేయబడ్డ ఉత్తర్వులు ఆర్.సి.నెం. 75704/86/ ఎంజెడ్/ కమీషనర్ మరియు ఆర్.సి.ఎస్. వారి ప్రకారం 15.9.86 నుంచి కోపరేటివ్ సంస్థలు వారి డిపాజిట్లు కోపరేటివ్ బ్యాంకుల్లోనో, అర్బన్ బ్యాంకులలోను పెట్టవచ్చు. అది ఈ రోజు వరకు కంటిన్యూ అవుతుంది. 1996లో ఆర్యన్ కోపరేటివ్ ప్రయివేటు బ్యాంకులో ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఫండ్స్, ఫైల్డు వెల్‌ఫేర్‌కు సంబంధించిన ఫండ్స్ అన్నీకూడా ఈ ప్రయివేటు బ్యాంకులో జమచేయడం జరిగింది. వీటితో బాటు స్పెషల్ డెప్యూటీ కలక్టర్ ల్యాండ్ ఎక్విజిషన్, కార్యనిర్వహణాధికారి, పంచాయతీరాజ్, రంగారెడ్డిజిల్లా డిప్యూటీ చీఫ్ కార్యనిర్వహణాధికారి, జిల్లా పరిషత్తు సెక్రటరీ, హిందూ దేవాలయ సంస్థ, ఈ మొత్తం ఫండ్స్ అన్నీ సుమారు 15 కోట్ల రూపాయలు ఈ ఆర్యన్ కోపరేటివ్ బ్యాంక్‌లో ఎందుకు జమచేయవలసి వచ్చింది? ఈ విషయం 1996 లోనే విచారణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు? కేవలం ఒక వ్యక్తి మీదనే యాక్షన్ తీసుకొని మిగిలిన వ్యక్తుల మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు మీద మిగిలిన డైరెక్టర్స్ మీద ప్రభుత్వం ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. ప్రయివేటు కోపరేటివ్ బ్యాంకులో జమచేసి దానిద్వారా వ్యక్తిగత లాభం పొందినప్పుడు దాదాపు 15 కోట్ల రూపాయలు లాస్ అయిన నేపథ్యంలో ప్రభుత్వం దీనిమీద ఎంక్వైరీ వేయించి వాళ్లమీద యాక్షన్ తీసుకుంటారా? స్పష్టంగా సమాధానం కావాలి.

శ్రీమతి పి. అరుణ:- అధ్యక్షా, ఈ ఆర్యన్ కోపరేటివ్ బ్యాంకు మీద 1992-93 లోనే ఈ శాసనసభలో ఎల్.ఎ.క్యూ. రావడం జరిగింది. దానిమీద సమాధానం చెప్పడం జరిగింది. ఇది ప్రస్తుతం కోర్టులో ఉన్నది. ఈ విషయం తేలిన తరువాత గౌరవ సభ్యులకు తెలియచేస్తాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇది 6 సంవత్సరాలనుంచి కోర్టులో వుంది అని చెప్పి ప్రభుత్వం చేతులు దులిపివేసుకొంటే సరిపోతుందా? 15 కోట్ల రూపాయల డబ్బు ఒక ప్రయివేటు బ్యాంకులో పెట్టారు. ప్రభుత్వం దీనిమీద ఎందుకు ఎంక్వైరీ చేయించలేక పోతుంది? అవినీతి పెరిగిపోతుంటే ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేకపోతుంది?

శ్రీమతి పి. అరుణ:- అధ్యక్షా, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఇది సివిల్ కోర్టులో ఉన్నది, క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరిగింది. కోటి 80 లక్షల రూపాయలు డిపార్టుమెంటుకి సంబంధించిన డబ్బు ఉన్నది. కోర్టునుంచి డైరెక్షన్ రాగానే తప్పకుండా చర్య తీసుకుంటానని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ టి.డి. నాగారాజారెడ్డి (నల్లమడ):– అధ్యక్షా, నా నియోజకవర్గంలో గతంలో వర్షాలు వచ్చిన కారణంగా కె.హెచ్. రోడ్డు నల్లమడ, కె.హెచ్. రోడ్డు తుమ్మలగుంట పల్లి మధ్యలో రెండు బ్రిడ్జిలు కొట్టుకొనిపోయాయి. నల్లమడకు కదిరి దగ్గర పట్టణం. అక్కడనుంచే నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి ప్రజలందరూ తెచ్చుకోవాలి. కె.హెచ్. రోడ్డు నుంచి నల్లమడ పోయె మార్గమధ్యంలో పులగంపల్లి వద్ద పెద్ద బ్రిడ్జి కొట్టుకు పోయింది. దాదాపు 2 సంవత్సరాలు అయినది. ఎటువంటి మరమత్తు పనులు చేపట్టలేదు. పంచాయితీరాజ్ శాఖమాత్యులు దీనిని గుర్తించి కొత్త బ్రిడ్జిని నిర్మించి నా నియోజకవర్గ ప్రజలను ఆదుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. మా నియోజకవర్గంలో ఓ.డి.సి. మండలంలో లింగాలపల్లి చెరువు ఒకటి వున్నది. అది కొట్టుకుపోయి దాదాపు 5, 6 సంవత్సరాలు అయినది. దానికి నిధులు కేటాయించి అత్యవసరంగా పనులు చేప్పవలసిందిగా కోరుతున్నాను. ఆయకట్టుదారులు నిరాహారదీక్షలు చేస్తున్నారు. కట్టనిర్మాణానికి సరైన చర్యలు చేపట్టవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, వారు చెప్పిన విషయాలు పరిశీలించి వీలైనంత త్వరలో పనులు చేపడతామని గౌరవ సభ్యులకు తమరిద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సతీష్‌పవార్ (నిజామాబాద్):– అధ్యక్షా, 6 నెలల క్రితం ముఖ్యమంత్రిగారు నిజామాబాదు వచ్చినప్పుడు రెండు రిజర్వాయర్లకు శాంక్షన్ ఇచ్చారు. రెండు కోట్ల రూపాయలు హడ్కోనుంచి లోను శాంక్షన్ అయినది. దీనికి ఇ. అండ్ సి. వాళ్ళు టెండర్లు పిలవకుండానే పిల్చిన విధంగా చెబుతున్నాను. మంత్రిగారు ఎం.బి.సి. ద్వారా పని చేయిస్తామని చెప్పారు. ఇప్పటికీ చేయలేదు. మొన్న కౌన్సిల్ మీటింగ్‌లో మహిళలు అంతా వచ్చి మీటింగ్ ఆపు చేయడం జరిగింది. దీనిని తొందరగా స్టార్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, అధికారులతో మాట్లాడిన తరువాత 2, 3 సార్లు టెండర్లు పిలిచాము కాని ఎవరూ ముందుకు రాలేదు. ఆల్టర్‌నేటివ్‌గా డిపార్టు మెంటు కాని ఎం.బి.సి. ద్వారా కాని చేయాలని ఆలోచిస్తున్నాము. త్వరలోనే సమావేశము పెట్టి గౌరవ సభ్యుల సమస్యలను పరిశీలిస్తాము.

శ్రీ పి. బ్రాహ్మణయ్య (బందరు):– అధ్యక్షా, నా నియోజకవర్గం రాజంపేటలో పాప్యులేషన్ 50 వేల వరకు వుంది. 1951 తో శ్రీ గుత్తా వెంకటరామానాయుడు 12 గదులతో ఒక హైస్కూలు నిర్మించి.ఇచ్చారు. 1968లో ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ వచ్చిన తరువాత అదే హైస్కూలులో జూనియర్ కాలేజీ ఓపెన్ చేశారు. 1983 లో ఆర్ట్సు కాలేజీని అదే బిల్డింగ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. అదే స్థలంలో షిఫ్టు ప్రకారం హైస్కూలు, జూనియర్ కాలేజీ ఉంది. కాలేజీలో దాదాపు 2,500 మంది విద్యార్థులు చదువుతున్నారు. ముఖ్యమంత్రిగారు డిగ్రీ కాలేజీకి 10 లక్షల రూపాయలు ఎనౌన్స్ కూడ చేయడం

జరిగింది. స్థలం ఏర్పాటు చేసినా డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు లేక విద్యార్థులు రైలు రోకో రాస్తా రోకో చేసి చాలా ఇబ్బంది పెడుతున్నారు. రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాను. ఫండ్స్ వెంటనే విడుదల చేసి కాలేజీ ఓపెన్ చేయాలి. కాలేజీ లేక విద్యార్థులు సతమతమవుతున్నారు. కాలేజీ టౌన్‌కు దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. 300 మంది ఆడపిల్లలు రైల్వే ట్రాక్ దాటి వెళుతూవుంటే ఆకతాయి పిల్లలు చేసేటటువంటి అల్లర్లు భరించలేక ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు లక్షా 50 వేల రూపాయలు కార్పస్ ఫండ్ కట్టారు. రాజంపేట డివిజన్‌లో బాలికలకు జూనియర్ కళాశాల లేదు. కమిట్‌మెంట్ కూడా ఎక్కువ లేదు. టౌన్‌లో ఆడపిల్లల హైస్కూలు ఉన్నది. జూనియర్ కాలేజీలో 24 మంది లెక్చరర్సు ఉన్నారు అదనంగా వసతి కూడా ఉంది. కాబట్టి కొంతమందిని టెంపరరీగా తీసుకొని షిఫ్టుగ ఏర్పాటుచేసి ఆడపిల్లలకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.40 ఉ.

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవ సభ్యులు తెలియచేసిన విషయాలను పరిశీలించి తొందరగా తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. రామ్మోహన్ (గన్నవరం):- అధ్యక్షా, నా సమస్యకు మీరే పరిష్కారం చెప్పాలి. నేను గత నాలుగు సెషన్స్‌నుండి 304 నోటీసు ఇస్తున్నాను. అది అడ్మిట్ అవుతుందిగాని ఇంతవరకు డిస్కషన్‌కు రాలేదు. నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన మొట్టమొదటి రోజునుండి ఈ రోజువరకు హౌస్‌కు ఒక్క రోజైనా ఆబ్సెంట్ కాకుండా సభ ప్రారంభానికి పావుగంట ముందు వచ్చి అయిపోయేదాకా ఉంటున్నాను. అయితే ప్రొసీడింగ్స్ చూసి నేను బాధపడుతున్నాను. గత నెల 16వ తేదీన ప్రారంభమైన ఈ సభ ఈ రోజుకు నెల రోజులు సమావేశాలు పూర్తిచేసినప్పటికీ ఇంతవరకు ఒక్క 304 తప్పిస్తే మిగిలినవేవీ డిస్కషన్‌కు రాలేదు. ఇందుకొరకు అవసరమైతే ప్రత్యేకంగా ఈవెనింగ్ సెషన్ పెట్టాలని మీద్వారా కోరుతున్నాను. ఆక్వా బ్రీడ్ విషంలో, సేల్స్ టాక్స్ విషయంలో చిన్నచిన్న వ్యాపారస్థులు అనేక ఇబ్బందులకు గురవుతూ టాక్స్ కూడా వారు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ విషయం చర్చించడంకోసం 304 ఇచ్చాము. కనీసం ఈ సెషన్ అయ్యేలోపు ఆ 304 డిస్కషన్‌కు రావాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- సర్, గౌరవ సభ్యులు వ్యక్తంచేసిన బాధ చాలామంది సభ్యులనుండి మనం వింటున్నాము. 304 రావటంలేదని, హౌస్ టైమ్ వేస్ట్ అవుతుందని అంటున్నారు. Sir, we have already wasted thirteen hours and thirty nine minutes of the House time. By doing that we have squandered Rs. 41.95 lakhs of Tax Payers money. అంతకన్నా నేను చెప్పేది, చేసేది ఏమీ లేదు. This requires cooperation of the whole House. So, I can only appeal to the august House to kindly cooperate in running

the House and make the parliamentary functioning meaningful which will enhance our respect among the people of our country. శాసనసభ ఫండమెంటల్ డ్యూటీ శాసనాలు చేయడం· దానిని కూడా లేకుండా చేస్తే ఇక మీనింగే ఉండదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము నిజమైన ప్రజాస్వామ్యం ప్రజ్వరిల్లాలనే అభిప్రాయంతోనే మా పూర్తి సహకారాన్ని అందిస్తున్నాము, అది మీరు పుచ్చుకోవాలి కదా? కాల్ ఎటెన్షన్స్, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, ప్రైవేట్ మెంబర్ బిజినెస్, క్వశ్చన్ అవర్ కూడా మనం మర్చిపోతున్నాము· ఇది మాకు బాధ కలిగిస్తుంది· మీరు ఒక రీజన్‌కు స్టిక్ ఆన్ అయి ఉండండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరేకల్):- బడ్జెట్ సెషన్‌లో డిమాండ్స్ చర్చకు రాలేదు. కేవలం రెవిన్యూ డిమాండ్ మీద మాత్రమే కొంతసేపు చర్చ జరిగింది మిగిలినవన్నీ అంతే ఉన్నాయి· ప్రశ్నలు, 304 లు లేవు, ఏవీ లేవు· సభ మాత్రం జరుగుతున్నది· కాల్ ఎటెన్షన్స్ కూడా లేవు· దీన్నంతటినీ ఒక పక్షం మీదనే పెడితే బాగుండదు, తమరు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని నేను శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారికి మనవిచేస్తున్నాను· అవసరమైతే రెండు పూటలా పెట్టి దీనిని చర్చకు వచ్చేటట్లు చూడండి· వారి మీద కోపంతో అందరినీ నష్టపరిచే పని చేయకండి, రెండు పూటలా హౌస్ పెట్టండి·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, constitutionally, any Government of the day, which is in power is responsible to this House. Sir, our rules and Parliamentary Practices are designed in such way that they should make accountability a reality. Sir, from the first day onwards, one of the Senior Members from our side has also given notice under Rule 53. But same not materialise and you can see the same on everday's agenda. It came in the agenda but never got discussed. "అందరూ శ్రీవైష్ణవులే అయితేప్పటికీ బుట్టలో రొయ్యలు మాయమయ్యాయి·" ఆ పరిస్థితిలో మేము అందరం ఉన్నాము· I do not know whether it is Parliamentary or not?

శ్రీ పి· పురుషోత్తమరావు (సిరిపూర్):- రామ్మోహన్‌గారి 304 ఇష్యూ చాలా రోజులనుండి పెండింగులో ఉంది· హామీ ఇచ్చే విధంగా మీరు చెప్పండి, మీరు చెప్పకపోతే దీనికి క్లారిటీ రాదు·

Mr. Speaker:- I will get it posted tomorrow or day after tomorrow. Let us go to the next topic.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, ఛైర్ మీద సభ బయట చేసిన ఆరోపణల గురించి ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చి ఉన్నాము. దాని మీద నిర్ణయం తీసుకోవాలి. రామ్మోహన్‌గారు చెప్పింది కూడా హండ్రెడ్ పర్సెంట్ రైట్. బుట్టలు మాయం చేసేవారు ఇప్పుడు సభనుండి మాయం అయ్యారు. ఈ విషయంలో దృష్టికి సారించాలి

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– ఇన్ని రోజులనుండి నిజమైన, ఇంపార్టెంట్ చర్చలు రావటం లేదు. కనుక ఇకనుండైనా శాసనసభలో మంచి విషయాలమీద డిస్కస్ చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఈవెనింగ్ సెషన్ కూడా పెట్టండి. శాసనసభా నియమావళి మీద మొదటి రోజు తెచ్చిన ప్రతిపాదన ఇంతవరకు చర్చకు రాలేదు

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మీరు పెట్టినది మేమందరం పాటిస్తున్నాము. మా పార్టీ పరంగా మీరు చెప్పినట్లు మేము చేస్తున్నాము. ఒక విషయం చెప్పదలచాను. శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు, కాంగ్రెస్ వారు సభా సమయం వృథా కావడానికి కారణం మీరంటే మీరని అనుకుంటున్నారు, ఇద్దరి మధ్యలో మేము చస్తున్నాము. ఈ కారణంగా ప్రజా సమస్యలు, డిమాండ్స్ చర్చించలేకపోతున్నాము. కాబట్టి దీనికి తప్పు ఎవరిదో స్పీకర్‌గారే చెప్పాలి. మీరు, వారు మాట్లాడకుండా ఉంటే సభ సక్రమంగా నడవడానికి మేము పూర్తిగా సహకరిస్తాము.

శ్రీ మర్రెడ్డి రంగారెడ్డి:– అధ్యక్షా, హైదరాబాద్‌కు బోర్డర్‌లో సరూర్‌నగర్ చెరువు వున్నది. ఇది పూర్తిగా కబ్జాలకు గురవుతున్నది. వేలాదిమంది ఆ ప్రాంత ప్రజలు కాలుష్య కోరలలో చిక్కుకొని బాధపడుతున్న పరిస్థితి అక్కడ నెలకొని వుంది. ఈ మధ్య కాలంలో నేను ఈ విషయాన్ని పర్యాటక శాఖామంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి తెలియ చేయటం జరిగింది. వారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఈ ప్రాంతాన్ని పర్యాటక శాఖ చేపట్టి అక్కడ కాలుష్యం నిర్మూలించి దానిని పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. సంబంధిత పనులు చేపట్టాలని మీద్వారా పర్యాటక శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని సీతారాం:– అధ్యక్షా, మొన్న నేను, సి.ఎం.గారు సిటీ విజిట్‌లో అక్కడకు వెళ్లి చూడటం జరిగింది. ట్యాంక్‌బండ్ తరువాత పెద్ద ట్యాంక్ అక్కడే ఉంది. ప్రభుత్వం దీనిని యాక్షన్ ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ చేసింది. వాటర్ స్పోర్ట్స్, ఫ్లోరి కల్చర్, ల్యాండ్ స్కేప్ అక్కడ అభివృద్ధి చేయటానికి చర్యలు చేపట్టడం జరిగింది.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపురం):– ముఖ్యమంత్రిగారు ఉంటే సమాధానం చెప్ప టానికి బాగుండేది, అయినా ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఉన్నారు కాబట్టి వారు చెబుతారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మిస్తున్నది. ఆ ఇళ్లలో మంచినీటి సౌకర్యంగాని, విద్యుత్ సౌకర్యంగాని, రోడ్లుగాని లేవు. 20, 30 సంవత్సరాల క్రితం పక్కా గృహాలు కట్టిన చోట్ల ఇప్పుడు ముళ్ల చెట్లు పెరిగి విషపూరిత సర్పాలు తిరుగుతున్నాయి. వాటి

కాటుకు గురై ఇద్దరు, ముగ్గురు చనిపోయారు కూడా. పక్కా గృహాలు నిర్మించేటప్పుడే వాటికి కావలసిన వాటర్ ఫెసిలిటీ, ఎలక్ట్రిఫికేషన్, రోడ్డు మార్గాలు మున్నగున్నవాటికి ఎస్టిమేషన్స్ వేసి శాంక్షన్ ఇస్తే బాగుంటుంది. ఈ విషయం ఇంతకుముందు శాసనసభలో చర్చకు వచ్చింది. ఇళ్లతోపాటు ఎలక్ట్రిఫికేషన్, వాటర్ ఫెసిలిటీ కల్పించాలని ప్రజలందరూ కోరుతున్నారు. పట్టాలు ఇచ్చినప్పుడు అక్కడ బేస్‌మెంట్ వేస్తున్నారు. వాటర్ లేకుండా బేస్‌మెంట్ ఎట్లా వేస్తున్నారు? ప్రతి నియోజకవర్గంలోనూ, ప్రతి గ్రామంలోను ఇచ్చే పక్కా గృహాలకు కావలసిన సౌకర్యాలకు కూడా శాంక్షన్ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

10.50 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని 58 వేల మంది గ్రామ సేవకులు, కావలికారులకు సంబంధించిన సమస్య. 50 సంవత్సరాలనుండి పని చేస్తున్నా వీరు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇతర రాష్ట్రాలలో వీరికి వేతన స్కేళ్లను అమలుచేస్తున్నా మన రాష్ట్రంలో వీరికి నెలకు రూ. 700/- చొప్పున కన్‌సాలిడేటెడ్ వేతనము చెల్లిస్తున్నారు. ఈ విషయంగా వీరికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ.లు అమలు జరగని పరిస్థితి ఉంది. వీరిలో దళితులు వెనుకబడిన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి గతంలో ఆమోదించిన జీ.ఓ.లను అమలుజరపమని కోరుతూ సమర్పించిన పిటీషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను సభాపతిగారికి పంపించారు)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఘం ఇచ్చిన మెమోరాండం ఇది. ఇతర ప్రభుత్వ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతోపాటు వీరికి కూడా సర్వీస్ కండిషన్స్ అమలు చేయాలని, దళిత విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ మొత్తాలను పెంచాలని వీరు కోరుతున్నారు. అలాగే లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని కోరుతున్న వీరి పిటిషన్‌ను పిటీషన్ కమిటీ పరిశీలనార్థం తమకు పంపుతున్నాను.

(పిటీషన్‌ను సభాపతిగారికి పంపించారు)

శ్రీ ఆర్. గాంధి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామినేషన్ క్వశ్చన్ పేపర్లు తెలుగులోనే ఇవ్వడం వల్ల వారు పరీక్షలలో క్వాలిఫై కాలేకపోతున్నారు. లింగ్విస్టిక్ మైనారిటీస్ యాక్టు క్రింద చిత్తూరు జిల్లాలోని విద్యార్థులకు క్వశ్చన్ పేపర్లను తమిళంలో ఇవ్వాలని నిబంధనలున్నప్పటికీ తెలుగులోనే ఇస్తున్నారు. కాబట్టి వారికి క్వశ్చన్ పేపర్లు తమిళంలోనే ఇవ్వాలని కోరుతూ సమర్పించిన పిటీషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను సభాపతిగారికి పంపించారు)

Mr. Speaker:- All papers deemed to have been laid on the Table of the House and all reports deemed to have been presented to the House.

### సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 15th Annual Report of the Andhra Pradesh State Meat and Poultry Development Corporation Ltd., Hyderabad for the year 1991-92 as required under Sec. 19(4) of the Companies Act, 1956.

2. A copy of each of the 13th and 14th Annual Report of the Andhra Pradesh State Ware Housing Corporation Ltd., Hyderabad, for the years 1991-92 and 1992-93 respectively, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

3. A copy of the 6th Annual Report and Accounts of Andhra Pradesh Urban Development and Housing Corporation, Hyderabad for the year 1994-95, in compliance with Sec. 619-A(3) of the Companies Act, 1955.

### హైదరాబాద్, బాలానగర్, ఎచ్.ఎ.ఎల్. ఉద్యోగుల సహకార పరపతి సంఘంపై సభాసంఘం నివేదిక సమర్పణ

1. Report of the House Committee on H.A.L. Employees Co-operative Credit Society, Balanagar, Hyderabad.

### ప్రభుత్వ ప్రతిపాదనలు

### ప్రభుత్వ లెక్కల, అంచనాల మరియు ప్రభుత్వరంగ సంస్థల కమిటీల ఏర్పాటు గురించి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts, for the year 1998-99."

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and

Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members among its Members to be Members of the Committee on Estimates for the year 1998-99."

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 1998-99."

Mr. Speaker:- Motions moved.

## ప్రకటన

### ప్రభుత్వ లెక్కల, అంచనాల మరియు ప్రభుత్వరంగ సంస్థల కమిటీల ఎన్నికల గురించి

Mr. Speaker:- In accordance with the regulations made by me for the Conduct of Elections according to the principle of porportional representation by means of the single transferrable vote, I fix the following programme of dates for elections to the Committee on Public Accounts for the year 1998-99, Committee on Estimates for the year 1998-99 and Committee on Public Undertakings for the year 1998-99,

| | | |
|---|---|---|
| 1) | Last date of filing of Nominations. | .. 3.00 PM on 22.4.1998 (Wednesday) |
| 2) | Date of Scrutiny of Nominations. | .. 11.00 AM on 23.4.1998 (Thursday). |
| 3) | Last date for withdrawal of Candidatures. | .. 3.00 PM on 25.4.1998 (Saturday). |
| 4) | Date on which a poll shall, if necessary to held. | .. 9.00 AM to 2.00 PM on 28.4.1998 (Tuesday). |

## ప్రభుత్వ బిల్లు

### 1998, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛనుల చెల్లింపు, అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు

### (ప్రతిపాదించబడినది)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1998."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1998."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

Mr. Speaker:- Now Presentation of Demands for Excess Grants for 1986-86 and 1986-87.

1985-86, 1986-87 లకు అధిక గ్రాంట్లకొరకు అభ్యర్థన

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, with your permission, I beg to present the Demands for Excess Grants for 1985-86 and 1986-87. (Annexure).

**ANNEXURE**

| 1985-86 | Rs. |
|---|---|
| I. State Legislature | 1,47,380 |
| II. Governor and Council of Ministers | 10,14,576 |
| XVII. Pensions | 29,52,997 |
| XIX. Political and Other Pensions | 28,98,426 |
| XX. Education | 21,00,811 |
| XXI. Medical and Health Services | 2,80,545 |
| XXII. Housing | 34,81,906 |
| XXIII. Urban Development | 5,56,04,079 |
| XXX. Relief on Account of Natural Calamities | 7,66,81,457 |
| XXXV. Animal Husbandry | 57,56,554 |
| XXXIX. Loans for Forest | 33,000 |
| XLI. Industries | 5,17,649 |
| XLVII. Minor Port Development | 5,02,553 |
| XLVIII. Roads Development | 5,54,76,310 |
| Total | 20,74,48,243 |

## ANNEXURE

1986-87

| | | |
|---|---|---|
| II. | Governor and Council of Ministers | 12,24,169 |
| XIV. | Jails Administration | 3,08,548 |
| XVIII. | Pensions | 91,50,263 |
| XIX. | Political and Other Pensions | 3,86,020 |
| XXI. | Medical and Health Services | 2,68,846 |
| XXII. | Housing | 8,54,623 |
| | Debt. Servicing | 33,76,48,655 |
| XXIII. | Urban Development | 2,46,81,113 |
| XXVII. | Social Welfare | 2,15,67,816 |
| XXX. | Relief on Account of Natural Calamities | 4,00,00,000 |
| XLI. | Industries | 2,01,740 |
| XLII. | Village and Small Industries | 13,98,678 |
| XLIII. | Mines and Minerals | 2,49,99,956 |
| XLIV. | Multipurpose River Projects | 32,45,859 |
| XLVI. | Power Development | 1,16,787 |
| XLVII. | Minor Port Development | 13,71,441 |
| XLVIII. | Roads Development | 59,22,776 |
| | Total | 47,33,47,290 |

Mr. Speaker:- Today we are able to finish of the business upto this point of time, 15 minutes ahead of your original schedule.

Sri P. Ashok Gajapathi Redy:- Sir, if all of us work peacefully and in a cooperative manner, we will always finish of the busiess ahead of its schedule.

Mr. Speaker:- Now, then House is the adjourned for Tea-Break for 15 minutes.

(The House then adjourned at 10.57 a.m. for Tea-Break for 15 minutes)

(The House re-assembled at 11.19 a.m. with Smt. K. Prathibha Bharathi in the Chair)

1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

గ్రాంట్లకొరకు అభ్యర్థన - ఎనిమిదవ రోజు

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. | III | - వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XI | - సర్వేలు, గణాంకాలు |
| అభ్యర్థన నెం. | V | - రెవిన్యూ మరియు జిల్లా పాలన |
| అభ్యర్థన నెం. | I | - స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం. | XXIII | - సహాయం పునరావాసం |
| అభ్యర్థన నెం. | XXIX | - ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం. | XXX | - దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | II | - అబ్కారీ శాఖ నిర్వహణ |

(ఆమోదించబడినది)

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, with regard to the Demands of group (A) four Members have participated. In regard to Demand No. 46 survey statistics.

11.20 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:- ఆ రోజు డిమాండ్స్ మీద మాట్లాడడం ఇంకా పూర్తి కాలేదు. మిగిలిన ఇద్దరు, ముగ్గురికి మాట్లాడే అవకాశం ఒక పావుగంట అయినా ఇవ్వండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- మాట్లాడారు కదండీ. ఇంకా కంటిన్యూషన్ అంటే ఎలా? ఈజ్ నాట్ ది క్వశ్చన్ ఆఫ్ పావుగంట.

ఛైర్‌పర్సన్:- సుబ్బరాజుగారు వినండి. గాదె వెంకటరెడ్డిగారు, పుల్లయ్యగారు, నర్సింహారెడ్డిగారు, బద్దం బాల్‌రెడ్డిగారు, రామచంద్రారావుగారు కూడా డిమాండ్సుపై మాట్లాడడం జరిగింది. పార్టీపరంగా అందరూ డిస్కస్ చేయడం జరిగింది. వైండింగ్ ఆఫ్ అయిపోయిందనుకుంటాను.

Sri P. Ashok Gajapathi Raju:- The whole discussion is over and only reply has to be given. We want to reply to the debate and then we want to take up voting of Demands and cut-motions. Then, we can go for other Demands.

శ్రీ కె. సుబ్బరాజు:- ఒక్కరు లేదా ఇద్దరు మాట్లాడడానికి అంతగా ప్రాబ్లమ్ ఏమీ ఉండదు.

ఛైర్‌పర్సన్:- ఇంకా చాలా డిమాండ్స్ ఉన్నాయండి. మీరు దీని గురించి ఏమైనా చెప్పదలచుకున్నారా?

Sri P. Ashok Gajapathi Raju:- The basic point on which every one is talking about is the old arrears.

శ్రీ కె. సుబ్బరాజు:- మిగిలిన వారు కొంతమంది మాట్లాడలేదు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఎన్ని రోజులనుంచో డిస్కషన్ నడుస్తూ ఉంది. ఇంకా సమయం కేటాయించాలంటే ఎలా?

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, కొంతమంది ఒకటే సబ్జక్టు మీద మాట్లాడారు.

ఛైర్‌పర్సన్:- వారు ఆరోజే మాట్లాడవలసి ఉంది. వారు మాట్లాడలేదంటే ఏమీ చేయలేము.

శ్రీ కె. సుబ్బరాజు:- 10, 15 నిమిషాలలో అయిపోతుంది. అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- మేడమ్ డిమాండ్స్‌కు 18 రోజులు ఇస్తారు. మనకు ఇంకా ఎన్ని రోజులున్నాయి? ఇలా అయితే డిస్కషన్ ఎప్పటికి పూర్తి అవుతుంది?

ఛైర్‌పర్సన్:- సుబ్బరాజుగారు వినండి. మనం 15 నిమిషాలు అనుకుంటే ఇంకా ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తుంది. మీరు కూడా మాట్లాడారు. చాలామంది సభ్యులు అన్ని విషయాల గురించి చాలావరకు కవర్ చేశారు; ఆఖరికి కరణం రామచంద్ర రావుగారు మాట్లాడిన తరువాత మినిస్టర్స్ రెప్లై ఇవ్వాలని అనుకున్నాము. కాని ఇంకా స్పీచెస్ ఇస్తూపోతే ఎలా? ఇంకా చాలా డిమాండ్స్ ఉన్నాయి. మిగిలిన డిమాండ్స్‌పై మాట్లాడవచ్చు.

శ్రీ కె. సుబ్బరాజు:- అన్నీ డిమాండ్స్ మీద టచ్ చేయలేదు. ఈ సమయానికికల్లా అయిపోయేది.

ఛైర్‌పర్సన్:- టచ్ చేసి ఉంటే బాగుండేది. 8 డిమాండ్స్‌పై డిస్కస్ చేయాలని అనుకున్నప్పుడు, అన్నీ టచ్ చేసి ఉంటే బాగుండేది.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, every one is interested in the huge arrears. These arrears are not of recent origin. If you go into year-wise break-up....

(Interruptions)

ఛైర్‌పర్సన్:- క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను. ప్లీజ్ కోపరేట్ చేయండి.

Sri P. Ashok Gajapathi Raju:- 1982-83 was 40.1%, 1983-84 was 44.0%, 1984-85 was 27.20%, 1985-86 was 29.50%, 1986-87 was 49.23%, 1987-88 was 50.97%, 1989-90 was 50.52% 1990-91 was 39.59%, 1991-92 was 57.02%. Probably, 1992-93 was the highest with 107.13%. 1993-94 was again 79.53%. It has come down during 1994-95. That year it was 53.06%. 1995-96 was 63.12%. We have to understand or apply our minds. During 1996-97 it has come down to 15.75%. This Government is not adding to the arrears list. We are trying to bring down the arrears. We are working on it. There is a question why there is a fall in C.S.T. revenue. బద్దం బాల్‌రెడ్డిగారు ఓల్డ్ ఏరియర్స్ పైన కాన్‌సన్‌ట్రేషన్ చేయమన్నారు. మేము కాన్‌సన్‌ట్రేషన్ చేస్తాము. The fall in C.S.T. is because of reduction in inter-State trade. If inter-State trade increases it goes up because it is C.S.T. They mentioned that entertainment tax has to devolve on the local bodies. Yes. If it is not done anywhere and if any specific incident is brought to our notice we can do it. We are trying our level best to streamline the check-posts. They also mentioned that Professional Tax is excessive. If they compared with the Professional Tax in other States we are not much more than them. Mr. Baddam Bal Reddy said that dishonesty is very high. We are concentrating on that. We are trying to evolve systems to bring down dishonesty. We are trying to harness Information Technology so that dishonesty can be reduced. నేను తమరిద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. దయచేసి These are the issues that the four Hon'ble Members have raised and I request them to withdraw their cut-motions and pass the Demands.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేడమ్ స్పీకర్, ఒక క్లారిఫికేషన్.

ఛైర్‌పర్సన్:- మినిస్టర్గారు రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేడమ్ స్పీకర్, అంబర్‌పేట వద్ద ఉన్న చెక్‌పోస్ట్ దగ్గర, లారీలకొరకు కేటాయించిన స్థలంవద్ద రోడ్ జామ్ అవుతుంది. అది మీ నోటీసుకు ఎందుకు రావడం లేదో మరి. రోడ్డు జామ్ అవడంవల్ల అక్కడ కొన్ని యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. మంత్రిగారు దాని గురించి చెబుతారా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- రోడ్డు ఇబ్బంది ఉందని గ్రహించి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టు ప్రక్కనే రోడ్లు వేయడం జరుగుతుంది. ఇది ఫేజ్డ్ మ్యానర్‌లో చేసుకుంటూ వస్తున్నాము. At that place there is a little problem. It is being streamlined.

చైర్‌పర్సన్:- సుబ్బరాజుగారు కమర్షియల్ టాక్స్ గురించి అడుగుతారా?

శ్రీ కె. సుబ్బరాజు:- మేడమ్ స్పీకర్, కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి మన రాష్ట్రానికి మరియు ఇతర రాష్ట్రాలలో వ్యత్యాసం ఉన్న కారణంగా మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఇతర రాష్ట్రాలకు వెళుతుంది. దీనిలో ప్రధానంగా విద్యుత్ పరికరాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 16 శాతం ఉంటే మిగిలిన రాష్ట్రాలలో 4 లేక 6 శాతం మాత్రమే ఉంది. అలాగే ఢిల్లీలో 12 శాతం ఉంటే దానిని ప్రభుత్వం 6 శాతానికి తగ్గించింది. అందువల్ల అక్కడ ఆదాయం పెరిగే అవకాశం వచ్చింది. ఎక్కువ మంది టాక్సు చెల్లించేవారుగా నమోదు అవటంవల్ల ఆదాయం ఎక్కువ వచ్చింది. టాక్సును సులభతరం చేయడం ద్వారా ఎక్కువ మంది దగ్గర నుండి టాక్సు వసూలుచేసే అవకాశం ఉంటుంది. అందువల్ల దీని గురించి ఏమైనా ప్రయత్నాలు చేస్తారా? రాజా చెల్లయ్య కమిటీ ఇచ్చిన సిఫారసుల మేరకు మాక్జిమమ్ 6 శాతం అని అన్నారు. కాని 6 శాతం కాకుండా 16 శాతం ఉంచడమే కాకుండా వ్యాట్‌లాంటివి ఇంపోజ్ చేయడం జరిగింది. అందువల్ల వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనతో ఉన్న విషయం ఇటీవల జరిగిన ఎన్నికలలో కూడా కనపడింది. రియాలిటీస్‌ను దృష్టిలో పెట్టుకొని సులభతరం చేయాలని కోరుతున్నాను.

విజయవాడలో నగరంలో విద్యాధరపురంలో ఉన్న చెక్‌పోస్టును తరలించాలని, 3, 4 సంవత్సరాలనుంచి యాజిటేషన్స్ జరుగుతున్నాయి. వాటి గురించి పరిశీలిస్తున్నామని చెప్పారు. కాని మూడు సంవత్సరాలనుంచి ఏమీ చర్యతీసుకోలేదు. అక్కడ యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిస్థితిని తొలగించడానికి, విద్యాధరపురం చెక్‌పోస్టును తరలించడానికి చర్యలు తీసుకుంటారా? అట్లాగే ఇక్కడ తయారుచేసేటటువంటి
11.30 ఉ. ఐటమ్స్‌కు సంబంధించి పాండిచ్చేరి వంటి ఇతర రాష్ట్రాలలో టాక్స్ చాలా తక్కువగా ఉన్న పరిస్థితి ఉంది. పేద వర్గాలవారు ఉపయోగించే రిక్షా టైర్స్‌పై మన రాష్ట్రంలో 10 శాతం పన్ను వుంటే మిగతాచోట్ల 4 శాతం ఉంది. అందువల్ల పేదవాళ్ల గురించి మాట్లాడే మీరు దయచేసి రిక్షా టైర్ల మీద వేసే పన్నును సవరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ఎలక్ట్రికల్ గూడ్స్‌పై హెచ్చు పన్ను ఉందని అన్నారు. విభిన్న రాష్ట్రాలలో విభిన్నమైన టాక్స్ స్ట్రక్చర్స్ ఉన్నాయి. He might be correct and I will get it examined. He has suggested four rates. The Hon'ble Member has said a particular thing and that is incorrect. He has suggested that the whole taxation

system be modernised and moved towards value added structure. He has talked of Pondichery, which is a Union Territory. Union Territories have no obligation to financial plan and therefore, their way of looking at things is different and their tax avenues in our country are less. Most of the State Governments have been requesrting Government of India to convene meeting for a very long time. The State Governments have been requesting them they must not have this type of tax structure. I hope the Government of India will address itself to the problem. About the Vijayawada check-post we will have a look at it. I request the Hon'ble Members to pass the Demands.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, విజయవాడ రహదారి మీద పెద్ద అంబర్‌పేట్ నా నియోజకవర్గంలోకి వస్తుంది. అక్కడ ట్రక్ పార్కింగ్ కోసం దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయల ఖర్చుతో 10 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. అయితే ఈనాడు సంఘ విద్రోహ శక్తులు ట్రక్ పార్కింగ్ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందు వల్ల చెక్‌పోస్టును అక్కడికి మారిస్తే బాగుంటుంది. ఇప్పుడు వున్న చెక్‌పోస్టువల్ల నాలుగు, నాలుగు గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నది. అందువల్ల దీనిని నివారించడానికి చెక్‌పోస్ట్‌ను ట్రక్ పార్కింగ్ దగ్గరకు మారిస్తే బాగుంటుంది. దానివల్ల రెండు విధాలుగా కూడా ప్రయోజనం వుంటుంది, ఎందుకంటే లారీలన్నీ అక్కడే ఉంటాయి. ఇకపోతే ఇప్పుడు వున్న చెక్ పోస్ట్‌కు కొన్ని అడ్డదారులు వున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి, అనాజ్‌పూర్‌నుండి ఒక అడ్డదారి పోతోంది. అందువల్ల మంత్రిగారు చొరవ తీసుకొని ట్రక్‌పార్కింగ్ దగ్గర చెక్‌పోస్ట్‌ను పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, చెక్‌పోస్టులు సరిగా పని చేయడం లేదు. అక్కడి సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు. ఏదైతే టాక్స్ వసూలు చేయాలో ఆ టాక్స్‌ను వసూలుచేసే పరిస్థితి లేదు. దొంగ వే బిల్స్ సబ్మిట్ చేస్తున్నారు. ఎ.సి.టి.ఓ.లు సరిగా పని చేయడం లేదు. అందువల్ల సి.టి.ఓ., డి.సి.టి.ఓ. వంటి పై అధికారులను అక్కడ పెట్టాలి. ఈ విషయాన్ని గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పై అధికారులను అక్కడ ఎందుకు నియమించలేకపోతున్నారు? అక్కడ దొంగ సరుకు రవాణా చేయడానికి మీరు అనుమతిస్తున్నట్లు కనిపిస్తోంది. దానిని నివారించాలంటే డి.సి.టి.ఓ. గాని లేక సి.టి.ఓ. పరిధిలోగాని చెక్‌పోస్టులు వుండాలని కోరుతున్నాను. ఇక రెండవ విషయం ఏమిటంటే డబుల్ రొట్టెను (బ్రెడ్) పేద ప్రజలు తింటారు. దానిమీద ఇతర రాష్ట్రాలలో టాక్స్ లేదు. అందువల్ల డబుల్ రొట్టెను కమర్షియల్ టాక్స్ నుంచి మినహాయించాలి. దీనిపై ప్రభుత్వం నిర్ణయం ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ట్రక్ పార్కింగ్ గురించి రంగారెడ్డిగారు అడిగారు. The Commercial Taxes Department is not directly concerned with it. However, we will check it up with the concerned and they will look into it. చెక్‌పోస్ట్ అక్కడ ఉంటే మంచిదని వారు సలహా

ఇచ్చారు. అది పరిశీలించడం జరుగుతుంది. ఇక బద్దం బాల్‌రెడ్డిగారు పనిచేయడం లేదు అది వాస్తవదూరం. చాలా చెక్‌పోస్టులు కంప్యూటర్లైజ్ అయి వుండి ఇన్‌ఫర్మేషన్‌ను కాప్యూటర్ చేస్తున్నాయి. In fact, some of the assessing officers, before the assesee files the returns are getting the details under a particular registration number. అన్ని చోట్లా ఫ్రాడ్ జరగడంలేదని నేను అనడం లేదు. ఫ్రాడ్ జరిగినట్లు మా దృష్టికి వస్తే మాత్రం ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇకపోతే డబుల్‌రోటీని టాక్స్‌నుంచి మినహాయించాలని వారు చెప్పడం జరిగింది. I do not know whether it is taxable or not. I will find out and we will apply our minds to this. What he was saying was that D.C.T.Os were honest and that A.C.T.Os were dishonest. It is over-simplification of the problem. సమాజంలో డిజానెస్టీ, ఆనెస్టీ ఉంది. ఎంత డిజానెస్టీ వుందో అంత ఆనెస్టీ ఉంది. ఇక్కడి ఆఫీసర్స్, సిబ్బంది మన సమాజంనుంచే వస్తారు కనక వారిలోనూ మంచి చెడ్డలు ఉన్నాయి. అయితే మేము మంచిని ప్రోత్సహిస్తున్నాం, చెడును తొలగించడానికి ప్రయత్నిస్తున్నాం. I request the Hon'ble Members to withdraw the relevant cut-motions and pass the Demands.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– బోగస్ వే బిల్స్ పోతున్నాయి. చెక్ పోస్టులలో వాటిని అరికట్టడం లేదు, దానివల్ల ప్రభుత్వానికి నష్టం వస్తోంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– బోగస్ వే బిల్స్‌ను అరికట్టడానికి వే బిల్స్‌ను ప్రింట్ చేస్తున్నాం. నేను 1985 లో కమర్షియల్ టాక్స్ మినిస్టర్‌గా వున్నప్పుడు వికారాబాద్‌లో బిల్స్ ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటుచేయించడం జరిగింది. It is working as a surplus machine. We see that the bogus weigh bills are stamped out. I request the Hon'ble Members to withdrw their cut-motions. For Demand Numbers 8 and 46 - Survey and Statistics there are no cut-motions. I am thankful for them for encouraging our effort in Survey and Statistics and request them to pass Demand No. 41.

11.40 ఉ. శ్రీ టి.దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, రెవిన్యూ డిమాండ్‌పైన చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వారు అనేక సూచనలు చేశారు. కొంతమంది ప్రజా సమస్యలపైన యంత్రాంగపు తీరుపై కొన్ని విమర్శలు చేశారు. మీ అందరికీ తెలుసు, రెవిన్యూ శాఖ ప్రజలతో చాలా సన్నిహితంగా వుండే శాఖ. గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయివరకు కూడా అంచెలంచెలుగా వున్న శాఖ రెవిన్యూ శాఖ. అయితే ఈ శాఖకు సంబంధించినంతవరకూ అనేక సమస్యలు కూడా ఉన్నాయి, అనేక సమస్యలపై ప్రజలు ఈ శాఖ దగ్గరకు వస్తుంటారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా పరిపాలనలో వస్తున్న అనేక మార్పులలో ప్రభుత్వపరంగా ఏదైనా ఒక కార్యక్రమం చేపట్టినప్పుడు – ఆ

కార్యక్రమం ఏ శాఖ పరిధిలోకి రానప్పుడు, సహజంగా ఆ కార్యక్రమాన్ని రెవిన్యూ శాఖకు అప్పగించడం ఒక సాంప్రదాయంగా వస్తున్న విషయం. మనందరం చూశాం, ఈ శాఖకు స్పెసిఫిక్‌గా కొన్ని బాధ్యతలు వుండడమే కాకుండా అనేక సందర్భాలలో ఈ శాఖ ఇతర బాధ్యతల్ని కూడా నిర్వహిస్తుంటుంది. అదేవిధంగా గ్రామ స్థాయినుంచి ప్రజలతో సంబంధాలు ఉండడం మూలంగా ప్రజలుకూడా అనేక సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారుల వద్దకు రావడం, ఆ అధికారులు సాధ్యమైనంతవరకూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. అయితే అక్కడక్కడా ప్రజలకు కొన్ని ఇబ్బందులు కూడా వచ్చాయని గౌరవ సభ్యులు చెప్పిన దానిని నేను అంగీకరిస్తున్నాను. రెవిన్యూ శాఖలో అసలు సమస్యలే లేవు, అన్ని సమస్యలూ పరిష్కరించబడ్డాయని నేను చెప్పడం లేదు. చాలా సమస్యలు వున్నాయి. వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలి. మీకు తెలుసు, రెవిన్యూ శాఖకు, సంబంధించి 138 చట్టాలు ఉన్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ఏ శాఖలోనూ చట్టాలు లేవు. అనేక చట్టాలతో కూడుకొన్న ఈ శాఖలో, అనేక సమస్యలు వున్న ఈ శాఖలో సహజంగానే కొన్ని ఇబ్బందులు కూడా వస్తుంటాయి కాబట్టి ఈ చట్టాలను సరళతరం చేయాలనీ, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, అన్నింటికంటే ఎక్కువగా ప్రజలకు ఈ శాఖే జవాబుదారీ కాబట్టి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్న విషయం మీరు చూస్తున్నారు. దీనిలో అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ తీసుకువస్తున్నాం, అదేవిధంగా అధికార వికేంద్రీకరణను తీసుకువస్తున్నాం, చాలావరకు చేశాం కూడా. ఈ విధంగా అనేక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మా ప్రభుత్వం వచ్చాక గత రెండు సంవత్సరాల కాలంలో 1 లక్షా 12 వేల 605 ఎకరాల భూమిని 71,925 మంది పేద లబ్ధిదారుల్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. అదేవిధంగా 8,346 ఎకరాల ప్రభుత్వ భూమిని 2,64,460 మంది లబ్ధిదారులకు హౌజ్ సైట్స్ పట్టాలు ఇచ్చాం. ఈ సంవత్సరం అంటే 1996-98 లో 9,805 ఎకరాల ప్రభుత్వ భూమిని 6,206 మంది బెనిఫిషరీస్‌కు ఇళ్ళ పట్టాల క్రింద పంచిపెట్టడం జరిగింది. అదేవిధంగా రికార్డ్ ఆఫ్ రైట్స్ చేశాం, పాసు పుస్తకాల పంపిణీ అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నది. అయినా సరే అక్కడక్కడా రైతాంగానికి పాసు పుస్తకాలు ఇంకా అందలేదనే విమర్శ ప్రతి జిల్లా నుంచీ వస్తున్నది. గత సంవత్సరం కాలంనుంచీ ప్రత్యేకంగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని 89 లక్షల 1 వేయి 911 పాసు పుస్తకాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 85 లక్షల మందికి ఇంతవరకూ టైటిల్ డీడ్స్ కూడా ఇచ్చామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గత సంవత్సర కాలంనుంచీ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి ఇవన్నీ ఇవ్వడం జరుగుతోందని తెలియచేస్తున్నాను. అదేవిధంగా ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ల విషయానికి వస్తే పెన్షన్ మొత్తాన్ని పెంచాలని గౌరవ సభ్యులు అడిగారు. స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా వున్న పెండెన్సీని క్లియర్ చేసు కొంటూ రావడం జరిగిందని కూడా మనవిచేస్తున్నాను. ఇక మా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలవద్దకు పాలన కార్యక్రమాన్ని చేపట్టాం. అయితే ఆ సందర్భంలో ఆర్థికపరమైన భారం పడని సమస్యలు 44 శాతం రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు

సంబంధించినవే రావడం జరిగింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయంగా మేము పరిగణించాం. ముఖ్యంగా నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు సంబంధించిన ప్రజల సమస్యలే ఈ సదస్సులలో ప్రభుత్వ దృష్టికి వచ్చాయని మీద్వారా తెలియచేస్తున్నాను. మన అనుభవాన్నిబట్టి తెలుస్తున్నది ఏమిటంటే డబ్బు వున్నవారు, పలుకుబడి వున్నవారు ఏదో రకంగా వారి సమస్యల్ని పరిష్కరించుకొంటున్నారు. ఈ వ్యవస్థ ఆ విధంగా ఉంది. కాని నిరుపేదలు, నిరక్షరాస్యులు వారి సమస్యల్ని పరిష్కరించుకోలేని పరిస్థితి ఉంది. వారికి సంబంధించిన అనేక సమస్యలపై మనకు అప్లికేషన్స్ వస్తుంటాయి. మంత్రులుగాని, శాసన సభ్యులుగాని, ఎం.పి.లు గాని గ్రామసీమలకు వెళ్ళినప్పుడు వారికి ప్రతివారూ ఏదో సమస్యపై అప్లికేషన్స్ ఇస్తూనే వుంటారు. ఈ రకంగా అనేక సమస్యలు పరిష్కారం కాకుండా వుండడం ఆందోళన కలిగించే విషయం. అందువల్ల వారి సమస్యలకు ఏదోరకంగా పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలన్న ఉద్దేశంతో ముఖ్యంగా రెవిన్యూకు సంబంధించిన సమస్యల్ని పరిష్కారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాపితంగా ఈ ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. దేశంలో ఎక్కడా జరగని విధంగా మన రాష్ట్రంలో రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. 28,938 రెవిన్యూ గ్రామాలకు అధికార యంత్రాంగం వెళ్ళి ప్రజల సమస్యల్ని తెలుసుకొని వాటిని పరిష్కరించే మొట్టమొదటి ప్రయత్నం ఈ ప్రభుత్వమే చేసింది. ఆ రకంగా అధికారులు గ్రామాలకు వెళ్ళి సమస్యల్ని పరిష్కరించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇకపోతే అన్ రిజిష్టర్డ్ సేల్‌డీడ్స్ విషయానికి వస్తే 15,780 అన్‌రిజిష్టర్డ్ సేల్ డీడ్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. సదస్సులలో వచ్చిన మ్యుటేషన్ కేసులలో 47,419 కేసులను పరిష్కరించడం జరిగింది. 6,140 ఎకరాల వ్యవసాయ భూమిని రెవిన్యూ సదస్సుల సందర్భంలో పేదలకు ఎస్సైన్ చేయడం జరిగింది. అదేవిధంగా గతంలో పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వకుండా మిగిలిపోయిన వారికి 1,35,498 మందికి పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. మీకు తెలుసు, ఈనాడు ప్రతి ఒక్క విషయానికి కాస్ట్ సర్టిఫికేట్ ఎంతో అవసరం. అందువల్ల ప్రజలంతా కాస్ట్ సర్టిఫికేట్లకోసం రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటారు. అందువల్ల ఒకేసారి పర్మినెంట్ కాస్ట్ సర్టిఫికేట్స్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాం. ఇంటిగ్రేటెడ్ కాస్ట్ సర్టిఫికేట్స్‌ను రెవిన్యూ సదస్సుల సందర్భంగా 43,140 మందికి ఇవ్వడం జరిగిందని మీద్వారా తెలియచేస్తున్నాను. అదేవిధంగా 7,998 మందికి విడో పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది, అదేవిధంగా 81 వేల మందికి విడో పెన్షన్లను మంజూరు చేయడం జరిగింది. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలంతా ఈ సదస్సులను ఆహ్వానించారు. వారు ఈ విధమైన సదస్సులు జరగాలని కోరుకొంటున్నారు. ఈ సదస్సులు జరిగిన తరువాత మేము ఉన్నతాధికారులతో కంటిన్యూస్‌గా మీటింగ్స్ పెట్టాం. ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా రెవిన్యూ సదస్సుల్ని ఏర్పాటుచేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమౌతాయి, ఈ సదస్సులు పేద ప్రజానీకానికి ఉపయోపడతాయన్న ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా రెవిన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. ఇక విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ విషయం గౌరవ సభ్యులు పేర్కొన్నారు. వారు హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారని కూడా చెప్పారు. రాష్ట్రంలో 14,802 మంది వి.ఎ.ఓ.లు వుంటే గత ప్రభుత్వం వున్నప్పుడు

కేవలం 50 రూపాయలు, 100 రూపాయల చొప్పున గౌరవ వేతనాన్ని పెంచారు తప్పితే మేము ఇప్పుడు పెంచినంతగా పెంచలేదు. మేము ఇప్పుడు 1250 రూపాయల చొప్పున గౌరవ వేతనాన్ని ఇస్తున్నామని మనవిచేస్తున్నాను. గతంలో 600 రూపాయలు వున్నదానిని ప్రభుత్వంపై అదనంగా 18 కోట్ల రూపాయలమేరకు భారంపడినప్పటికీ గౌరవ వేతనాన్ని 1250 రూపాయలకు పెంచడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక గౌరవ సభ్యులు మిగతా సమస్యల్ని కూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. వాటిని ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే మరో విషయం ఏమిటంటే ట్రైబల్-ఏరియాలలో ట్రైబల్స్‌ను మాత్రమే వి.ఎ.ఓ.లుగా నియమించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఆ పద్ధతిలోనే నియామకాలు జరుగుతాయి. గిరిజన ప్రాంతాలలో గిరిజనులనే వి.ఎ.ఓ.లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కలక్టర్లకు ఆ రకంగా ఆదేశాలు ఇచ్చామని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా
11.50 ఉ. విలేజ్ సర్వెంట్స్ సమస్యలు వున్నాయి. రాఘవరెడ్డిగారు ఉన్నారు. అనేక సందర్భాలలో వారు సమస్యలను ప్రస్తావించారు. చాలావరకూ పరిష్కారం చేశాము. రెండు సమస్యలు ఇప్పటికీ వున్నాయి. వాటి విషయం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉంది. అవి కూడా పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తాము. ఎడ్యుకేటెడ్ పీపుల్ వున్నారు, వారిని వి.ఎ.ఓ.లుగా తీసుకుంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. అది కూడా ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని జిల్లాలలో ఆల్‌రెడీ కలెక్టర్స్‌కు చెప్పాము. ఎలిజిబుల్ పీపుల్‌ని తీసుకునేందుకు చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఇవి కాకుండా ఈనాడు రెవిన్యూ బిల్డింగ్స్ ఉన్నాయి. కలెక్టరేట్, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు, ఆర్.డి.ఓ. ఆఫీసులు కొన్నిటికి పర్మనెంట్ బిల్డింగ్స్ లేవు. అన్ని ఆఫీసులు ఒకేచోట ఉంటే, పేద ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. దూరప్రాంతాలనుంచి వస్తారు కనుక ఒకేచోట కావలసిన పనులు చేసుకుంటారని, కలక్టరేట్, అన్ని ఆఫీసులు ఒకేచోట పెట్టాలని ఉంది. బిల్డింగ్స్ తక్కువగా ఉన్న చోట, పక్కా బిల్డింగ్స్ లేని చోట, భవనాలు కట్టడానికి చర్యలు తీసుకుంటాము. కరీంనగర్, నల్గొండ, చిత్తూరు, నిజామాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలలో భవనాల కోసం పర్మిషన్ ఇచ్చాము. మిగతా జిల్లాలలో ఎక్కువ స్థలం ఉండి, భవనాలు లేకపోతే కట్టడానికి పర్మిషన్స్ ఇస్తున్నాము. ఒకేచోట కాంప్లెక్స్‌గా ఉంటే, కమ్యూనికేషన్ సిస్టమ్‌ను ఒకే విధంగా పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చెయ్యాలని భావించి, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు 75 శాతం ఆ విధంగా చేశాము. మిగతావి కూడా చేస్తాము. తగిన విధంగా నిధులు ఇచ్చి, కంప్లీట్ చెయ్యాలని ప్రభుత్వం భావిస్తోంది. రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రముఖమైనది. రూ. 600 కోట్ల ఆదాయం తెచ్చే డిపార్ట్‌మెంట్, గత నాలుగు సంవత్సరాలుగా చూస్తే 1994-95 లో రూ. 400 కోట్లు వచ్చేది, ఇప్పుడు రూ. 610 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చింది. 106 శాతం ఇంక్రీజ్ ఉంది. పకడ్బందీగా ఆ శాఖను నిర్వహించడం వలనే రూ. 610 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిన విషయాన్ని ఈనాడు తెలియచేస్తున్నాను. మొట్టమొదటిసారిగా మొత్తం

భారతదేశంలోనే ఈ డిపార్ట్మెంట్‌ను మొత్తం కంప్యూటరైజ్డ్ పద్ధతిలో చేయడం జరుగుతోంది. 247 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సంబంధించి కంప్యూటరైజేషన్ చేస్తున్నాము. మరొక 212 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు, 600 డి.ఐ జి. ఆఫీసులు, రెండు కమీషనరేట్‌లు, 25 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులను కంప్యూటరైజ్డ్ చేస్తున్నాము. దీనివల్ల ఎవరయినా ఎన్ కంబరెన్స్ సర్టిఫికేట్ కోసం వెడితే గతంలో వారం రోజులు పట్టే సమయం 5 నిమిషాలే పడుతుంది. 5 నిమిషాలలో సర్టిఫికేట్‌ను పొందవచ్చును. రిజిస్ట్రేషన్ పని కూడా ఒక గంటలో పూర్తి అయి, డాక్యుమెంట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఆగస్టు 15 తేదీలోగా 212 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను టోటల్‌గా కంప్యూటరైజ్డ్ చేయడం జరుగుతుంది. భారత దేశంలోనే మొదటి డిపార్ట్మెంట్‌గా ఉంటుంది. కంప్యూటరైజేషన్ లాభాలను సామాన్య ప్రజలకు అందించడానికి మా డిపార్ట్మెంట్‌పరంగా ప్రయత్నం చెయ్యబోతున్నాము. సంబంధిత ఏర్పాట్లను పూర్తి చెయ్యడం జరుగుతుంది. కంప్యూటర్స్‌కు సంబంధించి బయట నుండి కాకుండా, డిపార్ట్మెంట్‌లో గల వారికే శిక్షణ ఇచ్చి, వారే మెయిన్‌టెయిన్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. వారికి శిక్షణ కంటిన్యూ చెయ్యడం జరుగుతోంది.

సైక్లోన్ విషయం చూస్తే, దురదృష్టవశాత్తు గత సంవత్సరంలో అయిదుసార్లు తుఫానుతో బాధపడ్డాము. అపారంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. గౌరవ సభ్యులు సైక్లోన్ రిలీఫ్ కార్యక్రమాలలో ఎంతగానో సహకరించి, పాలుపంచుకున్నారు. డిపార్ట్మెంట్ కూడా చాలా బాగా రేయిపగలూ కష్టపడి, ప్రజలకు సహకరించారు. ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. 1030 కి.మీ. మనకు కోస్టల్ లైన్ ఉంది. ఇంత పెద్ద సముద్రతీరం ఉండడంవల్ల రొటీన్‌గా సైక్లోన్స్ వస్తున్నాయి. తుఫాన్లు తగ్గేట్లుగా చాలా వరకూ ఏర్పాట్లు చేశాము. సైక్లోన్ వార్నింగ్ సిస్టమ్ మోడర్నైజ్ చెయ్యడం, డ్యామేజెస్‌ను రిపేర్ చెయ్యడం జరుగుతోంది. గతంలో రూ. 131 కోట్లు రిలీఫ్ ఫండ్‌లో ఖర్చు చేశాము. ఈసారి రూ. 137 కోట్లు సైక్లోన్ రిలీఫ్ కోసం ప్రొవిజన్ పెట్టాము.

కరువు విషయానికి వస్తే, 872 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశాము. రూ. 42 కోట్లు డ్రింకింగ్ వాటర్‌కు, రూరల్ వాటర్ సప్లయికి రూ. 26 కోట్లు, అర్బన్ ఏరియాలలో రూ. 16 కోట్లు ఇచ్చాము. క్రాప్ డ్యామేజికి రూ. 40 కోట్లు రైతాంగానికి ఇచ్చాము. అగ్రికల్చర్ లోన్స్ రూ. 308 కోట్లవరకూ రీషెడ్యూల్ చేశాము. ఈ విధంగా పకడ్బందీగా ఎన్నో కార్యక్రమాలను వీలయినంతవరకూ చేపట్టడం జరుగుతోంది.

అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ విషయానికి వస్తే డిపార్ట్మెంట్స్‌లో రిఫార్మ్స్ ఎంతవరకూ రావో, ప్రజలకు సన్నిహితంగా ఉండేట్లు చెయ్యమో అంతవరకూ డిపార్ట్మెంట్స్‌లో పెద్దగా మార్పులు ఉండవనే ఉద్దేశ్యంతో రిఫార్మ్స్‌ను ప్రవేశపెట్టాము. కలెక్టర్స్ అనేక కమిటీలలో ఛైర్మన్లుగా ఉన్నారు. దానివల్ల పని భారం పెరిగి చాలా బాధపడుతున్నారనేది చర్చలో వచ్చింది. దానికి గాను ఒక కమిటీ వేశాము. ఆఫీసర్స్ కమిటీ అది. అడ్మినిస్ట్రేటివ్ క్యాబినెట్

సబ్ కమిటీ ఏర్పడింది. అధికారాన్ని కలెక్టర్‌కే కాక జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ., క్రింది స్థాయిలో ఎం.ఆర్.ఓ. వరకూ ఉండేట్లు రిఫార్మ్స్ తెచ్చాము. ఈ అంశం క్యాబినెట్ మీటింగ్‌లో ఉంది. అది తొందరలోనే ప్రజల ముందుకు తెస్తాము.

ఎక్నాలెడ్జిమెంట్ సిస్టమ్ : రెవిన్యూ ఆఫీసుకు వెడితే, ఎన్ని రోజులలో సమస్య పరిష్కారం చెయ్యాలనేది బోర్డు పెడుతున్నాము. ఏ ఆర్.డి.ఓ. ఆఫీసుకో వెళ్ళి, ఏదయినా అప్లికేషన్ ఇస్తే, ఎన్ని రోజులలో పరిష్కారం చెయ్యాలి అనేది కంపల్సరీగా రశీదు ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చాము. దాని ప్రకారం అప్లికేషన్ పెట్టుకున్న వారికి తమ సమస్య ఎన్ని రోజులలో పరిష్కరించబడుతుందో తెలుసుకునే హక్కు ఇవ్వడం జరుగుతుంది 138 చట్టాలను పరిశీలించి, వాటిలో మార్పు తేవడానికి ఒక సబ్ కమిటీ వేశాము. సుబ్రహ్మణ్యం కమిటీ మరో ముగ్గురితో వేశాము. తొందరలోనే చట్టాలను మార్చి, సమగ్ర చట్టాలు తేవడానికి శాసనసభ ముందుకు వస్తాము. ట్యాంక్ బెడ్స్ – శిఖం భూముల మీద చట్టం చేస్తున్నాము. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఏ ల్యాండ్ అయినా రిజిస్ట్రేషన్ చెయ్యడానికి అవకాశం ఉంది. ఆ విధంగా కాకుండా, పర్టిక్యులర్ ల్యాండ్స్ రిజిస్టర్ చెయ్యరాదనే చట్టం ఈ శాసనసభలోనే చేస్తున్నాము. దానివల్ల అవకతవకలను ఆపేందుకు అవకాశం ఏర్పడు తుంది. గౌరవ సభ్యులు చాలా విషయాలు అడిగారు. మీరు సమయం ఇస్తే ప్రతి సభ్యుడికీ సమాధానం చెబుతాను. లేదా క్లారిఫికేషన్ అడగమనండి. చెబుతాను.

శ్రీ కె. సుబ్బరాజు:– మేడం స్పీకర్, ప్రధానమైన రెవిన్యూ శాఖకు సంబంధించి నాలుగయిదు క్లారిఫికేషన్స్ కావాలి. ల్యాండ్ ఎస్సైన్‌మెంట్ కమిటీలకు సంబంధించి, అర్బన్ ఏరియాలకు శాసనసభ్యులు ఛైర్మన్లుగా ఉన్నా, ఆ కమిటీలు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. దానికి చర్యలు తీసుకుంటారా? గౌరవ మంత్రిగారు గతంలో నేను రెవిన్యూ డిమాండ్స్ మీద మాట్లాడిన సందర్భంలో అర్బన్ ఏరియాలలో గల ఎం.ఆర్.ఓ.ల ట్రెం శవ పంచాయితీలకు, పర్యటనకు వచ్చే అధికారులకు ఆతిథ్యం ఇవ్వడానికే సరిపోతోంది, ప్రోటోకాల్ ఎం.ఆర్.ఓ.లు కావాలంటే ఆలోచనలో ఉంది, చేస్తున్నాము అన్నారు. దాని గురించి చెప్పాలి. ఉదాహరణకి డి.డి ఆర్.సి. మీటింగ్స్‌లో కృష్ణా జిల్లాకు సంబంధించి అర్బన్ ఏరియా లో కేవలం ప్రేక్షకులుగా ఉండే పరిస్థితి ఉంది.

12.00 మ. అర్బన్‌కి సంబంధించి ప్రత్యేకంగా ఈ స్కీమ్స్ అమలుజరిపే దానిలో ఇతరత్రా ప్రత్యేకంగా రెవ్యూ మీటింగులు ఏర్పాటు చేయడం ద్వారా దానిలో కూడా ప్రజా ప్రతినిధుల సమస్యలకు న్యాయం జరిపించడానికి ప్రత్యేకమైన చర్యలు ఏమయినా తీసు కుంటారా, లేదా?

కరువుకు సంబంధించినంతవరకు మీరు ఇచ్చే దానిలో వివక్షత చూపిస్తున్నారు. అద్దె ఇంటిలో ఉండే వారు ప్రకృతి వైపరీత్యాలకు, అగ్ని ప్రమాదాలకు గురయ్యి నష్ట పోయిన వారికి సర్వస్వం కోల్పోయినా కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయని పరిస్థితి ఉంది. వారికి కూడా ఆర్థిక సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటారా? దీనికి సంబంధించి

ఏనాడో పెట్టిన నిబంధనల ప్రకారం ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు ఇచ్చే ఆర్థిక సహాయం బట్టలకు రూ. 125 లు, పాత్రలకు రూ. 125 లు ఇస్తున్నారు పాత జీ.ఓ. ప్రకారం ఇవ్వమంటే ఎం.ఆర్.ఓ.లు ఏ రకంగా చేయగలరు? దానిని సవరించడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా? గతంలో ఇలాంటివి జరిగినప్పుడు కలక్టర్‌గారే సహాయం చేసేవారు. ఇవ్వాళ ఏదయినా ప్రమాదం జరిగితే కలక్టర్‌గారు గవర్నమెంట్ వద్దకు ఫైల్స్ పంపిస్తున్నారు. అవి నెలల తరబడి రావడం లేదు. ఉదాహరణకు రెండు, మూడు ప్రాంతాలలో ప్రమాదవశాత్తు నష్టపోయిన వారికి, చనిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించలేదు. విజయవాడ కేసులు ఈనాటివరకూ పరిష్కారం కాలేదు. నెల రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇచ్చే సహాయం కూడా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. ఏ మేరకు సవరించడానికి కావలసిన చర్యలు తీసుకుంటారు? ఎన్నడో గతంలో కాంగ్రెస్ హయాంలో రాజకీయ కక్షలతో భూకబ్జా కేసులు పేదవారి మీద పెట్టారు. కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. ఇవ్వాళ వారినందరిని ఖాళీ చేయించే పరిస్థితి ఉంది. విజయవాడలాంటి నగరంలో పేదవారి మీద ఉన్న కేసులను రద్దు చేయడానికి ఏమయినా చర్యతీసుకుంటారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారిని మూడు, నాలుగు ప్రశ్నలు అడుగుతున్నాను. నోట్ చేసుకుని తసమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న బంజరు భూములు సేద్యానికి యోగ్యమైనవి ఒక తేదీ పెట్టి ఫలానా టైంలో ఆ భూము లకు పట్టాలివ్వాలని అవి పేద వారికి ఇవ్వాలని ఆదేశాలిస్తారా? ఆ తరువాత పట్టా చేయని ఎం.ఆర్.ఓ.ల పైన చర్య తీసుకునే విధంగా చర్య తీసుకుంటారా?

పాస్ బుక్స్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? నూటికి నూరు పాళ్ళు పూర్తి చేస్తారా? పాస్ పుస్తకాలు లేని రైతు భూమి అమ్ముకోడానికి లేదు రిజిస్ట్రేషన్‌కు ఒప్పుకోవడం లేదు. మార్చి 31 కి ఆదేశం ముగిసింది. దానితో రిజిస్ట్రేషన్స్ లేవు అంటున్నారు. పాసు పుస్తకాలు పూర్తి చేసేవరకు సబ్ రిజిస్ట్రార్స్‌కు ఆదేశాలు ఇస్తారా? ఈనాము భూములకు తెలంగాణా ప్రాంతంలో పట్టాలు ఇవ్వాలి. ఎవరినైతే అఫ్‌లిఫ్ట్ చేయాలనుకుంటున్నామో చాకలి, కుమ్మరి, మంగలి, కమ్మరి మొదలైన వారికి ఇబ్బంది వస్తుంది. ఫలానా తేదీ అని పెట్టి ఆ తేదీ లోపల పట్టాలివ్వడానికి ఏర్పాటు చేస్తారా? కరువు జిల్లాల్లో కొన్ని మండలాలకు మీరు నామమాత్రంగా గ్రాంట్ ఇచ్చారు. మండలానికి రెండు, మూడు బోర్స్ ఇస్తే కరువు ఎట్లా పరిష్కారం అవుతుంది? మాకు అర్థం కావడం లేదు. మా జిల్లాకు చూస్తే రూ. 50 లక్షలు ఇచ్చారు - కరువు సహాయం పేరు మీద. మండలానికి మూడు బోర్స్ ఇవ్వండి అనే పద్ధతిలో కలక్టర్‌గారు చెబితే అదే కరువు పరిష్కారం అంటే ఎలా? అందువల్ల కరువు ప్రాంతాలకు తగినంత డబ్బు కేటాయిస్తారా?

గ్రామ సేవకులుగా కనీసం వి.ఎ.ఓ.లకు ఆర్డర్స్ ఇస్తామంటున్నారు. ఇంతవరకూ తమరు ఆర్డర్స్ ఇస్యూ చేయలేదు. రంగారెడ్డి కలక్టర్‌గారు పరీక్షలు పెట్టి పాస్ చేయించారు.

అది సెక్రటేరియట్‌లో పెండింగ్‌లో ఉంది. ఆర్డర్స్ ఇవ్వండి. ఒకటికి పదిసార్లు తమ దృష్టికి తెచ్చాము. ఎప్పటిలోగా అన్ని జిల్లాలకు ఆర్డర్స్ వస్తాయి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, 1996 లో వరుసగా వచ్చిన రెండు తుఫానుల వల్ల నవంబరు, డిసెంబరులో జరిగిన దానికి దాదాపు రూ. 2000 కోట్లు మన రాష్ట్రంలోని రైతాంగం, ప్రజల ఆస్తులు ధ్వంసం అయ్యాయి. దాని గురించి వచ్చిన వివరాలు నేను మంత్రిగారికి చెబితే ఎక్కడ ఉంది పత్రిక అన్నారు. ఆ వివరాలు ఒకసారి మళ్ళీ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రి తుఫాను బాధితుల సహాయ నిధినుంచి 1996 లో రూ. 75.50 కోట్లు వచ్చాయి. పునరావాస ప్రాథమిక వనరుల కల్పన అభివృద్ధి క్రింద పనుల నిమిత్తం ప్రపంచ బ్యాంక్ ఋణం రూ. 800 కోట్లు తెచ్చారు. ఇరిగేషన్ పనుల నిమిత్తం నాబార్డ్ ఋణం రూ. 80 కోట్లు జాతీయ విపత్తు నిధినుంచి రూ. 160 కోట్లు. జర్మనీకి చెందిన కె.ఎఫ్.డబ్ల్యు. బ్యాంక్ ఋణం ఇళ్ళ నిర్మాణం కోసం రూ. 50 కోట్లు. నేషనల్ కోకోనట్ బోర్డు, కేరళనుంచి రూ. 62 కోట్లు. కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకంనుంచి తాగు నీటి సరఫరా కోసం రూ. 70 కోట్లు. జె.ఆర్.వై. నుంచి రూ. 15 కోట్లు. ఈ రకంగా రూ. 1332 కోట్లు సహాయ నిధినుంచి వచ్చాయి. దీని లెక్కలు తెలియజేయమని, శ్వేతపత్రం విడుదల చేయమని అంటే ప్రభుత్వం లెక్కలు చెప్పలేక పోతున్నది. ఈ డబ్బు అంతా కూడా తుఫాను బాధితులకు, కరువుకు పెట్టకుండా వేరే విధంగా ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగింది. వివిధ డిపార్టుమెంటులకు దారి మళ్ళించడం జరిగింది. ఇది ఎందుకు జరిగింది? వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను.

భూ సేకరణలో కొన్ని లొసుగులు ఉన్నాయని, లిటిగేషన్స్ ఉన్నాయని ప్రభుత్వానికి 20 సంవత్సరాలనుంచి పదే పదే చెబుతున్నా కూడా పట్టించుకోవడం లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటున్నారు? సిటీలో రిజిస్ట్రేషన్స్ విషయం ఇప్పుడే చెప్పారు. సిటీలో రిజిస్ట్రేషన్స్ చాలా తగ్గిపోయింది. ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆదాయం రూ. 20 కోట్లు వస్తుందనుకుంటే రూ. 15/– కోట్లు వచ్చేది చాలా బ్రహ్మప్రళయం అవుతోంది. అటువంటప్పుడు రెవిన్యూ శాఖామంత్రి గారు రిజిస్ట్రేషన్స్ విషయంలో ప్రక్షాళన చేస్తారా? నోటరీ వ్యవస్థలో, రిజిస్ట్రేషన్స్ విషయంలో చట్టాలు తెస్తామని, రూపొందిస్తామని రెవిన్యూ మినిస్టర్‌గారు అంటున్నారు. ఈ చట్టాలను ఎప్పుడు తీసుకువస్తారు?

అదే రకంగా గ్రామాధికారులకు ఉన్నటువంటి పే స్కేల్స్ విషయంలో ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారు? వారు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఒకప్పుడు 50, 60 వేల మంది గ్రామాధికారులు ఉండేవారు. దానిని 20 వేలకు తగ్గించారు. 20 వేలలో 14 వేల వరకే ఆర్డర్స్ ఇష్యూ చేశారు. అందుగురించి రాష్ట్రం మొత్తంమీద ట్రాన్స్‌ఫర్స్ కాకుండా ఒక డివిజన్ వరకే పరిమితం అయితే బాగుంటుంది. ఇప్పటికే ఒక్కో గ్రామాధికారికి 400 గ్రామాలు ఇస్తున్నారు. గతంలో ఒక్కో గ్రామానికి ఒక్కో గ్రామాధికారి ఉండేవారు.

గ్రామవ్యవస్థను పటిష్టం చేయాలంటే గ్రామాధికారులను ట్రాన్స్‌ఫర్ చేయకుండా వారికి ఫుల్ పే స్కేల్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, రెవిన్యూ మినిస్టర్‌గారు ఇక్కడ స్పష్టంగా చెప్పవలసిన విషయం ఉంది. అందరికీ తుఫానుకు సంబంధించిన లెక్కల మీద చాలా అనుమానాలున్నాయి. ప్రభుత్వానికి పర్సనల్‌గా వచ్చిన ఫండ్స్, అదే విధంగా కేంద్రం చేసిన సహాయం, ప్రభుత్వం ఇతర దేశాలనుంచి తీసుకువచ్చిన ఫండ్స్, దీనికి సంబంధించిన ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది? ఎంతవచ్చింది అన్నది క్లియర్‌గా లెక్కలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మొన్న జరిగిన తుఫాను సందర్భంగా ఫిషర్‌మెన్ కమ్యూనిటీ వారు చాలా కుటుంబాలు నష్టపోయారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఎక్కువ కుటుంబాలు నష్టపోయారు. సహాయం అందించాలని పోయినసారి శాసనసభలో కూడా ప్రస్తావించాను. ఇప్పటికీ దాదాపు 150 కుటుంబాలవారు అల్లాడిపోతున్నారు వారెవరికీ సహాయం అందించ లేదు. దాని మీద ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంది?

అదే విధంగా ల్యాండ్స్‌కి సంబంధించి మొన్న కూడా ప్రస్తావన తీసుకువచ్చాను. కరీంనగర్ జిల్లాలో 1000 ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ప్రభుత్వం హరిజనులకు హామీ ఇచ్చింది. ఆ డేట్‌లోగా చేయకపోవడంవల్ల వారు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అతి త్వరగా ఒక డేట్ నిర్ణయం చేసి ల్యాండ్ పంపిణీ కార్యక్రమం ఎప్పటిలోగా చేపడతారు?

12.10 మ. గ్రామాధికారులు 14 వేల మందికి ఒక్కొక్కరికి రూ. 1200/- లు ఇస్తున్నామని రెవిన్యూ మినిస్టరుగారు ఇప్పుడు చెప్పారు. ఎన్నో సంవత్సరాలనుంచి ఇదే జీతంలో వారు జీవితాన్ని గడుపుకోలేకపోతున్నారు. మాకు కూడా మిగిలిన వారితో సమానంగా అంతే జీతాన్ని ఇవ్వాలని గ్రామాధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీని మీద ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పవలసిన అవసరం ఉంది.

గవర్నమెంట్ కరువు మండలాలను ప్రకటించింది. ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ప్రకటించిన ఫండ్స్ చాలడం లేదని - నేను మొన్ననే చెప్పడం జరిగింది. ఉదాహరణకు ఒక నియోజకవర్గానికి 20 బోర్స్ కావాలని చెబితే అక్కడ కేవలం 2, 3 బోర్స్ మాత్రం వేయడం జరుగుతోంది. నీటి ఎద్దడి వచ్చే నెలనుంచి తీవ్రతరమవుతుంది కాబట్టి ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటుంది? కేటాయించిన రూ. 96 కోట్లు కాకుండా మరింత పెంచి వెంటనే నీటి ఎద్దడిని నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, పరిపాలనా సౌలభ్యంకొరకు ఆనాడు పూజ్యులు ఎన్.టి. రామారావుగారు మండల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.

ఆనాడు ప్రభుత్వం ప్రజలకు చేరువ కావడానికి ఈ వ్యవస్థ బాగా ఉపయోగపడింది. విలేజెస్‌లో మాత్రం కొన్ని ఇబ్బందులున్నాయి. స్వంత మండలానికి పోవాలంటే కొన్ని గ్రామాల వారు మరో మండలానికి పోయి బస్సు ఎక్కవలసిన పరిస్థితి ఉంది. కనుక రీ ఆర్గనైజ్ చేసే ఆలోచన ఉందా?

రెవిన్యూ విలేజ్ పరిధిలో 3, 4 గ్రామ పంచాయతీలు ఉన్న సందర్భాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ, రెవిన్యూ విలేజెస్ కో టర్మినస్ చేసే ఆలోచన ఉందా?

ప్రభుత్వం దగ్గర సర్‌ప్లస్ ల్యాండ్ కాని గవర్నమెంట్ ల్యాండ్ కాని డిస్ట్రిబ్యూషన్ కోసం ఎంత అందుబాటులో ఉంది. అది ఎప్పటిలోగా చేస్తారు? ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ మీద చాలా సందర్భాలలో ఈ సభలో చర్చలు జరిగాయి. ఏలేరు మొదలుకుని చాలా సందర్భాలలో చర్చలు చేశాము. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ సింప్లిఫై చేసి చదువు రాని వారు, వచ్చిన వారు అనే వ్యత్యాసం లేకుండా ఎవరైతే భూములు కోల్పోతున్నారో వారికి న్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇప్పించడానికి చట్టంలో ఏమయినా మార్పులు తీసుకు వస్తారా? తెస్తే ఎప్పటిలోగా తెస్తారు? సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటులో కన్సెంట్ అవార్డ్స్ ఇస్తున్నారు. శ్రీహరిగారు చేయిస్తున్నారు. కోర్టు లిటిగేషన్స్ లేకుండా వన్స్ ఫర్ ఆల్ సెటిల్ అవుతోంది. ప్రభుత్వం భూమిని సేకరించేటప్పుడు దానిని సింప్లిఫై చేసే విధానాన్ని చూడమని కోరుతున్నాను.

పెన్షన్స్ కరువు సందర్భంగా ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లాలో 22 వేల మందికి ఇస్తున్నారు. మే నెల వరకు ఈ పెన్షన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నా రిక్వెస్టు ఏమంటే కరువు సహాయ నిధి నుంచి వర్షాలు పడేవరకు ప్రజలకు ఉపాధికల్పించాలని పెన్షన్స్ కొనసాగించమని కోరుతున్నాను.

అర్బన్ ఏరియాస్‌లో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉంది. 13 వ తేదీన రెవిన్యూ మినిస్టర్‌గారు మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మా ఏరియాకు వచ్చారు. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉన్న ఏరియాస్‌లో వాటర్ టాప్ చేయడానికి కూడా ఇబ్బంది ఉన్న సందర్భాలున్నాయి. అర్బన్ ఏరియాస్‌లో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కరువు నిధులనుంచి డ్రింకింగ్ వాటర్‌కోసం హెచ్చుగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి పరిపాలనా సౌలభ్యం అనుకోండి, ప్రజలకు అందుబాటులో ఉండడానికిగాను కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడానికి ఏమయినా ప్రతిపాదన ఉందా? పోయిన సంవత్సరం ప్రతిపాదన లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో కాని భవిష్యత్తులో కాని చేయడానికి ఆలోచన ఉన్నదా?

అదే విధంగా నైజాం గవర్నమెంట్‌లో రెవిన్యూ విలేజ్‌కి ఒకరు చొప్పున గ్రామ సేవకులను అప్పాయింట్ చేయడం జరిగింది. ఆ సందర్భంలో కొన్ని పెద్ద పెద్ద రెవిన్యూ

విలేజెస్ ప్రతి మండలంలో ఒకటి, రెండు మిగిలిపోయాయి. గ్రామ సేవకులు లేకపోతే చాలా ఇబ్బంది అవుతోంది. దాదాపు 20, 30 సంవత్సరాలనుంచి రూ. 400, రూ. 500 లు అది కూడా రెవిన్యూ విలేజ్ పరిధిలో ఇవ్వండి. హేమ్‌లెట్స్‌కి ఇవ్వమని అడగడం లేదు. కనీసం గ్రామ సేవకులను రెవిన్యూ విలేజెస్‌కు కూడా నియామకం చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

నోటిఫైడ్ ప్రాంతంలో, కరువు ప్రాంతంలో ప్రభుత్వ భూములు కాస్ట్‌లీ ఉన్నచోట ఎం.ఆర్.ఓ.లు ఇది ప్రభుత్వ భూమి కాదని అంటున్నారు. 50 సంవత్సరాలనుంచి సిస్తు కడుతున్నారు. ఫలసాయాన్ని అనుభవిస్తున్నారు. కాటన్ పంట నష్టపోతే పరిహారం ఇస్తున్నారు. కంది పంట పోతే పట్టాలు లేవు కాబట్టి నష్టపరిహారం ఇవ్వడానికి ఎం.ఆర్.ఓ. లు అబ్జెక్టు చేస్తున్నారు. దానిమీద ఏమి ఆదేశాలు ఇస్తున్నారు? పర్మనెంట్ క్యాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వమని చెబుతున్నారు. పర్మనెంట్ క్యాస్ట్ సర్టిఫికేట్ గురించి సంబంధించిన ఆఫీసర్స్ వద్దకు వెళ్ళినప్పుడు వారు నోటరీ ఇవ్వండి లేకపోతే అఫిడవిట్ తీసుకురండి అప్పుడు పర్మనెంట్ సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని లేకపోతే మేము ఇబ్బంది పడతామని రెఫ్యూజ్ చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఎం.ఆర్.ఓ.లకు అఫిడవిట్ కాని, నోటరీ కాని లేకుండా ఇంతకుముందు టెంపరరీగా ఏ విధంగా సర్టిఫికేట్స్ ఇచ్చేవారు అదే విధంగా పర్మనెంట్ సర్టిఫికేట్స్ ఇచ్చేలాగా ఆదేశాలిస్తారా? విద్యార్థులకు, సి.ఎం.ఐ.వై. యూత్ వారికి కూడా సర్టిఫికేట్ కోసం వెళితే నోటరీ కాని అఫిడవిట్ కాని తీసుకురమ్మని చెప్పడం జరుగుతోంది.

అదే విధంగా కరువు ప్రాంతాలలో కంది పంట నష్టపోతే నష్టపరిహారం ఇవ్వడం లేదు. కాటన్‌కు ఇస్తున్నారు. కందికి 50 శాతం ఇస్తామని వాగ్దానం చేశారు. ఇప్పటివరకు డబ్బు రిలీజ్ చేయలేదు. ఎప్పుడు రిలీజ్ చేస్తారు?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, అర్బన్, రూరల్ ప్రాంతం ప్రొటోకాల్ ఒకే ఎం.ఆర్.ఓ. మూడూ చూడడంవల్ల అనేక సమస్యలు సెటిల్ చేయలేకపోతున్నారు. ఉదాహరణకు శ్రీకాకుళం అర్బన్ హెడ్ క్వార్టర్స్, అదే విధంగా రూరల్‌కి ఎం.ఆర్.ఓ. ఒక్కరే. అనేక సందర్భాలలో మినిస్టర్‌గారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. ఇటువంటిది రాష్ట్రంలో అనేకచోట్ల ఉన్నాయి కాబట్టి దానిమీద ఏమయినా చర్యలు తీసుకుంటారా? మా దగ్గర ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ లేవు. పట్టా పాసు పుస్తకాలకోసం ఇన్‌సిస్టు చేస్తున్నారు. పట్టా పాసు పుస్తకాలు చాలావరకు రికార్డింగ్‌లో తప్పులున్నాయి. అటువంటి సందర్భాలలో రిజిస్ట్రేషన్స్ చేసుకోవడం కష్టంగా ఉంది. ప్రభుత్వపరంగా పట్టా పాసు పుస్తకాలలో ఉన్న ఇర్రెగ్యులారిటీస్‌ను సెట్‌రైట్ చేస్తారా? దానికి సంబంధించి ప్రభుత్వ దృష్టికి ఎవరు తీసుకువచ్చినా చర్య తీసుకుంటారా?

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):- అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఆంధ్ర, తెలంగాణాకు సెపరేట్ రెవిన్యూ యాక్టు ఉంది. దానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఒకే రెవిన్యూ యాక్టు

తీసుకువస్తామని ప్రకటించారు. యాక్ట్ ఎప్పటిలోగా తెస్తారు? ఎప్పటిలోగా అమలుచేస్తారు? రెండవ అంశం మన ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగా ఉన్నపుడు తెలంగాణా జిల్లాలో ఒక వెయ్యి, రెండు వేల ఎకరాలకు ఒకే సర్వే నెంబరు ఉందని దానివల్ల రైతులు చాలా గొడవలు పడుతున్నారని, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కాబట్టి ల్యాండ్ రీ సర్వే సెటిల్ మెంట్ తీసుకువస్తామని అన్నారు. రైతులనుంచి రూ. 10, 20 లు తీసుకుని ప్రభుత్వం సగం వాటా కట్టి మొత్తం భూములు పంపిణీ చేసి 10 ఎకరాలకు ఒక సర్వే నెం. కేటాయిస్తామని అన్నారు. ఇది చాలా ఇంపార్టెంట్ – తెలంగాణాలో. రెండుసార్లు ప్రస్తావించినా దాని గురించి చెప్పలేదు. చెప్పాలని కోరుతున్నాను. మీరు ఎప్పటిలోగా టేకప్ చేస్తారు?

అలాగే ఇంకో ముఖ్యమైన విషయం. వేలాది ఎకరాలు రెవిన్యూ ఫారెస్టుకి సంబంధించి గొడవలు తెలంగాణా ప్రాంతంలో బాగా వున్నాయి. దానికి సంబంధించి పోయిన అసెంబ్లీలోనే ఒక నిర్ణయం తీసుకుని దానిని క్లేరిఫికేషన్ చేస్తామన్నారు. దానిని గూర్చి చెప్పలేదు. ఫారెస్టు భూములు, రెవిన్యూ భూములు వీటికి సంబంధించిన సమస్యలు ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఎకరాల భూములకు సంబంధించిన కేసులు కోర్టులో పెండింగ్ ఉన్నాయి. జి.పి.ని పెట్టామన్నారు కాని అతని యొక్క అసమర్థతవల్ల ఒక్క కేసు కూడా ప్రభుత్వం నెగ్గలేకపోయింది. దానిని గురించి రెండు సార్లు అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ ఏ చర్యా తీసుకోలేదు. ఒక ప్యానల్ ఏర్పాటు చేస్తాము లేకపోతే ఇంకో జి.పి.ని వేస్తామన్నారు కాని ఇప్పటివరకు వేయలేదు. దీనివల్ల వేలాది ఎకరాల భూములు భూస్వాములపరం అవుతున్నాయి. హైకోర్టులో కాని సెషన్స్ కోర్టులో కాని ప్యానల్ ఏర్పాటుచేసి దానిని సరళీకృతం చేస్తారా? కోర్టులో ఉన్న కేసులు త్వరగా డిస్పోజ్ కావడానికి అవకాశం ఉంటుంది. గౌరవ మంత్రిగారు వేల, లక్షల ఎకరాల భూములు పేద వారికి ఇచ్చామన్నారు కాని 20 శాతం మాత్రమే హ్యాండోవర్ చేశాను. 80 శాతం భూములు పేదవారికి హ్యాండోవర్ చేయలేదు. ఇది హండ్రెడ్ పర్సెంట్ కరక్టు. వీటిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

(బెల్)

తెలంగాణా ప్రాంతంలో చాలా కీలకమైన సమస్య. పట్టాపాసు పుస్తకాల గురించి చెప్పాలి. పోయిన వారి కూడా మాటిచ్చారు. తెలంగాణా ప్రాంతంలో టెనెంట్ భూములు, ఈనాం భూములు, భూదాన యజ్ఞ భూములు వీటిని ఆర్.ఓ.ఆర్. క్రిందకు తెచ్చి పట్టాలిస్తామని మాట ఇచ్చారు. కాని సింగిల్ పర్సెంట్ కూడా చేయలేదు.

ఛైర్‌పర్సన్:– లెంగ్తీ స్పీచ్ ఇస్తే ఎలా? క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:– భూదాన యజ్ఞ భూములు, ఈనాము భూములు వీటికి సంబంధించి ఆర్.ఓ.ఆర్. క్రిందకు తెచ్చి వాటిని ఇన్‌క్లూడ్ చేసి 6 నెలలలోగా పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? ఈ అంశాలపైన క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

12.20 మ. శ్రీ ఎం. పెదరత్తయ్య (పత్తిపాడు) :- అధ్యక్షా, హౌస్‌సైట్స్‌కు సంబంధించి, హౌస్ సైట్స్ ఇచ్చినా అవి చాలావరకు ఐడిల్‌గా పడివుంటున్నాయి. పట్టణ ప్రాంతాలలో హౌస్ సైట్స్ ఇచ్చినా, వాటిని అమ్మేసుకొని, రెండు సంవత్సరాల తరువాత తిరిగి హౌస్ సైట్స్‌కొరకు అప్లయ్ చేసుకోవడం, ఈ రకంగా యిదంతా ఒక విషస్ సర్కిల్‌లాగా తయారవుతోంది. దీనికి అంతం వుందా? ఇటువంటి వాటిని అరికట్టడంకోసం పకడ్బందీగా చర్యలు చేపడతారా? చాలా ప్రాంతాలలో యిచ్చిన హౌస్ సైట్స్ పల్లపు ప్రాంతాలలో వుండడం వల్ల ఇళ్ళు కట్టుకోడానికి వీలుగా లేక స్థలాలను ఖాళీగా వుంచడం జరుగుతోంది. హౌస్ సైట్స్ యిచ్చే ప్రాసెస్‌తోబాటుగా లెవెలింగ్‌కొరకు గ్రాంటులను ప్రత్యేకంగా యిస్తారా?

ఛైర్‌పర్సన్:- సోషల్‌వెల్ఫేర్ డిమాండ్ మీద మాట్లాడేటప్పుడు దీనిగురించి అడగడం బెటర్. దీనికి సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ జవాబు యివ్వవలసి వుంటుంది, రెవిన్యూ మంత్రిగారు కాదు.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. నా నియోజకవర్గంలో గౌందూరు మండలం వుంది. గౌందూరు మండలంలోని ఒక గ్రామంలోని సగభాగం మరో మండలంలో కలిసాగు. వేమ్రాపు గ్రామం సగం గౌందూరు మండలంలో, సగభాగం సింగనూరు మండలంలో ఉంది. మండల వ్యవస్థ మార్పు చెందవలసిన అవసరం ఉంది. గరివిడి చీపురుపల్లి మండలంయొక్క హెడ్ క్వార్టర్స్. విజయనగరం జిల్లాలో 1980 లో చీపురుపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని కోరాము. ఇప్పటికి పార్వతీపురం, విజయనగరం, రెండే రెవిన్యూ డివిజన్స్ వున్నాయి. ఇంతకంటే చిన్న జిల్లాలలో కూడా నాలుగు రెవిన్యూ డివిజన్స్ వున్నాయి. చీపురుపల్లిని డివిజన్‌గా చేస్తామని అన్నారు. అన్ని చర్యలు చేపట్టినట్లుగా చెప్పారు. ఇంతవరకు వివరణ యివ్వలేదు. క్రొత్త రెవిన్యూ డివిజన్‌కొరకు ప్రతిపాదనలు వున్నాయా? ఉంటే ఎప్పటివరకు చేస్తారు?

శ్రీమతి సి. భారతి (సత్తెనపల్లి):- మేడం స్పీకర్, రెవిన్యూ మినిస్టర్‌గారు కొన్ని వివరణలు ఇచ్చారు. పాస్‌బుక్స్ యిచ్చిన చోట్ల టైటిల్ డీడ్స్ యివ్వడం లేదు. పాస్‌బుక్స్ నామమాత్రంగా యిస్తున్నారు. అందువల్ల బ్యాంకుల వారు అప్పు యివ్వడం లేదు. అందువల్ల ఆ పాస్‌బుక్స్‌వల్ల ఉపయోగం లేకుండా వుంటోంది. మండల కేంద్రాలలో, కనీసం తాలూకా కేంద్రాలలో కూడా సర్వేయర్స్ వుండడంవల్ల. అందువల్ల భూసమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇళ్ళ స్థలాల దగ్గర తగాదాలు, గట్ల దగ్గర తగాదాలు, పొలాల దగ్గర హత్యలు, పోట్లాటలు జరుగుతున్నాయి. సర్వేయర్స్ లేనిచోట్ల సర్వేయర్స్‌ను నియమిస్తారా? ఇళ్ళ స్థలాలకు పట్టాలు మాత్రం యిస్తున్నారు. భూములు మాత్రం భూస్వాముల దగ్గర వుంటున్నాయి. ఉదాహరణకు మేడికొండూరులో యస్.టి.లకు ఇళ్ళస్థలాల పట్టాలు యిచ్చారు. భూములు మాత్రం భూస్వాముల దగ్గరే వున్నాయి. వారు ఆ స్థలాలను యివ్వడానికి నిరాకరిస్తున్నారు. వేరేచోట భూములను కొనుగోలు చేసి వారికి యిస్తారా? పల్లపు భూములకు పట్టాలు యిచ్చిన సందర్భాలలో వాటిని మెరకచేసే పరిస్థితి లేకుండా వుంది.

రెవిన్యూ మంత్రిగారిని అడగరాదని తమరు చెబుతున్నారు. ఇళ్ళ స్థలాలు యిచ్చి, ఇళ్ళ స్థలాలలో ఇళ్ళు కట్టుకోవడం కోసం మేము డబ్బు కేటాయిస్తామంటే, పొసెషన్ సర్టిఫికేట్ కావాలని ఆటంకం పెడుతున్నారు. చాలా పురాతనమైన కుటుంబాలకు సంబంధించిన వారికి కూడా, వారివి స్వంత స్థలాలు అయినా, పొసెషన్ సర్టిఫికేట్ ఆటంకం అవుతోంది. వారు యంఆర్వో ఆఫీసు చుట్టూ తిరగవలసి వస్తోంది. విద్యార్థులు సర్టిఫికేట్స్ కోసం యంఆర్వో ఆఫీసుకు వెళ్ళినా దక్షిణ లేకుండా సర్టిఫికేట్ యివ్వడం లేదు. గ్రామ సేవకుల పరిస్థితి గాలిలో దీపం లాగా వుంది. రాఘవరెడ్డిగారు ఆ సంఘానికి అధ్యక్షులు కూడా. వారిపైన మోయలేని భారం పెట్టి, రెవిన్యూ డిపార్ట్మెంట్ యావత్తు వారిమీద పెత్తనం చేయడం జరుగుతోంది. వారికి యిచ్చే వేతనం నెలకు రూ. 600. వారే ట్రెజరీలో డబ్బు కట్టాలి. తహసీలు వసూలు చేసి కట్టవలసిన బాధ్యత వారిదే. మధ్యలో దొంగలు కాజేస్తే, వీరు కట్టలేని పరిస్థితిలో వుంటే జైలుకు కూడా పోవలసి వస్తున్నది. ఆ భారాన్ని వీరి నుండి మార్చాలి. వీరు ఆందోళన చెందుతున్నారు. ల్యాండ్ ఎస్సయిన్మెంట్ కమిటీలు వున్నాయి. కానీ అవి ఎప్పుడూ ఫార్మ్ కావడం లేదు. ఆ కమిటీలు ఏర్పడేవిధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

బెల్ కొడుతూ వుంటే ఎలా?

ఛైర్పర్సన్:- ఒక్కొక్కరికి క్లారిఫికేషన్స్ కొరకు 5 నిముషాలు యిచ్చాను. ఇంకా ఎక్కువ సమయం యివ్వాలంటే ఎలా సాధ్యం?

శ్రీమతి పి. భారతి:- రోడ్డు సెస్ వేస్తున్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ రోడ్డు సెస్ వసూలు చేస్తోంది. రోడ్లు, డొంకలు లేకుండానే రోడ్డు సెస్ రూ. 35 వసూలు చేస్తున్నారు. గతంలో హౌస్లో కూడా చెప్పాను. రోడ్డు సెస్కు సంబంధించి జీవో చూపమంటే చూపడం లేదు. కావాలంటే జిల్లా కలెక్టర్గారిని ఎంక్వయిరీ చేయండి. గుంటూరు జిల్లాలో ఈ విధంగా జరుగుతోంది.

ఛైర్పర్సన్:- రమేష్గారూ, మాట్లాడండి.

శ్రీమతి పి. భారతి:- కొన్ని సమస్యలు రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకు రావలసి వుంది. ఒక్క నిముషం టైమ్ ఇవ్వండి.

ఛైర్పర్సన్:- మీరు నన్నిలా యిబ్బందిపెడితే ఎలా? రామయ్యగారూ, మీరు మీ సభ్యులకు చెప్పుకోవాలి. లేకపోతే ఛైర్కు యిబ్బందిగా వుంటుంది.

శ్రీ పి. రామయ్య:- ఇదే లాస్ట్ పాయింట్.

శ్రీమతి పి. భారతి:- పెదకూరపాడు మండలంలోని హుసేన్‌నగర్‌లో ఇళ్ళస్థలాల పట్టాలు యిచ్చి 15 సంవత్సరాలు అవుతోంది. భూస్వాములు ఆ స్థలాలను ఆక్రమించుకొని తమ గడ్డివాములను పెట్టుకొంటున్నారు. గుంటూరులో డిడిఆర్‌సి జరిగిన సందర్భంలో జిల్లా మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డివోకు ఆదేశాలు యిచ్చినా యిప్పటివరకు ఏమీ జరగలేదు. పట్టాలు యిప్పించడానికి మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకుంటారా?

12.30 మ. శ్రీ డి. రమేష్ కమార్థ్:- అధ్యక్షా, అర్బన్ ఏరియాల్లో ప్రధానంగా కార్పొరేషన్ పరిధుల్లో ప్రభుత్వ భూములు అయిపోయాయి. వీకర్ సెక్షన్స్‌కు హౌజ్ సైట్స్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో మూడు వేల మంది పూరర్ సెక్షన్స్ వారు హౌజ్‌సైట్స్ గురించి అప్లికేషన్స్ పెట్టుకున్నారు. వారికి ఇవ్వాలంటే స్థలాలు లేవు. ప్రభుత్వ జాగ లేకపోతే ప్రయివేట్ జాగాలను కొనాలన్నా ఫండ్స్ కూడ రావడం లేదు. కాబట్టి జాగాలను కొనేందుకు ఒక్కొక్క నియోజకవర్గానికి కనీసం 3, 4 కోట్ల రూ.లు ఇచ్చినట్లయితే భూముల్ని కొని, పూరర్ సెక్షన్స్‌కు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. చాలా మంది బాధపడుతున్నారు. కాబట్టి ఈ ప్రపోజల్‌కు ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరుతున్నాను.

శ్రీ జి. ఎర్రినాయుడు:- అధ్యక్షా, ఏదైనా ఒక మండలాన్ని కరవు మండలంగా డిక్లేర్ చేయాలంటే మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొంటున్నారు. ఆ విధంగా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. ఎందుకంటే ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ దగ్గర వర్షం పడితే, అసెంబ్లీ దగ్గర పడని పరిస్థితులున్నాయి. కాబట్టి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోకపోతే రైతాంగానికి అన్యాయం జరుగుతుంది. రెండవది, కరవు మండలంగా డిక్లేర్ చేసిన మండలంలో కూడ రెవిన్యూ డిపార్టుమెంట్ వాళ్ళు శిస్తు బకాయిల గురించి డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి కరవు మండలాల్లో ఉండే రైతులకు వాయిదాలు ఇప్పించాలి. మూడవది, కనీసం 5 నెలలు అయినా పూర్తిగా నీరు అందని రైతుల నుండి కూడ నీటి తీరువ వసూలు చేయడం అన్యాయం. ల్యాండ్ అస్సైన్‌మెంట్ కమిటీలో ముఖ్యంగా చాల పాతపద్ధతిని అవలంభిస్తున్నారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో అమలులో ఉన్న పద్ధతుల్ని అవలంభిస్తున్నారు. కాబట్టి భూములన్నింటిని తిరిగి సర్వే చేసేందుకు వీలుగా స్థానిక ఎం.ఆర్.ఓ.కు అధికారాలు ఇవ్వకపోతే మేము ల్యాండ్ అస్సైన్‌మెంట్ కమిటీలకు ఛైర్మన్లుగా ఉండి లాభం ఏమిటి? పెద్ద పెద్ద వాళ్ళకు పట్టాలు ఇస్తున్నారు. అటువంటి వాళ్ళ పట్టాలను రద్దు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):- అనేక మండలాల్లో వ్యవసాయ భూములు వేలాది ఎకరాలు ఉన్నప్పటికీ, అర్బన్ అగ్లామరేషన్ పేరుతో 1986 లో ఒక జి.వో. ఇచ్చారు. దాని ఫలితంగా జిల్లాలో రెండు, మూడు మండలాల్లో ఒకటి, రెండు ఎకరాలు

వ్యవసాయం చేసుకొనే వారికి కూడ పట్టాలు ఇవ్వడం లేదు. ఇది ఒక్క విశాఖ జిల్లాలోనే జరగడం లేదు. మంత్రిగారి జిల్లాలో కూడ ఈ సమస్య ఉంది. ఎందుకు చేశారో తెలియదు. పట్టణాల చుట్టుప్రక్కల ఉన్నాయనే పేరుతో చాల తప్పుడు జీ.వో. ఇచ్చారు. దాని వల్ల 1, 2 ఎకరాలు చేసుకొంటూ ఉన్న వారికి పట్టాలు నిరాకరించబడుతున్నాయి. కాబట్టి దానిని పున:పరిశీలిస్తారా?

ఛైర్‌పర్సన్:- అంజనేయులుగారు ఇక చాలండి నెక్స్ట ....

శ్రీ ఎం. అంజనేయులు:- మీకు ఇష్టం లేకపోతే మానేస్తాను. కూర్చొంటాను. అంతేకాని ఏ క్లారిఫికేషన్స్ అడగకుండానే కూర్చొమంటే ఎట్లా?

ఛైర్‌పర్సన్:- మీరు కోఆపరేట్ చేయాలండి.

శ్రీ ఎం. అంజనేయులు:- మేము ఎప్పుడూ అనవసరంగా ఇంటర్‌ఫియర్ కాము. అందరూ టైమ్ వేస్ట్ చేస్తున్నప్పుడు the Chair is allowing them. ఎందుకు పక్షపాతమో, మాకు అర్థం కావడం లేదు. ఆందోళన చేయడం, బస్‌లు తగులబెట్టడం చేసినా ప్రభుత్వం రెస్పాండ్ కానట్లే, ఇక్కడ కూడ పోతే మేము ఏమి చేయలేం. మీ అటెన్షన్ డ్రా చేయడానికి మమ్మల్ని కూడ అదే పద్ధతిలో పొమ్మంటారా?

ఛైర్‌పర్సన్:- మీరు ఆ విధంగా మాట్లాడటం తగదు. అందరికీ అవకాశం ఇస్తున్నాను.

Sri M. Anjaneyulu:- Anyhow, this is my experience. అసలు ఈ ప్రభుత్వం హైదరాబాదులో భూముల కబ్జాను ఆపలేకపోతున్నది. ఇప్పుడు విశాఖ నగరంలో కూడా ప్రభుత్వ భూముల కబ్జా చేయబడుతున్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ క్రింద తప్పిస్తే, ఐ.పి.సి. సెక్షన్ 420 క్రింద ప్రభుత్వ భూముల్ని కాజేసిన వారి మీద కేసులు బుక్ చేయలేదు. 100, 200 ఎకరాల ప్రభుత్వ భూముల్ని అమ్మినా, వారిని ఐ.పి.సి. 420 సెక్షన్ క్రింద knowning fully well that the land belong to the Government. ఎవరయితే అమ్ముతారో వారి మీద సెక్షన్ 420 క్రింద కేసు పెడతారా? ఇంతవరకు ఎప్పుడైన ఒక్క కేసు అయినా పెట్టారా? తరువాత, పది మంది చేతులు మారిన తరువాత వారి మీద ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ క్రింద కేసులు పెట్టి, వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. కాని మొట్టమొదటిసారిగా కబ్జా చేసిన వారి దగ్గర నుండి, ఎవరయితే మొదటిసారిగా ప్రభుత్వ భూముల్ని ఆక్రమించికొని, ప్లాట్లుగా విభజించి అమ్ముకొంటారో, వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడం లేదు. వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం లేదు. ఆ విధంగా చేసినట్లయితే ప్రభుత్వ భూముల ఆక్రమణ, అమ్మకాలు ఆగిపోతాయి. ఆ చర్యల్ని ప్రభుత్వం తీసుకొంటుందా? ఫైనల్‌గా ఒకటి, రెవిన్యూ, ఎండోమెంట్స్ డిపార్టుమెంట్స్ పోటీ పడుతున్నాయి - కేసులు పెట్టుకోవడానికి. ఈ రెండు డిపార్టుమెంట్లకు ప్రిన్సిపాల్ సెక్రటరీ ఒకడే. ఈ రెండు డిపార్టుమెంట్ల మధ్య

ఉన్న సమస్యలను పరిష్కరించుకొనేందుకు రెండు డిపార్టుమెంట్సు సెక్రటరీస్‌ని ఒక దగ్గర కూర్చోపెట్టి సమస్యలను పరిష్కారం చేయలేరా? ఈ రెండు డిపార్టుమెంట్ల మధ్య ఉన్న గొడవల్ని ఆసరాగా తీసుకొని, మధ్య వాళ్ళు వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం మీ దృష్టికి తీసుకొని వచ్చినా, ఇప్పటికీ, ఆ రెండు డిపార్టుమెంట్ వాళ్ళు హైకోర్టు అని, ఇంకా పై కోర్టు అని పోతున్నారు. కాబట్టి మధ్య దళారీల చేతుల్లోకి పోతున్న ప్రభుత్వ భూముల్ని కాపాడుకోకుండా ఈ రెండు డిపార్టుమెంట్ల మధ్య గొడవల్ని ఇలా కంటిన్యూ చేస్తూనే ఉంటారా? అది చెప్పగలుగుతారా?

ఛైర్‌పర్సన్:- సభ్యులందరూ మాట్లాడటానికి అవకాశం ఇస్తే ఛైర్‌లో ఉన్నవారు మంచివారని లేకపోయినట్లయితే కాదని - ఆ విధంగా మోటివ్స్ యాట్రిబ్యూట్ చేయడం - it is not advisable.

శ్రీ జి. హనుమంతరావు (లక్సెట్టిపేట):- మేడమ్ స్పీకర్‌గారు, పరిపాలనపరంగా మండలాల్ని విభజించి, ఆ విధంగా ప్రజల దగ్గరకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో గతంలో చేసిన నిర్ణయం ప్రకారం ఇప్పుడు జిల్లాలను కూడ విభజించి, ఈ అడ్మినిస్ట్రేటివ్‌ను టోన్-అప్ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ముఖ్యంగా మా అదిలాబాద్ జిల్లానే తీసుకొంటే, కొన్ని గ్రామాల నుండి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు పోవడం కూడ చాల కష్టంగా ఉంది. దాని కన్న రాష్ట్ర రాజధానికి రావడం సులభతరంగా ఉంది. ఈ పరిస్థితుల్లో అదిలాబాద్ జిల్లాను విభజించి, మంచిర్యాల అనే మరో జిల్లాను ఏర్పాటు చేయవలసిందిగా అక్కడి ప్రజానీకం అనేకసార్లు కోరుకోవడం జరిగింది. దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

రెండవది, ఈ సంవత్సరం వర్షపాతం చాల తక్కువగా ఉంది. ఇదివరకు వేసిన బోర్లుకు నీటిమట్టం అందకుండా పోయింది. అక్కడి జిల్లా కలెక్టరు రిపోర్టు ప్రకారం అక్కడి హ్యాబిటేషన్ ప్రకారం చూస్తే బోర్లు చాల ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. కొత్తగా బోర్లు వేసే పరిస్థితి లేదు అని వారు అంటున్నారు. అక్కడ త్రాగునీటికి చాల ఇబ్బందికరంగా ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ఆలోచిస్తున్నదో ప్రభుత్వం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు (భీమునిపట్నం):- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఆనందపురం వంటి మండలాల్లో కూడ సబ్-ట్రెజరీ కార్యాలయాలకు స్టాఫ్స్ వేయకపోవడం వల్ల ట్రెజరీ ఆఫీసులు లేకుండా పోతున్నాయి. అలాగే నా నియోజక వర్గంలో చింతలవలస, మచ్చర్లవలస బోను వంటి ఆరు గ్రామాలున్నాయి. వాటిని ఇంకా టేకోవర్ చేసుకోలేదు. దాని వల్ల ఆ గ్రామాల్లోని ప్రజలకు పాస్‌పుస్తకాలు, పట్టాలు ఇవ్వకపోవడం వల్ల వారు ఎటువంటి లోన్లను తీసుకోలేని పరిస్థితిలో వున్నారు.

12.40 మ. అవి టేకేన్ ఓవర్ చేసుకోవాలంటే అక్కడ కలెక్టరు, రెవిన్యూ అధికారులు సెక్షను 9 - ఎ ను ఎమెండు చేయాలని అంటున్నారు. గౌరవ మంత్రిగారి దృష్టికి కూడా

తెచ్చాము. తెచ్చినప్పటికీ చాలా సంవత్సరాల నుంచి యిది పెండింగు వుంది. దీనికి అవసరమైతే సర్వేన్ లెజిస్లేషన్ చేసి అయినాసరే వారికి పాసుబుక్సు, పట్టాలు యిచ్చేలా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య:- మేడమ్ స్పీకర్, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది జి.ఓ. 508కి సంబంధించింది. ఈ జి.ఓ. విడుదల చేసి సుమారు రెండు సంవత్సరాల కాలం అవుతోంది. పట్టణ ప్రాంతాలలో 10-15 సంవత్సరాల నుంచి నివాసం వుంటున్న పేద ప్రజలకు పట్టాలు యిచ్చే ఈ జి.ఓ. యింతవరకూ యింప్లిమెంటు కాలేదు. వందలాదిమంది అప్లయి చేశారు, వారు నివాసం వున్నచోట పట్టాలు యివ్వాలని. నివాసం వున్న వ్యక్తులు పేదవారైతే ఉచితంగాను, కొంచెం ఆర్థిక స్థోమతు వుంటే విలువ కట్టి యివ్వాలని ఈ జి.ఓ. యిచ్చారు. పట్టణ ప్రాంతంలో నా నియోజకవర్గం మచిలీపట్టణంలో యింతవరకూ రెవిన్యూ డిపార్టుమెంటు గానీ, మునిసిపల్ అధికారులు గాని దీని మీద ఏ మాత్రం సర్వే నిర్వహించలేదు. అడిగితే, సర్వేయరు లేడని చెబుతున్నారు. మరో విషయం ఏమిటంటే, పట్టణప్రాంతాలలో హౌస్ స్కీము విషయంలో చాలా తీవ్రమైన సమస్య ఉంది. చాలా మంది సభ్యులు చెప్పారు. ఎవరైనా ఒక భూమి యజమాని భూమిని యివ్వడానికి విల్లింగ్‌నెస్ తెలిసినప్పటికీ అక్కడ వున్న విలువ రెవిన్యూ అధికారులు ఎకరానికి రూ. 30 వేలో 40 వేలో నిర్ణయిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో వాటి విలువ రూ. 3 లక్షలు లేక 4 లక్షలు వుంది. ఈ విధంగా అయితే పేదప్రజలకు పట్టాలు యివ్వగలుగుతామా? నిబంధనలు సడలించి వేల్యూ పెంచకపోతే పేదప్రజలకు న్యాయం చేయలేము. ఇది పరిశీలించాల్సిందిగా రెవెన్యూ మినిస్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- అధ్యక్షా, ఒరిస్సాకు, ఆంధ్రాకు మధ్యలో కొన్ని గ్రామాలు యింకా కోర్టు పరిధిలో వుండి, వివాదాస్పదంగా వున్నాయి. అలాగే మా ఏజెన్సీ ఏరియాలో ముఖాసాముటాలు 7 గ్రామాలున్నాయి. నేను 1989 నుంచి శాసనసభ్యుడిని. ప్రతి సంవత్సరం ఈ 7 ముఖాసాముటాలూ కోర్టులో వున్నాయని చెబుతున్నారు. కాని ఈ సంవత్సరం మాత్రం ఈ 7 గ్రామాల గురించి ప్రస్తావనే లేదు. అందులో గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి పట్టాలు లేవు. ఈ విషయాన్ని ఏ విధంగా పరిష్కరించబోతున్నారు? పట్టాలు యిస్తారా? రెండవది, గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు సెటిల్మెంటు పట్టాలు యిచ్చారు. పట్టా పాస్‌బుక్స్ యిచ్చారు. కాని టైటిల్ డీడ్సు యివ్వలేదు. ఇక మూడవది, రాష్ట్రం మొత్తం మీద ల్యాండు సీలింగు భూములున్నాయి. వాటికి సీలింగు నోటీసు యివ్వగానే భూమి యజమాని కోర్టుకు పోయి స్టే తెచ్చుకుంటున్నాడు. స్టే వుండగానే భూమి అమ్ముకుంటున్నాడు. ఇటువంటి ల్యాండు సీలింగు భూములను ఏ విధంగా రక్షించబోతున్నారు?

శ్రీ వి.అబ్బయ్య (ఎల్లందు):- అధ్యక్షా, వీకర్ సెక్షన్స్‌ను హౌసింగు విషయంలో మంచి స్కీము వుంది. ప్రధానంగా 9 జిల్లాలలో ట్రైబల్ ఏరియాల్లో వాస్తవంగా హౌస్ పట్టాలు ట్రైబల్‌కు తప్ప యితరులకు యివ్వకూడదని అనటం వల్ల నా నియోజకవర్గంలో

చాలా యిబ్బందులు వస్తున్నాయి. గతంలో జి.ఓ. తెచ్చారు. 12 సంవత్సరాలు నివాసం వున్నవాళ్ళకు యివ్వాలని. కాని ఆ జి.ఓ. యింప్లిమెంటు కాకపోవడం చేత యిబ్బందిగా వుంది. రెవెన్యూ మినిస్టరుగారు దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

రెండవది, అర్బన్ ఏరియాలో ల్యాండు యిప్పటికే ఆక్రమించుకోవడం జరిగింది. అక్కడ ఎవరికైనా పట్టాలివ్వాలంటే యిబ్బంది వుంది. ప్రధానంగా ఇల్లెందు, కొత్తగూడెం, సింగరేణి ప్రాంతాలలో ఒక ప్రాబ్లెం వుంది. సింగరేణి వారు 90 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నారు. లీజు అయినప్పటికీ గవర్నమెంటుకు హేండోవరు చేయకపోగా, ఎవరికైనా పట్టా యివ్వాలంటే, జాయింటు సర్వే చేయాలంటున్నారు. ఇది బర్నింగ్ యిష్యూ. రెవెన్యూ మినిస్టరుగారు దీనికి కరెక్టుగా సమాధానం చెప్పాలి.

శ్రీ హెచ్. అప్పయ్య దొర (టెక్కలి):- మేడమ్ ఛైర్‌పర్సన్, వజ్రపుకొత్తూరు మండలంలో అన్ని గవర్నమెంటు ఆఫీసులు కట్టారు. సబ్ రిజిస్ట్రారు ఆఫీసు కూడా కట్టేరు. కాని యింతవరకూ సబ్‌రిజిస్ట్రారును వేయలేదు. దానిని పోలీసు స్టేషనుగా మార్చమంటే ప్రొటెక్షను లేదని, చేయలేమని అంటున్నారు. ఇదిట్లా వుంది. ఇనాగరేషను అయిపోయి ఇప్పటికి 6 మాసాలయ్యింది. సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు మాత్రం వుంది, సబ్ రిజిస్ట్రారు లేడు. రిజిస్ట్రేషన్లు యిక్కడ జరగడం లేదు. వజ్రపుకొత్తూరు నుంచి ప్రజలు సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.

రెండవది, మంత్రిగారు ఒక విషయం మనవిచేశారు, రూ. 400 కోట్ల నుంచి రూ.600 కోట్లకు రిజిస్ట్రేషను ఛార్జీలు పెంచగలిగామని, వసూలు చేయగలుగుతున్నామని సంతోషం. ఒక్క విషయం. రిజిస్ట్రేషను ఆఫీసులో, మీరు పెంచిన ఆ రూ. 200 కోట్లూ డ్రైరెక్టరు నుంచి సబ్‌రిజిస్ట్రారు వరకూ పోతున్నాయన్న విషయం మీకు తెలుసా? దీనిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? పేద ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. రిజిస్ట్రేషను ఛార్జీలు పార్టీలు రెండూ సమానంగా పంచుకుంటారు. పేదవాడే భూమి అమ్ముతాడు, ధనవంతుడు అమ్మడు. అమ్మిన వాడు కూడా నూరు కోట్లు సంవత్సరానికి కట్టే పరిస్థితులు వున్నాయి. దీని మీద మినిస్టరుగారు ఆలోచించాలి.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- మేడమ్ స్పీకర్, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారికి మనవిచేసేది, ప్రతి సంవత్సరం ఫైర్ విక్టిమ్స్ కోసం జిల్లాకు కొన్ని హౌసులు మంజూరు చేయడం జరుగుతోంది. అయితే జిల్లా కలెక్టర్లు ఈ యివ్వడం విషయంలో యూనిఫారమ్‌గా మెయిన్‌టెయిన్ చేయడం లేదు. 1990లో ఎక్కడ అగ్ని ప్రమాదాలు జరిగాయో ఆ గ్రామాలకు కాకుండా 1992, 1994, 1996 సంవత్సరాలలో కాలిపోయిన గ్రామాలకు మంజూరవుతోంది. దీనివల్ల శాసనసభ్యులకు యిబ్బంది కలుగుతోంది. మా ప్రాంతంలో కంటే తరువాత కాలిపోయిన గ్రామాలకు ఐ.ఎ.వై. కింద గృహాలు మంజూరు అవుతున్నాయి. మా నియోజకవర్గంలో వారు నిలదీసి అడిగితే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. యూనిఫారంగా ముందు కాలిపోయిన గ్రామాలకు

ముందుగా మంజూరు చేయాలని కలెక్టరుగారికి డైరెక్షను యివ్వాలని, అందరు కలెక్టర్లకు యివ్వాలని కోరుతున్నాను.

రేషను షాపుల్లో పేదవాళ్లకు వైట్ కార్డులు యిస్తున్నారు. ప్రతి నెలా మండలంలో ఎమ్మార్వోలు యూనిఫారంగా కోటా రిలీజు చేస్తున్నారు. కాని మండలంలో కొన్ని చోట్ల సహజంగా అక్కడక్కడ మరణాలు సంభవిస్తే, ఆ గ్రామంలో వున్న డీలరుకు ఆ విషయం తెలుస్తుంది. ఆ ఫామిలీ నుంచి రేషను కోరకు ఎవరైనా వెడితేమీ యింట్లో ఫలానావారు చనిపోయారు కనుక 4 కేజీలు తక్కువ యిస్తున్నానని డీలరు చెబుతున్నాడు. కార్డుహోల్డరు కూడా ఒప్పుకుంటున్నాడు. కాని ఆ 4 కేజీలు ప్రభుత్వానికి చెందడం లేదు. డీలరుకు, రెవెన్యూ డిపార్టుమెంటుకు మధ్య ఈ 4 కేజీలు దుర్వినియోగం అవుతున్నాయి. దీనిని సెట్‌రైట్ చేయాలని కోరుతున్నాను.

ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలో హౌసింగ్ ప్రోగ్రాం ప్రభుత్వం యిస్తోంది. ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గంలో వెయ్యి యిళ్ళు ఇస్తున్నారు. అంటే ఆ నియోజకవర్గంలో 3 మండలాలుంటే ఒక్కొక్క మండలానికి 300 లేక 350 గృహాలు మంజూరు చేస్తున్నారు. అయితే రెవెన్యూ డిపార్టుమెంటులో ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చేసరికి, అనగా ఒక సర్వేయరుకు నెలకు, రెండు నెలలకు ఈ 300 యిళ్ళ ఎగ్జిస్టింగ్ హౌసెస్ ఫీజిబిలిటీ యివ్వడానికి సాధ్యపడటం లేదు. రెవెన్యూ వారి చుట్టూ తిరిగి మేనేజ్ చేస్తున్నారు. మిగిలినవారికి ఈ ప్రోగ్రాం డిలే కావడానికి ఫీజిబిలిటీ రిపోర్టు అనుకున్న సమయానికి రాకపోవడమే కారణం అవుతోంది. దానికి కూడా టైం బౌండు ప్రోగ్రాం నిర్ణయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

రిజిస్ట్రేషన్లు వున్నాయి. ఇవి అర్బన్ ఏరియాలో ఒక విధంగా వుంటున్నాయి. పాలకొండ మేజర్ పంచాయితీలో రిజిస్ట్రేషను ఛార్జీలు ఎక్కువగా వున్నందువల్ల, రిజిస్ట్రేషను చేసుకోవాలంటే మనం కొనే దానికన్నా రిజిస్ట్రేషను ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయి. అందువల్ల బినామీ ట్రాన్సాక్షన్సు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఆర్.ఓ.ఆర్ పద్ధతిలో బ్యాక్ డేట్స్‌తో రిజిస్ట్రేషను చేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం వస్తోంది. రెవెన్యూ మంత్రిగారు దీనిని సెట్‌రైట్ చేయాలి.

12.50 మ. శ్రీ టి.డి. నాగరాజారెడ్డి (నల్లమడ):- అధ్యక్షా, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని మూడు క్లారిఫికేషన్లు అడుగదలచుకొన్నాను. ప్రభుత్వం రెవిన్యూ డివిజన్లు ప్రారంభించబోతున్నారా? లేకపోతే ఆ ఉద్దేశ్యం ఉందా? ప్రారంభించితే ఎప్పుడు ప్రారంభిస్తారు? వీటిలో రెండు నియోజకవర్గాలు కలిగి, మండలాలు ఉన్న కదిరిలో రెవిన్యూ డివిజన్ ప్రారంభించే ఉద్దేశ్యం ఉందా? ప్రభుత్వ భూములలో ఇండ్లు కట్టుకొన్న వారికి పట్టాలు ఇస్తున్నాము. చాలా సంవత్సరాలుగా ప్రైవేటు పట్టా భూములలో కట్టుకొన్న వారికి ఎడ్వర్స్ పొజీషన్ ద్వారా టైటిల్ వస్తుంది. ఇటువంటి

వారికి ఎన్‌జాయిమెంట్ పట్టాలు, సర్టిఫికెట్లు ఇస్తారా? మూడవది ప్రతి నియోజకవర్గం లోనూ సబ్‌ట్రెజరీలను నిర్మించడానికి పునాదులు వేశారు. వాటికి నిధులు కేటాయించి నిర్మిస్తారా? అందులో సిబ్బందిని కూడా నియమి - సబ్‌ట్రెజరీ పనిచేసేట్లు చేస్తారా? ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే, మావద్ద నాన్ ట్రైబల్ భూములు నాన్ ట్రైబల్స్ కొనడానికి లేదు. అక్కడ ఐటిడిఏల ద్వారా వివో ఎకరం రూ. 5 వేల కంటే కొనడానికి లేదు. కమతం ఎకరానికి రూ. 500 వస్తే ఎకరం రూ. 5 వేలకు అమ్మాలి. ఏజెన్సీ ఏరియాలలో మార్కెట్ రేటు చూసి చాలా మంది ట్రైబల్ రైతులు అవి కొనడానికి ముందుకు వస్తున్నారు. అయితే గేదె కంటే పలుపు రేటు ఎక్కువ అన్నట్లుగా రిజిస్ట్రేషన్ ధరలు చాలా ఎక్కువగా వున్నాయి. ఇటువంటి దానిని సవరించి నాన్ ట్రైబల్స్ భూములు అమ్ముకోడానికి అవకాశం ఇస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడం స్పీకర్, చాలా మంది గౌరవసభ్యులు అనేక విషయాలపైన, ముఖ్యంగా సుబ్బరాజుగారు, మాట్లాడుతూ వివరాలు అడిగారు. మేడం నేను ఆన్సర్ ఇచ్చిన తరువాత చాలావరకు క్లారిఫికేషన్లకు సమాధానాలు వస్తాయి. తరువాత ఇంకేమయినా ఉంటే చెబుతాను. సుబ్బరాజుగారు అర్బన్ ఏరియాలలో పట్టాల గురించి ఎస్సైయిన్‌మెంట్ కమిటీల గురించి అడిగారు. ప్రోటోకాల్ ఎంఆర్‌వోల గురించి కూడా అడిగారు. ఎసయిన్‌మెంట్ కమిటీలు రూరల్ ఏరియాలలో వున్నాయి గానీ అర్బన్ ఏరియాలలో లేవు. అర్బన్ ఏరియాలలో పట్టా సర్టిఫికెట్ల గురించి చాలా చిక్కులు వుంటాయి. అనవసరపు కాంట్రవర్సీ అవుతుందని గవర్నమెంట్ ఆలోచన చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకొన్నది. ప్రోటోకాల్‌కు సంబంధించి కొంతమంది స్టాఫ్‌ను పెంచాలని అనుకొన్నాము. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి వంటి వివిపిలు వచ్చే ప్రాంతాలలో రెగ్యులర్ ఎంఆర్‌వోలకు ఇబ్బంది ఉంది కాబట్టి కొంతమంది స్టాఫ్‌ను పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను. ఫైర్ యాక్సిడెంట్స్ కాంపెన్సేషన్ కూడా పెంచాలని కోరారు. దానికి కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. దాని ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. పత్తిరైతుల విషయంలో గానీ మిగతా విషయాలలో గానీ కొన్ని సందర్భాలలో ఇన్స్యూరెన్స్ ఇప్పించాము. దీని విషయం కూడా ఆలోచిస్తాము. గౌరవనీయులు రాఘవరెడ్డిగారు బంజరుభూములు పేదలకు పంచుతారా అని అడిగారు. చాలావరకు బంజరుభూములు పంచడం జరిగింది. చాలావరకు బంజరు భూములు పంచాము. మిగతావాటిని 6 నెలలోగా ఎక్కడవున్నా ఖచ్చితంగా పంచడానికి ప్రయత్నం చేస్తాము, లాస్ట్‌టైం 50 వేల ఎకరాలకు పైగా పంచినట్లు రికార్డులు వచ్చాయి. ఎస్సైయిన్‌మెంట్ కమిటీలకు గౌరవ సభ్యులే అధ్యక్షులు కనుక వారు ఏర్పాటు చేయాలి. ఆర్‌డివోలు కన్‌వీనర్‌గా వుంటారు తప్ప ఛైర్మన్‌గా గౌరవ శాసనసభ్యులు ఉంటారు కనుక కమిటీ ఏర్పాటుచేసి వారి పరిధిలోని ప్రభుత్వభూములను ఐడెంటిఫై చేయండి. దాని ప్రకారం ఎసయిన్‌మెంట్ కమిటీ మీటింగ్ పెట్టుకొని భూములు పంచితే బాగుంటుందని గౌరవ శాసన సభ్యులను కోరుతున్నాను. దీనివలన చాలామంది పేద ప్రజానీకానికి లాభం కలుగుతుంది.

పాస్ పుస్తకాలు పేదలకు ఇస్తారా అని అడిగారు. మా రికార్డుల ప్రకారం ఎలిజిబుల్ పీపుల్‌కు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. వెరిఫై చేసినప్పుడు ఇంకా ఇవ్వాలని తేలింది. పాస్‌బుక్స్ లేవని జిల్లా కలెక్టర్లు చెబుతున్నారు. అవి ప్రింట్ చేసుకొని జిల్లాస్థాయిలో ఎలిజిబుల్ ఉన్నవారికి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాము. ఆ విధంగా ఆ కార్యక్రమం కొనసాగిస్తారు. ఈనాం ల్యాండ్ విషయం మీరు చూస్తున్నారు. గత 2 సంవత్సరాలలో ఈనాం. ల్యాండ్స్ 50 వేల ఎకరాల వరకు పట్టాలు ఇచ్చాము. మీ ద్వారా శాసనసభ్యులకు వాగ్దానం చేస్తున్నాను. ఖచ్చితంగా 6 నెలల్లోగా ఈనాం భూములు పూర్తి చేయాలి. ఆర్‌డివోలు వారి పరిధిలోని భూములు సెటిల్ చేయకపోతే వారి మీదనే జవాబుదారీ తనం వచ్చేట్లు ఏర్పాటు చేస్తాను. ఖచ్చితంగా పూర్తి చేయిస్తాను నిరుపేదలు ఈనాం భూములలో వున్నారు. వారికి పట్టాలు లేక లోన్స్ తీసుకోడానికి ఇబ్బంది పడుతున్నారు కనక, ఈ మధ్య ఎలక్షన్లు రావడంతో లేటు అయింది. వీటిని 6 నెలల్లో ఇచ్చేట్లుగా ఏర్పాటు చేస్తానని తెలియజేస్తున్నాను. విలేజి సర్వెంట్ల గురించి అడిగారు. వారివి రెండు డిమాండ్లు వున్నాయి. విలేజి సెర్వెంట్లలో ఎలిజిబుల్ వున్నవారిని విఏవోలుగా తీసుకోడానికి ఆర్డర్స్ ఇస్తాను. రంగారెడ్డి జిల్లాలో కూడా ఆ విధంగా ఐడెంటిఫై చేశాము. మిగతా కలక్టర్లు అందరికీ ఎలిజిబులిటీ గురించి ఆర్డర్లు పంపుతాను. వారు కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు. అది ఇచ్చి పంపుతాను. ఇదే పద్ధతిలో అన్ని జిల్లాలలో చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరుగు తుంది. డ్రింకింగ్ వాటర్ గురించి అడిగారు. జిల్లాకు రూ. 50 లక్షలు ప్రస్తుతం రిలీజ్ చేశాము. అది సరిపోకపోతే ఖచ్చితంగా ఎక్స్‌ట్రా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా డ్రింకింగ్ వాటర్ సమస్య లేకుండా చర్యలు తీసుకొంటాము. నిధులు కావాలంటే తప్పకుండా రిలీజ్ చేస్తామని తెలియజేస్తున్నాను. బాల్‌రెడ్డిగారు రిలీఫ్ ఫండ్ గురించి అడిగారు. లెక్కలలో రూ. 100 కోట్లు సిఎం రిలీఫ్ ఫండ్ గురించి అడిగారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన లోన్ కూడా కలుపుకొని లెక్క రూ. 12 వందల కోట్లకు కుదిర్చారు. నా దగ్గర ఆ టోటల్ ఎకౌంట్ ఉంది. అది ఇస్తాను. స్పీకర్‌గారు అంగీకరిస్తే దానిపై షార్ట్ డిస్కషన్‌కు రెడీగా వున్నాను. సిఎం రిలీఫ్ ఫండ్, వరల్డ్ బ్యాంకు లోను డీటెయిల్స్ అన్నీ నేను ఇస్తాను. అవన్నీ ఆ డిమాండ్లలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

1.00 మ. చాలా డిటేల్స్ ఉన్నాయి. వివరించాలంటే అరొక గంట సేపు అవుతుంది. అవి అన్ని వారికి ఇస్తాను. షార్ట్ డిస్కషన్ సందర్భంగా చర్చ చేయవచ్చని తెలియజేస్తున్నాను. లక్ష్మీపార్వతిగారు స్పెసిఫిక్‌గా కరీంనగర్ ల్యాండ్ గురించి చెప్పారు. ఆ విషయం కలెక్టర్‌కి చెప్పాను. ఆ విషయం మరొకసారి పరిశీలిస్తాను. రిలీఫ్ ఫండ్ గురించి వారు ప్రస్తావన చేశారు. ఇంతకుముందు చెప్పినట్లు టోటల్‌గా డిటేల్స్ ఉన్నాయి. ఇస్తాను. దాని మీద షార్ట్ డిస్కషన్ ఉంది. ఒక్కొ హెడ్స్‌పైన ఆ వివరాలు అవసరం కాబట్టి అవి తప్పకుండా గౌరవ సభ్యులకు ఇస్తాను.

చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, గ్రామాలు, గ్రామపంచాయితీలని, రెవిన్యూ గ్రామాలను కో–టెర్మినస్ చేస్తే బాగుంటుందని సూచనలు చేశారు. ఈనాడు 28,000 రెవెన్యూ గ్రామాలు, 19,000 వరకూ గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వాటిని కోటర్మినస్ చేయాలంటే, చాలావరకు ఇవి కలిసే ఉన్నాయి. కొన్ని కలిసి లేవు. హ్యాబిటేషన్‌లేని రెవెన్యూ

గ్రామాలు ఉన్నాయి. వాటిని గుర్తిస్తున్నాము. సాధ్యమయినంతవరకూ వాటిని కోటర్మినస్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ల్యాండ్ అక్విజిషన్ యాక్టు తీసుకురావాలని చెబుతున్నారు. దీని మూలంగా ఈనాడు అనేక వందలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం పోతోంది. దానిపై సమగ్రమయిన చట్టం తీసుకురావాలని ఉంది. అందులో ఏమి తీసుకోవాలనేది వైట్‌పేపర్ ఈ సమావేశాల్లోనే పెట్టాలని అనుకొన్నాము. అధికారులందరి అభిప్రాయాలు సేకరించాము. గౌరవసభ్యులందరికి ఒక డ్రాఫ్టు పాలసీని ఇవ్వడం జరుగుతుంది. దాని మీద అందరి అభిప్రాయాలు చెప్పమనండి. ఈ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందని అంటే శ్రీశైలం ప్రాజెక్టు కోసం 6 కోట్ల రూపాయల ప్రొవిజన్ ల్యాండ్ అక్విజిషన్‌కి మొదట్లో పెట్టాము. రూ. 800 కోట్లు పేమెంట్ చేశాము. ఇప్పటికి అది తేలడం లేదు. ఈ సమస్య ఇంకా కొనసాగుతోంది. చాలా లొసుగులు ఉన్నాయి. ప్రజా ధనం చాలా దుర్వినియోగం అవుతోంది. దాని మీద వారి సూచనలు ఇవ్వాలి డ్రాఫ్టు పాలసీని గౌరవసభ్యులకు అతి త్వరలో ఇస్తాము. బయట చాలా మంది నుండి సూచనలు తీసుకున్నాము. కాంప్రెహెన్సివ్ యాక్టు తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. త్వరలో వీరికి ఇస్తాము.

అర్బన్ ఏరియాలో త్రాగునీరు గురించి వారు అడిగారు. ఇప్పటికే రూ. 16 కోట్లు ఇవ్వడం జరిగింది. ఎప్పుడూ అంత పెద్ద ఎత్తున అర్బన్ ఏరియాలో ఇవ్వలేదు. కరువు ఉన్న అర్బన్ ఏరియాలో ఇంకా అదనంగా నిధులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. రెగ్యులర్‌గా ఫండ్స్ వారి డిపార్ట్‌మెంట్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. గౌరవసభ్యులు పురుషోత్తమరావుగారు క్రొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తారా అని అడిగారు. ప్రస్తుతం అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఆ అవసరం ఉంది. అదిలాబాద్, చిత్తూరు చాలా పెద్ద జిల్లాలు ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేయాలి. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితిలోనూ లేదు. రెవెన్యూ గ్రామాల గురించి చెప్పారు. ఇంతకుముందె చెప్పాను. ట్రైబల్ ఏరియాలో కొన్ని ప్రత్యేకమయిన ట్రైబ్స్ ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేయాలి. ట్రైబల్, నాన్ ట్రైబల్ ప్రాబ్లమ్స్ తెలుసు. వాటి గురించి సమగ్రంగా ఆలోచన చేయాలి. ఇక కుల ధృవీకరణ పత్రాల గురించి వారు అడిగారు. ఇంటిగ్రేటెడ్ క్యాస్టు సర్టిఫికెట్స్ ఇస్తున్నాము. కొన్ని కమ్యూనిటీస్‌కి సంబంధించి సమస్యలు ఉన్నాయి. వాటిని జిల్లా కలెక్టర్ లోకల్‌గా అక్కడ పరిశీలిస్తున్నారు.

పురుషోత్తమరావుగారు 'కందిపంట' గురించి అడిగారు. అవి అక్కడ పాడైపోయాయి. అందుకుగాను క్లియర్‌కట్‌గా ఉత్తర్వు జారీ చేశాము. ఆ విధంగా పాడైపోయిన ప్రాంతాలలో రైతులకు డబ్బులు ఇస్తున్నాము. చాలా జిల్లాల్లో ఇచ్చాము. వారి జిల్లా సంగతి కలెక్టర్‌కి తెలియజేస్తాను. వారికి కూడా ఇవ్వమని చెబుతాను. రాజిరెడ్డిగారు మాట్లాడుతూ, చట్టాల గురించి చెప్పారు. తెలంగాణాలో ఒక చట్టం, ఆంధ్రలో-ఒక చట్టం అన్నారు. మా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 138 చట్టాలు ఉన్నాయి. అందులో చాలా కన్‌ఫ్యూజన్ ఉంది. కొన్నయితే కాలం పూర్తయిపోయినవి ఉన్నాయి. ఒకే విధంగా అన్ని ప్రాంతాలకి సంబంధించిన చట్టాలు అతి త్వరలో తేబోతున్నాము. ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశాము. రెండు మూడు సమావేశాలు జరిగాయి. లీగల్

కమిటీని కూడా ఏర్పాటు చేశాము. రెండు మూడు సమావేశాలు జరిగాయి. లీగల్ ఎక్స్‌పర్ట్సు సీనియర్ ఐ.ఎ.ఎస్ రిటైర్డ్ అధికారి ఉన్నారు. వారు అందరూ చర్చించడం జరిగింది. మాన్యువల్స్, యాక్ట్సు అతి త్వరలో సభ ముందుకు తెస్తాము. అవి సరళంగా ఉంటాయి. ప్రజలకు, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా, అన్ని పార్టీలకు వర్తించే విధంగా, ఈ చట్టాన్ని తెస్తామని తెలియజేస్తున్నాను.

అటవీ భూమి, ప్రభుత్వ భూమి మధ్యలో ఈనాడు విభేదాలు ఉన్నాయి. ఫారెస్ట్ కన్‌జర్వేషన్ యాక్ట్ లేక చాలా మంది పేద వారు దున్నుకుంటున్నవారు, ఫారెస్ట్ అధికారులు అది తమ భూమి అని అంటున్నారు. కన్‌జర్వేషన్ యాక్ట్‌కి ముందుగా వచ్చిన వాటికి పట్టాలు ఇచ్చారు. పేదప్రజలకు హ్యాండోవర్ చేయాలని స్పష్టంగా చెప్పాము. జాయింట్ సర్వే చేయాలని ఉంది. అందుకుగాను జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. కొన్ని జిల్లాల్లో అయింది. మిగతా జిల్లాల్లో జరుగుతోంది. కొందరు కోర్ట్ కేసుల గురించి అడిగారు. చాలా సంవత్సరాలు అయింది, సెపరేట్‌గా ఒక బెంచ్ పెట్టమని హైకోర్ట్‌ని అడిగాము. సాధ్యంకాదని హైకోర్ట్ చెప్పడం జరిగింది. ఒక్కో బ్యాచ్‌గా తీసుకుంటూ డిస్‌పోజ్ చేస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆ విధంగా ప్రయత్నం చేశాము. ఆ విధంగా వాటిని త్వరగా డిస్‌పోజ్ చేయడం జరిగింది. సిమిలర్ కేసులు ఉన్నాయి కాబట్టి ఒక బ్యాచ్ క్రింద వేసి డిస్‌పోజ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

ఇనాం ల్యాండ్స్, మొదలయిన వాటి గురించి అడిగారు. ఇంతకుముందే చెప్పాను. ఒకవేళ పట్టాలు ఇస్తే పాస్‌బుక్స్ ఇవ్వడంలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఆ విధంగా జరుగుతుందని తెలియజేస్తున్నాను. బాబూరావుగారు మాట్లాడారు. కొన్ని గ్రామాలు, మండలాల గురించి అన్నారు. ఒక గ్రామం మరొక మండలంలో కలపడానికి విల్లింగ్‌నెస్ ఇచ్చినట్లయితే రెండు మండలాలలో ఒకవేళ తీర్మానం చేస్తే ఈ గ్రామాన్ని అందులోకి కలపడానికి ఏ సమస్య లేదు. కాని వారు అందుకుగాను తీర్మానం చేయాలి. అప్పుడు అలా చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ విధంగా కొన్ని స్పెసిఫిక్ కేసులు ఉన్నాయి. ఆ విధంగా వారికి చేశాము. అలాంటిది ఏమయినా ఉంటే మండల కమిటీలో ఖచ్చితంగా తీర్మానం అవసరం. ఆ తీర్మానం పంపించినట్లయితే తప్పకుండా గ్రామాన్ని మార్చడానికి ఎటువంటి అభ్యంతరాలు ఉండవు. క్రొత్త డివిజన్ సంగతి వారు అడిగారు. ఇప్పటికి 4 డివిజన్లు చేశాము. మిగతావి కొన్ని చేయాలని ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయి. ఆ డివిజన్ల పేర్లు చెప్పమంటే చెబుతాను. అవన్నీ పరిశీలనలో ఉన్నాయి.

భారతిగారు మండలాల సర్వే గురించి అడిగారు. స్పెసిఫిక్‌గా ఒక గ్రామం గురించి అడిగారు, ఎస్.టి.లకు హౌజ్ సైట్స్ పట్టాలు ఇచ్చారు గాని పొసెషన్ ఇవ్వలేదని అన్నారు. పట్టాలు ఇవ్వవలసిందిగా అడిగారు. గ్రామాల స్పెసిఫిక్ పర్టికులర్స్ ఇవ్వమనండి. స్వయంగా కలెక్టర్‌కి వ్రాసి వారికి అందేటట్లు ఏర్పాటు చేస్తాను. కమాండ్ ఏరియాల్లో కొన్ని సెస్సులు కలెక్ట్ చేస్తున్నారని అన్నారు. అది మా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ సెస్

కాదు. కమాండ్ ఏరియాలో మాత్రమే సెస్ కలెక్టు చేస్తున్నారు. అయినా కూడా కనుక్కొంటాను. అసలు ఎంత, ఏమి అనేది గౌరవసభ్యులకు తెలియజేస్తాను.

1.10 మ. రమేష్‌బాబుగారు పేద వారికి పట్టాలు ఇవ్వాలన్న విషయమై చెప్పారు. ఇది సమంజసమైన కోరికే. ప్రభుత్వ భూమి ఉంటే ఇస్తున్నాము. అర్బన్ ఏరియాలలో ల్యాండ్ కొనుగోలు చేసి ఇవ్వాలంటే కోట్లాది రూపాయలైనా సరిపోవు. దీంతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రీజనబుల్ రేటు ఉంటే తీసుకోవచ్చు. 5 లక్షలకో 10 లక్షలకో తీసుకోవాలంటే ....

శ్రీమతి పి. భారతి:- రీజనబుల్ రేటంటే?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- రీజనబుల్ రేటు గురించి సాంఘీక సంక్షేమ శాఖ వారితో మాట్లాడతాను. సాంఘీక సంక్షేమ శాఖ వారితో చెప్పి పర్చేజ్ చేసేటట్లు చూసి చర్యలు తీసుకొంటాము. వాటర్ ట్యాక్సు గురించి సభ్యులు అడిగారు. ఈ వాటర్ ట్యాక్సు విషయంలో సాధ్యమైనంత వరకు క్యాబినెట్‌కి వచ్చినవి ఛేంజస్‌కి కన్వర్షన్ ఇవ్వడం జరుగుతుంది. హైకోర్టులో స్టే ఉన్నందున కన్వర్షన్ ఇవ్వడం లేదు. భూస్వాములు భూములు దున్నుకొంటున్నారని చెప్పారు. స్పెసిఫిక్‌గా ఏమైనా అటువంటివి ఉంటే నా దృష్టికి తీసుకువస్తే యాక్షన్ తీసుకొంటాను. అర్బన్ అగ్లోమరేషన్ విషయమై సభ్యులు శ్రీ ఆంజనేయులు చెప్పారు. ఇందులో చాలా ఇబ్బందికరమైన సమస్యలు ఉన్నాయి. అర్బన్ అగ్లోమరేషన్ క్రింద చాలా ఏరియాలు డిక్లేర్ చేశాము. దీనివల్ల పేద వారికి పట్టాలు ఇవ్వడంలో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి. మా ప్రాంతంలో కూడా సమస్య ఉంది. రివిజన్ ఒకటి పెడతామని అనుకొంటున్నాము. నిజంగా పేద వారుఎన్ని సంవత్సరాల నుండి ఉన్నారో తెలుసుకొని చేస్తామని తెలియజేస్తున్నాను. క్రిమినల్ కేసుల విషయమై సభ్యులు చెప్పారు. ల్యాండ్ గ్రాబింగ్ కేసులు కొంత మంది పైన పెట్టడం జరిగింది. అయినా ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతోంది. ఇంకా కఠినమైన చర్యలు తీసుకొంటే తప్ప ల్యాండ్ గ్రాబింగ్‌ని అరికట్టలేమని చెపుతున్నాను. ఈ చట్టంలో ఇంకా కొన్ని ఛేంజస్ తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. శ్రీ హనుమంతరావుగారు మాట్లాడుతూ కొత్త జిల్లాల గురించి చెప్పారు. అది ప్రభుత్వం దృష్టిలో లేదని చెపుతున్నాను. సభ్యులు శ్రీ అప్పల నర్సింహారాజుగారు సపరేట్ ఆఫీసు విషయం అడిగారు. అది ఫైనాన్సు మినిస్టర్‌గార్కి సంబంధించింది. ల్యాండ్ 9 (ఎ) ప్రకారంగా కొన్ని విషయాలు ప్రస్తావించడం జరిగింది. వీటిని సెటిల్‌మెంట్ కమీషనర్‌తో పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తాను. స్పెసిఫిక్ ఇస్యూ తీసుకురావాలని కోరుతున్నాను. బ్రాహ్మణయ్యగారు జి.ఓ. నెం. 508 గురించి చెప్పారు. ఇది చాలా మంచి జి.ఓ. దీనిని మేమే జారీ చేశాము. దీని ద్వారా చాలా మంది పేద వారికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వారి ప్రాంతంలో జరుగలేదన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అది యింప్లిమెంట్ అయ్యేటట్లు చేస్తానని తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావుగారు ముకాసా భూముల గురించి చెప్పడం జరిగింది. ఈ విషయం కమీషనర్‌తో మాట్లాడి సమస్యా పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను. గిరిజన ప్రాంతాలలో ట్రైబల్, నాన్ ట్రైబల్ అంశాలు చెప్పడం జరిగింది. ఈ విషయం కూడా పరిశీలిస్తాను. ఇందులో ఇబ్బందికరమైన అంశాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం ఈ అంశమై చర్చించడానికి గతంలో షార్ట్ డిస్కషన్ కూడా పెట్టింది. ఒక్కో రాజకీయ పార్టీ ఒక్కో విధానం గురించి చెప్పింది. దీని విషయమై ప్రత్యేకమైన ఆలోచన చేయాల్సి ఉంది. దీని మూలంగా రాష్ట్రంలో చాలా సమస్యలు వస్తున్నాయి. నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోవాల్సి ఉన్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అన్ని పార్టీల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాను. ఈ అంశమై సూచనలు చేయవచ్చని తెలియజేస్తున్నాను సభ్యులు శ్రీ అప్పయ్యదొరగారు సబ్ ట్రెజరీ ఆఫీస్ ఏర్పాటు గురించి అడిగారు. అక్కడ వయబిలిటీ ఉంటే పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కరప్షన్ విషయమై చెప్పారు. ఈ ఆఫీసుల్లో కంప్యూటర్స్ పెట్టిన తరువాత చాలా వరకు తగ్గింది. కంప్యూటరైజేషన్ ద్వారా వాల్యుయేషన్ సర్టిఫికెట్స్, కావాల్సిన సమాచారం కేవలం రెండు నిమిషాల్లోనే వస్తోంది. గంట లోపే రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. కరెప్షన్ విషయంలో ప్రజలు కూడా సహకరిస్తే చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీల గురించి చెప్పారు. వాటిని కూడా పరిశీలిస్తాము. నాగరాజారెడ్డిగారు క్రొత్త డివిజన్స్ గురించి చెప్పారు. నిజంగానే డివిజన్స్ యొక్క అవసరం ఉంది. ఆ విషయమై లిస్ట్ ఇస్తానని తెలియజేస్తున్నాను. బొజ్జిగారు మార్కెటు రేటు ఫైనలైజేషన్ విషయమై చెప్పారు. అక్కడ కూడా ల్యాండ్ టైటిల్స్ పైకి ట్రైబల్స్ నాన్ ట్రైబల్స్ ప్రాబ్లం ఉంది. రేటు ఇంత వరకు చేయలేదు. సాధ్యమైనంత వరకు గౌరవ సభ్యులడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. కాబట్టి గౌరవ సభ్యులందరూ ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ శాఖ డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు క్లారిఫికేషన్ అడుగుటకై నిలబడినారు)

ఛైయిర్ పర్సన్:- నో క్లారిఫికేషన్స్. దయచేసి కూర్చోండి. రిప్లయి బై ఎండోమెంట్స్ మినిస్టర్.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- అధ్యక్షా, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ అన్నది ప్రభుత్వానికి ఎటువంటి భారము లేని డిపార్ట్‌మెంట్. ఈ శాఖ 9 కోట్ల రూపాయలకు పైగా డిమాండ్ సమర్పించింది. జీతాల విషయమై ప్రభుత్వం మొట్టమొదటగా కన్‌సాలిడేటెడ్ ఫండ్ నుండి ఇస్తుంది. తరువాత దేవాలయాల ఆదాయం నుంచి రికవరీ చేసుకొంటుంది. ఈ బడ్జెటు వల్ల ప్రభుత్వానికి ఎటువంటి భారము లేదు. ఈ శాఖకి దాదాపు 3 లక్షల 72 వేల 714 ఎకరాల 14 సెంట్లు భూమి ఉంది. దీంట్లో మాగాణి 82,970 ఎకరాల 36 సెంట్లు, మెట్ట, తోటలు, అడవులు, స్థలాలు అన్నీ కలిపి 3,72,714 ఎకరాల 14 సెంట్లు ఉంది. ఇవి కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్స్ మేనేజ్‌మెంట్‌లో నడుస్తున్నాయి

ఇది ఇండిపెండెంట్ శాఖ. సభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డు యొక్క కాలపరిమితి ఒక సంవత్సరంగా కాక పెంచాలనీ, లేనట్లయితే వారు ఏమీ చేయలేరని తెలిపారు. ఇదే అంశమై కమీషనర్‌గారు 3 సంవత్సరాలు పెంచమని ప్రభుత్వాన్ని కోరారు. ఆ ఫైలు రాగానే మూడు సంవత్సరాలు చేయుట విషయమై ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను వీకర్ సెక్షన్ హౌసింగ్ క్రింద 30 వేల రూపాయలు సరిపోవని 50 వేల రూపాయలకు పెంచమని అన్నారు. కానీ 30 వేల రూపాయలు సరిపోతాయని తెలియజేస్తున్నాను. వీకర్ సెక్షన్స్ కాలనీలలో దేవాలయాలు నిర్మించడం కూడా జరిగింది. టి.టి.డి. ద్వారా 168 కళ్యాణ మండపాలను కూడా పూర్తి చేశాము. ప్రజలు వీటి ద్వారా ఎంజాయి చేస్తున్నారు. 50, 60 నిర్మాణంలో ఉన్నాయి. కొన్ని రిక్వయిర్‌మెంట్ లేక ఆగిపోయాయి. అంటే ఒక ఎకరం ల్యాండ్ తెలంగాణా రాయలసీమలలో అయితే 10 శాతం, సర్కారు జిల్లాల్లో అయితే 20 శాతం ఇస్తే అది శాంక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రిక్వయిర్‌మెంట్ కంప్లయి కాకుండా ఉన్నాయి. ట్రస్ట్‌బోర్డులు కాకుండా వాటిని పూర్తి చేయడానికి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసినా చాలా ట్రస్ట్ బోర్డులు కాన్‌స్టిట్యూట్ చేసుకోలేదు. మిగతావి కాన్‌స్టిట్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. సభ్యులు శ్రీ నరసింహారెడ్డిగారు యాదగిరిగుట్టలో జరిగిన మిసప్రాప్రియేషన్ గురించి చెప్పారు. అది యదార్థమే.

1.20 మ. | ఎందుకంటే అక్కడ మన మాధవరెడ్డి నియోజకవర్గంలో యాదగిరి గుట్టలో

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అది నల్గొండ జిల్లాకు సంబంధించింది. వారి నియోజక వర్గం కాదు.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- సారీ సార్. నల్గొండ జిల్లాకు సంబంధించినది. సిహెచ్. జగన్మోహన్‌రావు అనే రికార్డు అసిస్టెంటు 24 వేల 839 రూపాయలు మిసప్రాప్రియేషన్ చేసిన మాట నిజమే. అతనిని సస్పెండు చేశాము. ఆ అమౌంటును రికవరి చేశాము. లక్ష్మి నర్సయ్య అనే టెలిఫోన్ ఆపరేటర్ కూడా 28,147.20 రూపాయలు మిసప్రాప్రియేషన్ చేశాడు. ఆ అమౌంటు కూడా రికవర్ చేయడం జరిగింది. అతనిని సస్పెండు చేయడం జరిగింది. ఎ. శంకర్ జూనియర్ అసిస్టెంటు ఒక లక్షా 83 వేల రూపాయలు మిసప్రాప్రియేట్ చేశాడు. దానిని కూడా రికవర్ చేయడం జరిగింది. అతనిని సస్పెండు చేశాము. అలాగే తకరయ్య, రికార్డు అసిస్టెంటు 27 వేల 489.50 రూపాయల మిసప్రాప్రియేషన్ చేశాడు, అతనిని సస్పెండు చేయడం, ఆ అమౌంటును రికవర్ చేయడం జరిగింది. అలాగే సుధాకర్ అనే వ్యక్తి 25 వేల 143.70 రూపాయలు అక్రమం జరిపితే అతని నుండి రికవర్ చేయడం జరిగింది. అలాగే కృష్ణయ్య రికార్డు అసిస్టెంటు ఒక లక్ష 92 వేల 83 రూపాయలు అక్రమంగా తీసుకుంటే దానిని గుర్తించి, అతనిని సస్పెన్షన్‌లో పెట్టి, అమౌంటును రికవర్ చేయడం జరిగింది. ఎం. శివ కుమార్, జూనియర్ అసిస్టెంటు 2,43,399 రూపాయలు 1,58,316 రూపాయలను మిసప్రాప్రియేట్ చేయగా

అతనిని కూడా సస్పెండ్ చేసి, ఎంక్వయిరీ పెట్టాము. అతనిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నాము. They are liable to be removed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు వాళ్ళంతా వున్నారా?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- వారందరిని సస్పెండు చేశాము. We are not allowing them to work. The case is under investigation. ఈ మధ్య వార్తలో 5 కోట్ల రూపాయలకు సంబంధించి దుర్వినియోగం గూర్చి వచ్చింది. దానిని క్రైం బ్రాంచ్‌కు ఇన్వెస్టిగేషన్‌కు యిచ్చాము. they are investigating. The interests of the institutions have to be taken into consideration. తరువాత దేవస్థానాల భూములను పేదలకు యివ్వవలసిందిగా కోరుతున్నారు ఈ విషయమై గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే, ప్రభుత్వ భూములు వేరు, దేవస్థానాల భూములు వేరు. ఎందుకంటే ఎండోమెంట్స్ భూములు కొందరు వ్యక్తులు కొన్ని పర్పసెస్‌కు, కొన్ని అబ్జెక్ట్సుకు యిస్తారు. అది పూర్ పీపుల్ ఫీడింగ్ అనో లేక maintenance purpose అనో ఇస్తారు. అందువల్ల వాటిని అతిక్రమించడానికి వీలు లేదు. The interests of the various institutions have to be protected. అందువల్ల ప్రభుత్వ భూమికి, ఎండోమెంట్స్ ల్యాండుకు సంబంధం లేదు. దానిని పంచడానికి వీలు లేదు. ఈ విషయంలో హైకోర్టు కూడా కొన్ని డెసిషన్స్ యిచ్చింది. No endowment lands should be distributed. ఎటువంటి అవకాశం వారు యివ్వనప్పుడు దానిని వీకర్ సెక్షన్స్ వారికి యివ్వవచ్చని తీర్పు చెప్పింది. కనుక Endowment lands are different from Government lands. దానిని ఎవరికీ యివ్వడానికి వీలు లేదు. హైకోర్టు, సుప్రీం courts are against taking the endowment lands. ప్రభుత్వం జి.ఓ. 256 పెడితే అది కూడా ఆగిపోయింది. we should follow the Land Acquisition Act. Endowment lands are different. కరణం రామచంద్రరావుగారు temple maintenance గూర్చి అడిగారు. Already I have given information about it అలాగే వేద పాఠశాల, ఆగమ పాఠశాలల maintenance గూర్చి అడిగారు. వాటికి ఫండ్స్ ఎలాట్ చేయడం జరిగింది. These are the points raised by the Hon'ble Members. తరువాత ఈ ఫండ్స్‌తో గెస్ట్ హౌస్‌ల నిర్మాణం జరుగుతోంది. యాత్రికులకు సరిపోయేన్ని ఎలా వీలుగా వుంటే అలా శాంక్షను చేసి, నిర్మాణం చేస్తున్నాము. ఇందులో కొన్ని భూములు అన్యాక్రాంతం చేయబడ్డాయి. దానిని గూర్చి యాక్ట్ పాస్ చేశాము. Section 82, Clause 1 and 2 పెట్టడం జరిగింది. క్లాజు రెండు ప్రకారం ఆ రోజు వున్న లీజులు రద్దు చేశాము. సన్నకారు రైతులకు 3/4 కు యిచ్చాము. కాని హైకోర్టు అది న్యాయం కాదని అంది. అందువల్ల రద్దు చేశాము. మ్యాటర్ సుప్రీం కోర్టులో వుంది. అది జడ్జిమెంట్ వచ్చిన తరువాత యాక్షను తీసుకుంటాము. ల్యాండు గ్రాబింగ్ కేసులోనూ, అలాగే మిసప్రాప్రియేషన్ క్రింద వున్న విషయాలన్నిటికి ప్రాధాన్యం

యిచ్చి రికవరీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్నంలోని సింహాచలం దేవస్థానానికి సంబంధించి 11 వేల ఎకరాల భూమి ఉండాలి. ఈ రోజు అది 300 ఎకరాలు మాత్రమే వుంది. దీని మీద హౌస్ కమిటీ వేశాము. అది ఎంక్వయిరీ చేస్తున్నది. దానివల్ల కొన్ని కోట్ల రూపాయలు మనకు వస్తాయి. అందువల్ల ఆ విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటాము. ల్యాండ్ గ్రాబింగ్ కేసులపై యాక్షను తీసుకుంటాము. తరువాత కొందరు కొన్ని చోట్ల బస్తా, రెండు బస్తాల బియ్యాన్ని అనుభవిస్తున్నారు. దీనిమీద హైకోర్టు ఒక యాక్ట్ పాస్ చేసింది. దాని ప్రకారం, అలా అనుభవిస్తున్న వారు 6 సంవత్సరాలకొకసారి డిపార్టుమెంటుయొక్క పరీక్షనును పొందవలసి వుంది. అందువల్ల కూడా రెంట్ పెంచేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాం. అయితే ఆదాయం రాని భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నాం. అమ్ముతున్నాం. దానివల్ల ఇప్పటికి దాదాపు 28 కోట్ల రూపాయలు డిపార్టుమెంటుకు ఆదాయం వచ్చింది. We are trying to improve the income. కనుక గౌరవ సభ్యులు కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, తిరుపతిలో హాతీరాంజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కొల్లగొడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల కొందరు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అది గమనించి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నది. ప్రభుత్వోద్యోగులు చేసిన ఈ పనికి వారిపై కక్షతో, మఠ ఆస్తులను కాజేసిన వ్యక్తులు ఇక్కడ కమీషనరును, ఆఫీసర్లను పట్టుకుని టి. శ్రీనివాసరావు తదితరులు 5, 6 మందిని ఆ ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు బదిలీలు చేయించారు. ఇదెక్కడి న్యాయం చెప్పండి. ఈ విషయమై మేము ముఖ్యమంత్రిగారికి తెలియచెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి, ఎక్కడి ఉద్యోగులను అక్కడికి తిరిగి బదిలీ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ కమీషనరుగారు యింతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. దీనికి క్లారిఫికేషన్ యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ డిపార్టుమెంటకు సంబంధించినది. గౌరవ మంత్రివర్యులు స్పందించాలి. ఈ దేవాలయాలు, చారిటబుల్ ట్రస్టులకు సంబంధించి బోర్డులు సంవత్సరాలు గడిచినా ఏర్పాటు చేయబడడం లేదు. నా నియోజక వర్గంలో అలాంటివి 30 ట్రస్టులు వున్నాయి. అసిస్టెంటు కమీషనర్ లెవల్‌లో కూడా ఈ ట్రస్టులకు బోర్డులు ఏర్పాటు చేయబడక పెండింగులో వున్నాయి. ఈ విధంగా సంవత్సరాల తరబడి పెండింగులో పెట్టడం సమంజసం కాదు. మరి ఈ విషయం గమనించి ట్రస్టుబోర్డులను నియమిస్తారా? పట్టణ, నగర, గ్రామ ప్రాంతాలలో దేవాలయాలపై వచ్చే ఆదాయాన్ని ఆయా ప్రాంతాలలో సోషల్ యాక్టివిటీస్‌కి ఖర్చు పెట్టే ఆలోచన మీకు ఏమైనా వుందా? ఈనాడు సాయిబాబా టెంపుల్స్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో, చాలా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయబడుతున్నాయి. వాటి ఆస్తులు కూడా పెరుగుతున్నాయి. మరి వాటిని కూడా ఎండోమెంట్స్ డిపార్టుమెంట క్రిందకు తెచ్చుకునే ఆలోచన వుందా? వాటిని అభివృద్ధి పరచే ఆలోచన వుందా అని తమ ద్వారా క్లారిఫికేషన్ కోరుతున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వర రావు:– హరిజన పేటలలో జనులు 5 వేల రూపాయలు పెట్టినట్లయితే ప్రభుత్వం 25 వేల రూపాయలను యిచ్చి రామాలయాలను, ఇతర గుడులను కట్టేవారు. ఆ విషయమై మేము చాలా లెటర్స్ ప్రభుత్వానికి యిచ్చాము. ఆ విషయం ఏమైంది? వాటిని నిర్మించే ప్రతిపాదన వుందా? ఈ సంవత్సరం నుంచి ఆ ప్రతిపాదన ప్రారంభించే అవకాశం వుందా? అలాగే సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా పేదవారికి, దళితులకు ఎండోమెంట్ భూములు కేటాయించారు. పట్టాలు కూడా పంచారు. అయినప్పటికి కోర్టులో కేసు వుందంటూ పట్టాలు పంచారు తప్ప భూములు యివ్వలేదు. దానిని క్లారిఫై చేయండి. అలాగే కోర్టులో వున్న కేసు విత్ డ్రా చేసుకునే అవకాశం ఏమైనా వుందా? లేకపోతే మీరు ఈ విషయమై ఏమి చేయదలచుకున్నారు? తెలుపవలసింది కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):– ఈ రాష్ట్రంలో దేవాలయాలకు చెందిన భూములు చాలా వున్నాయి. అవన్నీ దురాక్రమణకు గురవుతున్నాయి. కనీసం ఏ ఏ దేవాలయాలకు చెందిన భూములు ఎక్కడెక్కడ, ఎంతెంత వున్నాయన్న విషయాలను తెలిపేందుకుగాను, కనీసం నియోజకవర్గం తరఫున మండల ఆఫీసర్లకు, ప్రజా ప్రతినిధులకు తమరు తెలియజేస్తే బాగుంటుంది. ఆయా లిస్టులను తయారు చేయాల్సిందిగా కోరుతున్నాను. అవి లేక చాలాచోట్ల దేవాలయాల భూములు నామినల్ రేట్స్‌కు దురాక్రమణదారులచే అమ్మబడి, అన్యాయం జరుగుతున్నది.

1.30 మ. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వం అనీ ఆ భూములను కాపాడటం కోసం అందరం కలసి కృషి చేయవచ్చు అని వీకర్ సెక్షన్సు కాలనీల గురించి హైకోర్టులో ఉందని చెప్పారు. హైకోర్టు కేసులో ఆ రకంగా ఇవ్వకూడదని ఎక్కడా లేదు. ఎండోమెంట్సు డిపార్టుమెంట కూడా ప్రభుత్వంలో భాగమే. రెవిన్యూ వాళ్లు, హౌసింగ్ వాళ్లు వెల్‌ఫేర్ పేరుతో వెయ్యి ఇళ్లు ఇస్తామని చెప్పారు. రెవెన్యూ వాళ్లు డబ్బులు ఇస్తారు. సోషల్‌వెల్‌ఫేరు వాళ్లు ల్యాండు ఎక్వైర్ చేస్తామని చెప్పారు. కలెక్టరుగారు ల్యాండ్ ఎక్వైర్ చేయడానికి నోటీసు ఇస్తారు. అవును అనో కాదు అనో చెప్పాలి. అట్లాగే అప్లికేషన్ పెట్టుకొంటే సంవత్సరాల తరబడి కాలయాపన జరిగి ల్యాప్స్ అయిపోతున్నాయి. గతంలో మంత్రిగారిని ఇదే హౌస్‌లో అడిగాను. మంత్రిగారు సర్వే నెంబర్లు తీసుకొని సెటిల్ చేస్తామని చెప్పారు. ఇప్పటికి సంవత్సరం అయినది, కనీసం సమాధానం కూడా రాలేదు. కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన సమస్యే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉంది. మానవ సేవయే మాధవ సేవ. బలహీనవర్గాలకు ఇళ్లు ఇవ్వకపోతే మానవ సేవ గురించి చెప్పి ఉపయోగం ఏమి? కోట్ల రూపాయల ఖర్చు అయినా ఎవరికి బాధలేదు ఇళ్లు కట్టి ఇవ్వండి. పేద వారికి హౌసింగ్ కాలనీస్‌లో ఇళ్లు ఇవ్వండి.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):– అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో రెబ్బెన మండలంలో బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉంది. దేవాలయం నుంచి రెండు కోట్ల రూపాయలు విలువ చేసేటటువంటి విగ్రహాలు అపహరించబడ్డాయి. దొంగలు దొరికినారు,

విగ్రహాలు దొరికినాయి. పోలీసు స్టేషన్‌లో దేవుడి విగ్రహాలు బంధించబడి ఉన్నాయి. దేవుని రక్షించలేని పరిస్థితి వుంది. తిరునాళ్ళ సమయంలోనే దేవుడిని తీసుకొనివస్తారు. ప్రజలకు దేవుడు అందుబాటులో లేడు. దేవుడికి పర్మినెంటు దేవాలయం నిర్మించి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకొంటుందా? రెండు సంవత్సరాల నుంచి రిప్రజంటేషన్ చేసినప్పటికి కాగితాలకే పరిమితం అవుతుంది. ప్రభుత్వ విధానం ఏమిటో తెలియడం లేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, కమ్యూనిస్టు సోదరులు ఎవరికి అన్యాయం జరిగినా పాపం కొట్లాడుతూవుంటారు. దేవుడుకి అన్యాయం జరిగినా వాళ్ళు దేవుడు ఉన్నాడని న్యాయం చేయమని చెప్పి అడుగుతున్నారు. వాళ్ళను అభినందించాలి అప్రిషియేటు చేయాలి.

ఛైర్‌పర్సన్:- నేను స్పెసిఫిక్‌గా అడిగాను, దేవుడికి అన్యాయం జరిగింది అంటున్నారు కాబట్టి దేవుడు వున్నాడని మీరు నమ్ముతున్నారు కదా అని చెప్పాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, దేవాలయ భూములు అన్నీ అన్యాక్రాంతం అవుతున్నాయి. నా నియోజకవర్గంలో సంగమేశ్వర దేవాలయానికి 200 ఎకరాల భూమి వుంది. అక్కడ తిరునాళ్ల అప్పుడు కానీయండి దీపనైవేద్యాలకు కానీయండి ఒక్క పైసా కూడా లేదు. 200 ఎకరాల భూమి అన్యాక్రాంతంలో వుంది. భూములు ఉన్నాయి కాని దేవుడు దగ్గర సొత్తు లేదు సొమ్ము లేదు. దేవాలయాల భూములు కౌలుకి ఇస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం ఎకరానికి కౌలు 2, 4 బస్తాలు చొప్పున ఇచ్చారు. ఇప్పటికి అదేవిధంగా కొనసాగుతుంది. దీపారాధనకి గాని, గుడి రిపేరు చేయడానికి కాని ఒక్క పైసా కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. ఇవాళ చందాలు వేసుకొని రిపేరు చేయ వలసిన పరిస్థితి ఉన్నది. లీజు విషయంలో ప్రతి సంవత్సరం పెంచాలి? దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

